ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR,SRIKAKULAM
12-7-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 162, పేజీలు : 10+4 వెల : 6.50

పంచాయతి ఎన్నికల్లో తృణమూల్ జోరు
5లో
మహారాష్ట్రలో ఎంటిఎంను ఎత్తుకెళ్లిన దొంగలు

## పరిశ్రమల్లో 75% ఉద్యోగాలు

# స్థానికులకే..

**● ప్రతి ఆరు నెలలకు కలెక్టర్ నుంచి నివేదిక ● అధికారుల సమగ్ర పర్యవేక్షణ ● నైపుణ్యాభివృద్ధికి రాష్ట్రంలో కొదవలేదు ● శ్రీసిటివద్ద కోకో బటర్, కోకో పౌడర్ ఫ్యాక్టరీ: సిఎం జగన్**



**విజయవాడ,జూలై 11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని పరిశ్రమల్లో 75శాతం ఉద్యోగాలు స్థానికులకే చెందాలన్నదే ప్రభుత్వ నిర్ణయమని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఈ విషయంలో అధికారులు పూర్తి సమగ్ర పర్యవేక్షణ నిర్వహించాలన్నారు. పరిశ్రమల్లో స్థానికులకే ఉద్యోగాలు ఇస్తున్నారో లేదో తెలుసుకునేందుకు జిల్లా కలెక్టర్లు పరిశీలించి ఆరు నెలలకు ఒక పర్యాయం నివేదికలను ప్రభుత్వానికి పంపాలన్నారు. ముఖ్యమంత్రి జగన్ అధ్యక్షతన ఆయన క్యాంపు కార్యాలయంలో స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు (ఎస్ఐపిబీ) సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిఎం జగన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎవ్వరు పరిశ్రమలు పెట్టినా స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలనే నిబంధన ఇప్పటికే అమలులో ఉందన్నారు. ఇందుకు సంబంధించి చట్టం అమలులోకి తెచ్చామన్నారు. ఇది కచ్చితంగా అమలయ్యే విధంగా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రైవేటు సహా అన్ని రకాల పరిశ్రమల్లో కూడా 75శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలన్నారు.

ఈ చట్టం అమలు విషయంలో అలసత్వం ఉండకూడదన్నారు. ఒక పరిశ్రమ ఏర్పాటు, అది సమర్ధవంతంగా నడవాలంటే ఆ ప్రాంతంలోని ప్రజలు మద్దతు చాలా అవసరమన్నారు. స్థానిక ప్రజల మద్దతుతోనే అది సాధ్యమన్నారు. అందుకనే ఈ ప్రభుత్వం రాగానే చట్టం తీసుకుని వచ్చామన్నారు. ఇప్పటికే ఏర్పాటై ఉన్న, నిర్మాణంలో ఉన్న, రాబోతున్న పరిశ్రమలో 75శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలన్నారు. సరిపడా మానవ వనరులు రాష్ట్రంలో ఉన్నాయన్నారు. నైపుణ్యాభివృద్ధికి కొదవ లేదన్నారు. కంపెనీలు ఏవైనా సరే, రైతుల నుంచి పంటల ఉత్పత్తులు కొనుగోలు చేసినప్పుడు కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయాల్సిందేన్నారు. ఈ మేరకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

పరిశ్రమలులో శుద్ధి చేసిన, డీశాలినేషన్ నీటినే వినియోగించుకునేలా చూడాలన్నారు. జనాభా పెరుగుతున్న కొద్దీ తాగునీటికి, వ్యవసాయానికి మంచి నీటి కొరత రాకుండా చూడాలంటే ≫2



సిఎం రమేష్ బండి సంజయ్ సోయం బాపూరావ్ కె. లక్ష్మణ్

## కేంద్ర కేబినెట్ నేడు విస్తరణ?

**ఎపి నుంచి సిఎం రమేష్‌కు స్థానం!**

**తెలంగాణ నుంచి బండి, సోయం, లక్ష్మణ్‌లలో ఒకరికి ఛాన్స్!**

**పరిశీలనలో జివిఎల్ పేరు కూడా**

**కేబినెట్ సమావేశం అనంతరం ప్రకటించే అవకాశం**

**న్యూఢిల్లీ, జులై 11, ప్రభాతవార్త :** కేంద్ర కేబినెట్ సమావేశం మంగళవారం ప్రధాన మంత్రి నరేంద్రమోడి అధ్యక్షతన జరుగుతుంది. బుధవారం నుంచి మోడీ విదేశీ పర్యటనకు వెళ్లనున్న దృష్ట్యా మంత్రివర్గాన్ని పునర్వ్యవస్థీకరణ జరుగుతుందని గత కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతోంది. 2021 జులై 7వ తేదీన జావదేకర్, రవిశంకర్ ప్రసాద్ సహా 1మంది మంత్రులును తొలగించి 36 మందికి స్థానంకల్పించారు. అప్పటి నుంచి మంత్రి వర్గంలో ఎటువంటి మార్పులు ≫2



జగ్గయ్యపేట ప్రభుత్వవైద్యశాలలోని అదనపు భవన నిర్మాణ సదుపాయాలను ప్రారంభించి శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను

## పేదలకు నాణ్యమైన చికిత్సలు

**గ్రామస్థాయినుంచి కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్యం అందిస్తున్నాం: మంత్రి రజని**

**జగ్గయ్యపేట, జులై 11, ప్రభాతవార్త :** పేదరికంతో ఇబ్బందులు పడే కుటుంబాలను ఆదుకుంటూ ప్రభుత్వాసుపత్రుల్లో నిరుపేదలకు నాణ్యమైన వైద్యసేవలు అందిస్తున్నామని, గ్రామస్థాయి నుండి కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్యం ఆంధ్రప్రదేశ్‌లో అందుబాటులో ఉందని వైద్యఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజని అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో మంగళవారం ఎంఎల్‌ఏ-ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను ఆధ్వర్యంలో మంత్రి విడదల రజని పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. జగ్గయ్యపేట ప్రభుత్వ వైద్యశాలలో రూ.3 కోట్ల నాబార్డ్ నిధులతో నిర్మించిన 50 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రం ఆసుపత్రిభవనాన్ని, కొల్లా కాంప్లెక్స్ మిట్ట ≫2



## అర్చకులకు వేతనాలు పెంపు

**డి.సిఎం సత్యనారాయణ**

**విజయవాడ, జులై11,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ప్రభుత్వం దేవాలయాల అర్చకులకు శుభవార్త తెలిపింది. అర్చకులకు ఇకపై రూ.10వేల వేతనం ఇవ్వాలని నిర్ణయించింది. పలు దేవాలయాల అర్చకులు ప్రస్తుతం రూ.10వేల లోపు నేల వేతనాన్ని ఇస్తున్నారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో వారందరికి ఇక నెలకు రూ.10వేల వేతనాన్ని ఇస్తారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి (దేవాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ ఈ విషయాన్ని మంగళవారం మీడియా సమావేశంలో వెల్లడించారు. అర్చకు ≫2

## పెళ్లింట పెను విషాదం
# సాగర్ కాలువలోకి దూసుకెళ్లిన బస్సు

**ఏడుగురు దుర్మరణం**

**పలువురికి తీవ్రగాయాలు**

**ప్రకాశంజిల్లా పొదిలివద్ద ఘటన**

**సిఎం జగన్ దిగ్భ్రాంతి**

**రూ. 10 లక్షల పరిహారం ప్రకటన**

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** బంధువుల సందడితో కళకళలాడిన ఆ ఇంట్లో ఒక్కసారిగా విషాధం రాజ్యమేలింది. వివాహ వేడుకలు పూర్తి అయిన ఆ మధుర స్మృతులను తలచుకుంటూ ఉత్సాహంగా జరిగే విందు వేడుకల్లో పాల్గొనేందుకు బంధుమిత్రులతో ఇంద్ర బస్సులో కాకినాడకు బయలుదేరిన వారికి 20నిమిషాలకే ప్రమాద రూపంలో మృత్యువు దూసుకొచ్చింది. కళ్లుమూసి కళ్లు తెరిచే లోపే ఏడు ప్రాణాలు అనంత వాయువులో కలిసిపోయాయి. దర్శి కాలువ సమీపంలో ఒక్కసారిగా పెద్దశబ్దం రావడంతో అందులో ప్రయాణిస్తున్న వారు ఏమి జరిగిందో అర్థం కాక పెద్దగా కేకలు వేస్తున్నా పట్టించుకున్న వారే కరువయ్యారు.

ఎట్టకేలకు స్థానికులు ఆకేకలను గమనించి క్షతగాత్రులను రక్షించే ప్రయత్నంచేశారు. ఈ లోపు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు, అధికారులు అక్కడకు చేరుకుని ప్రణాలను పణంగా పెట్టి ముమ్మరంగా సహాయక చర్యలు చేపట్టారు. సమాచారం తెలుసుకున్న బంధుమిత్రుల రోదనలు మిన్నంటాయి. స్థానిక ఎన్జీవోస్ కాలనీకిచెందిన శివరాజిదిన్, రామతునీసాకు చెందిన షేక్ ఫాతిమా మొహరన్, కాకినాడకు చెందిన ≫2




కాలువలో పడిన బస్సు

## ఇడి డైరెక్టర్ మిశ్రాకు 31తో ఉద్వాసన!

**'సుప్రీం' సంచలన ఆదేశం**

**న్యూఢిల్లీ, జులై 11:** దేశవ్యాప్తంగా విపక్షాల్ని కేంద్రం ఇడి సాయంతో టార్గెట్ చేస్తోందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నవేళ సుప్రీంకోర్టు మంగళవారం సంచలన తీర్పు ఇచ్చింది. ఇడి డైరెక్టర్ ఎస్కే మిశ్రా పదవీ కాలం పొడిగిస్తూ కేంద్రం తాజాగా జారీచేసిన ఉత్తర్వుల్ని సుప్రీంకోర్టు రద్దు చేసింది. చట్టప్రకారం ఇది చెల్లదని స్పష్టం చేసింది. ఇది 2021లో తాము ఇచ్చిన తీర్పును ఉల్లంఘించేలా ఉందని తెలిపింది. జులై 31లోగా మిశ్రాతో రాజీనామా చేయించాలని కేంద్రాన్ని ఆదేశించింది. కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంస్థ అయిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మనీలాండరింగ్ కేసుల్ని ప్రధానంగా దర్యాప్తు చేస్తోంది. ≫2

# రూ.4 కోట్లకు కుచ్చు టోపీ

**విశాఖలో మరో వైట్ కాలర్ మోసం**

**షేర్ మార్కెట్‌లో పెట్టుబడులు పేరిట టోకరా**


**కుటుంబ సభ్యులతో పరారైన ఛాయిస్ స్టాక్ ఎండీ రాహుల్ సింగ్**

**పోలీసులను ఆశ్రయించిన 19 మంది బాధితులు**

**విశాఖ క్రైమ్, జులై 11, ప్రభాతవార్త:** కొన్నేళ్ల క్రితం వరకు దోపిడీలు, దొంగతనాలు, బ్యాంకు లూటీలు తదితర నేరాలు భారీ స్థాయిలో జరిగేవి. టెక్నాలజీ పెరగడం, కమ్యూనికేషన్ వ్యవస్థ విస్తరించడంతో దోపిడీ గ్యాంగ్‌లు రూట్‌మార్చి ఆర్థిక నేరాల ద్వారా కోట్ల రూపాయలను సునాయసంగా కొట్టేస్తున్నాయి. తాజాగా విశాఖలో మరో వైట్ కాలర్ మోసం బయటపడింది. షేర్ మార్కెట్‌లో పెట్టుబడులు పెడితే తక్కువ సమయంలోనే అధిక లాభాలొస్తాయంటూ ఓ వ్యక్తి జనాల్ని మభ్యపెట్టి ఏకంగా రూ. 4 కోట్ల వరకు కుచ్చుటోపీ పెట్టాడు. దీంతో బాధితులు పోలీసుల్ని ఆశ్రయించారు. వివరాలిలా ఉన్నయి. నగరంలోని సత్యం జంక్షన్‌లో 'ఈక్విటీ నాక్స్' పేరిట జార్ఖండ్‌కు చెందిన రాహుల్ సింగ్(45) అనే వ్యక్తి స్టాక్ మార్కెట్ కార్యాలయాన్ని తెరిచాడు. షేర్ల కొనుగోలు విక్రయాల ద్వారా తాను సంపాదిస్తున్నానని అందర్నీ నమ్మించాడు. అంతేనా విశాఖలోని ప్రముఖ వ్యాపారులంతా గ్రూపుగా ఉన్న 'బిజినెస్ నెట్‌వర్క్' ఇంటర్నేషనల్ (బీఎన్ఐ) పెద్దల్ని పరిచయం చేసుకున్నాడు. తనతో వ్యాపారం చేస్తే నెలనెలా పెట్టుబడి కంటే అధికమొత్తంలో డబ్బు సంపాదించవచ్చని ప్రకటించుకున్నాడు. ఇలా అందరి నమ్మకాన్ని సంపాదించి ఒక్కొక్కరి నుంచి రూ.30వేలు, రూ50 వేలు ≫2

## త్రిసభ్య ధర్మాసనానికి ఆర్-5 జోన్ కేసులు విచారణ

**విజయవాడ,జూలై 11,ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని అమరావతిలో ఇతర ప్రాంతాల వారికి ఇళ్ల స్థలాలు కేటాయించేందుకు ఏర్పాటు చేసిన ఆర్-5 జోన్ అంశంపై మంగళవారం హైకోర్టులో విచారణ జరిగింది. రాజధాని అంశాల కేసులను విడదీసి ఆర్-5 జోన్ పిటిషన్లుపైనే విచారించాలని ఉన్నత న్యాయస్థానం నిర్ణయించింది. ఈ కేసులకు సంబంధించి విచారణను త్రిసభ్య ధర్మాసనానికి హైకోర్టు అప్పగించింది. పట్టాల పంపిణికి మాత్రమే సుప్రీంకోర్టు అనుమతించిందా? లేదా ఇక ఇళ్ల నిర్మాణాలకు అనుమతిచ్చిందా అనే దానిపై స్పష్టత ఇస్తూ వివరాలను తమ ముందు ఉంచాలని ఈనెల 5న జరిగినవిచారణలో ధర్మాసనం ఆదేశించింది. ఈ మేరకు వ్యక్తిగత హోదాలో ప్రతివాదులుగా ఉన్న పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శి వై, శ్రీలక్ష్మితో పాటు అధికారులకు నోటీసులు జారీ చేసింది. రాజధాని కేసులతో ముడిపెట్టకుండా కేవలం ఆర్-5 జోన్ల పిటిషన్లు విచారణ చేయాలని పిటిషనర్లు తరపు న్యాయవాది కోరారు. అందుకు న్యాయమూర్తులు సమ్మతిస్తూ తదుపరి విచారణను ఈ నెల 17కి వాయిదా వేసారు. ఆర్-5 జోన్‌లో వేల సంఖ్యలో పేదలకు ఇళ్ల స్థలాలను కేటాయించింది. అక్కడ పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వొద్దని కోరుతూ విపక్షాలకు చెందిన కార్యకర్తలు, అమరావతి రైతు ఉద్యమనేతల్లో కొందరు హైకోర్టును ఆశ్రయించారు. ఇక్కడ ఇళ్ల పంపిణీపై మధ్యాంతర స్టే ఇవ్వాలని కోర్టును కోరారు. అందుకు హైకోర్టు నిరాకరించడంతో సుప్రీంకోర్టును ≫2


రిజర్వ్ బ్యాంక్ - ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్‌మ్యాన్ స్కీమ్
ఆర్‌బిఐ నియంత్రిత సంస్థలపై చేసే ఫిర్యాదుల పరిష్కారానికి ఏకైక సదుపాయం
ఆర్‌బిఐ ద్వారా నియంత్రించబడే బ్యాంకులు/ఎన్‌బిఎఫ్‌సీలు/క్రెడిట్ సమాచారం కంపెనీలు/చెల్లింపు వ్యవస్థ పాల్గొనేవారి ద్వారా 30 రోజులలోగా ఫిర్యాదుల పరిష్కారం జరగకపోయినా లేదా సంతృప్తికరమైన పరిష్కారం అందకపోయినా, వారి గురించి ఆర్‌బిఐ న్యాయాధికారికి (అంబుడ్స్‌మ్యాన్‌కి) ఫిర్యాదు చేయవచ్చు
14448 కి కాల్ చేయండి, మరిన్ని వివరాల కొరకు.
ఫిర్యాదు చేసేందుకు https://cms.rbi.org.in సందర్శించండి
ఆర్‌బిఐ అంటుంది... విషయాలు తెలుసుకోండి, జాగ్రత్తగా ఉండండి!
మరిన్ని వివరాల కొరకు https://rbikehtahai.rbi.org.in సందర్శించండి / అభిప్రాయాలను తెలియజేయడానికి rbikehtahai@rbi.org.in కి వ్రాయండి
జనహితానికై జారీ చేయునది
భారతీయ రిజర్వ్ బ్యాంక్
RESERVE BANK OF INDIA
www.rbi.org.in



జిఎస్టీ మండలి 50వ సమావేశం సందర్భంగా న్యూఢిల్లీలో మంగళవారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, అధికారులు

# పేదలకు నాణ్యమైన చికిత్సలు

≫ గూడెం వద్ద రెండు అర్బన్ ప్రైమరి హెల్త్ సెంటర్లను మంత్రి రజని ప్రారంభించారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో అత్యవసర విభాగం, మైనర్ ఓటి డ్రెస్సిర్ ఇంజక్షన్ సర్జికల్ వార్డు, ఆర్థోపెడిక్ ఓపి, జనరల్ మెయిల్, ఇసిజి అల్ట్రాసౌండ్‌ల్యాబ్, సర్జికల్ ఓపి తదితర విభాగాలను మంత్రి రజని, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను, జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వవైద్యశాల ప్రవేశద్వారం వద్ద కోదాడ రహదారిపై ఏర్పాటుచేసిన సభకు ప్రభుత్వవిప్ ఉదయభాను అధ్యక్షత వహించారు. సభలో మంత్రి ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పాలనలో విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తుందన్నారు. గ్రామస్థాయి నుండి ఫ్యామిలీ ఫిజీషియన్ ద్వారా వైద్యసేవలను అందుబాటులో ఉంచి ప్రతి పేదవానికి ఆరోగ్య సేవలు అందించటం జరుగుతుందన్నారు.

**కోట్లాది నిధులతో అభివృద్ధి పనులు : ప్రభుత్వవిప్ ఉదయభాను**

సభాధ్యక్షులు ప్రభుత్వవిప్ ఉదయభాను మాట్లాడుతూ జగ్గయ్యపేట నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తున్నామని, పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (ప్రభుత్వవైద్యశాల)లో రూ.3 కోట్లతో నిర్మించిన అదనపు భవన నిర్మాణాలను, 30 పడకలను 50 పడకలకు విస్తరించటం, రూ.90 లక్షల వంతున నిధులతో నిర్మించిన రెండు అర్బన్ హెల్త్ సెంటర్లను మంత్రి రజని చేతుల మీదుగా ప్రారంభించుకోవటం జరిగిందన్నారు. టిడ్కో ఇండ్లను లబ్ధిదారులకు అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందుకు జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు పూర్తి సహాయ సహకారాలను అందిస్తూ త్వరితగతిన కోర్టు కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారన్నారు.

# ఇడి డైరెక్టర్ మిశ్రాకు 31తో ఉద్వాసన

≫ ఇడి ప్రధానంగా విపక్షాల్ని టార్గెట్ చేస్తూ వరుసగా కేసులు నమోదు చేయడం, అరెస్టు చేయడం చేస్తోందని విపక్షాలు సుప్రీంకోర్టును కూడా ఆశ్రయించాయి. ఈ నేపథ్యంలో ఈడీ పరిధిపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు, ఆయాన పిటిషన్లను తోసిపుచ్చింది. దీనిపై విపక్షాల పోరాటం కొనసాగుతూనే ఉంది. ఇలాంటి తరుణంలో కేంద్రం ఈడీ డైరెక్టర్ ఎస్కే మిశ్రా పదవీకాలం పొడిగిస్తూఇచ్చిన ఆదేశాలు వివాదాస్పదం అయ్యాయి. మరోవైపు విచారణ సందర్భంగా కేంద్రం ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్‌ఫోర్స్ ఆర్థిక అక్రమాలపై సమక్ష నిర్వహిస్తున్న వేళ వెంటనే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ చీఫ్‌ను పదవి నుంచి తప్పిస్తే సమస్యలు వస్తాయని అభ్యంతరం తెలిపింది. దీనిని పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు ఆయన్ను ఈ నెల 31 వరకూ పదవిలో కొనసాగించేందుకు అభ్యంతరం లేదని పేర్కొంది. ఆలోపు మరో అధికారిని ఈడీ చీఫ్‌గా ఎంపిక చేయాలని సూచించింది. వాస్తవానికి 2018 నవంబర్‌లో మిశ్రా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ చీఫ్‌గా నియమితులయ్యారు. రెండేళ్ల తర్వాత ఆయన 60 యేళ్లు పూర్తికావడంతో పదవీ విరమణ చేయాల్సి ఉంమది. కానీ 2020 నవంబర్‌లో కేంద్రం ఆయన పదవీకాలం పొడిగించింది.

# 75% ఉద్యోగాలు స్థానికులకే..

≫డీశాలినేషన్ లాంటి ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా లభ్యమయ్యే నీటిని పరిశ్రమలకు ఇవ్వడంపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు.ఇజ్రాయిల్ తరహా విధానాలతో ముందుకు సాగాలన్నారు. వైఎస్సార్ కడప జిల్లా వేంపల్లె మండల ఆలేటికోనగర్,బక్కన్న వారి పల్లె వద్ద 1500 మెగావాట్ల హైడ్రోస్టోరేజీ పవర్ ప్రాజెక్టును జెఎస్‌డబ్ల్యూ నియో ఎనర్జీ లిమిటెడ్ పెట్టేందుకు ఎస్ఐపిబీ సమావేశం ఆమోదం తెలిపింది. డిసెంబరు 2024లో పనులు ప్రారంభానికి చర్యలు తీసుకోవాలన్నారు.ఏడాదికి దీని ఉత్పత్తి లక్ష్యం 3314.93 మిలియన్ కరెంటుగా తీసుకున్నారు.దాదాపు 1500 మందికి ఉద్యోగావకాశాలు కల్పిస్తారు.నంద్యాల జిల్లా కోటపాడులో సోలార్, అనంతపురం జిల్లా బోయల ఉప్పలూరు, నంద్యాల వైఎస్సార్ జిల్లాల్లో ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తున్నారు.హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ అనుబంధ సంస్థ క్లీన్ రెన్యువల్ ఎనర్జీ ప్రాజెక్టు ఏర్పాటవుతుంది.225 మెగావాట్ల సోలార్, 150 మెగా వాట్ల విండ్ పవర్ ఉత్పత్తికి రూ.2450 కోట్లు పెట్టుబడి పెడతారు.ఈ పనులు అక్టోబరు 2023లో పనులు ప్రారంభమవుతాయి.చివరి దశ 2025 అక్టోబరు నాటికి పూర్తి చేయాలన్నదే లక్ష్యం.ఇందుకు సమావేశం ఆమోదం తెలిపింది.విశాఖ జిల్లా అన్నవరంలో మే ఫెయిర్ హోటళ్ళు, రిసార్టులకు రూ.525 కోట్లు పెట్టుబడులకు,తద్వారా 750 మందికి ప్రత్యక్షంగా,1000మందికి పరోక్షంగా ఉద్యోగాలు నిర్మిస్తారు.నాలుగేళ్లలో ఈ ప్రాజెక్టు పూర్తవుతుంది.ఇందులో కన్వెన్షన్ సెంటర్,250 హోటల్ గదులు, మిని గోల్ఫ్ కోర్సు,షాపింగ్ మాల్ విల్లాలు ఏర్పాటు చేస్తారు. తిరుపతి పేరూరు వద్ద రూ.218 కోట్లతో హయత్ ఇంటర్నేషనల్ హోటల్‌ను ఏర్పాటు చేస్తారు.ఇందులో 260 మందికి ఉద్యోగాలు లభిస్తాయి,విశాఖ పట్టణం జిల్లా అచ్యుతాపురం సమీపంలోని కృష్ణపాలెం వద్ద హిందుస్తాన్ కోకాకోలా బెవరేజెస్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ రూ.1200 కోట్లు పెట్టుబడి పెడతారు.దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 1800ల మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి.తిరుపతి జిల్లా వరదాయపాలెం మండలం కువ్వకోలి వద్ద సీసీఎల్‌ఫుడ్, బెవరేజెస్ లిమిటెడ్ కంపెనీని రూ.400కోట్లు పెట్టుబడి పెడతారు.దీని ద్వారా పరోక్షంగా,పరోక్షంగా 950 మంది ఉద్యోగావకాశాలు లభిస్తాయి. నెల్లూరు జిల్లా కృష్ణపట్టణం సమీపంలో గోకుల్ ఆగ్రో రిసోర్స్ లిమిటెడ్ కంపెనీతో ఎడిబుల్ ఆయిల్ తయారీ ఫ్యాక్టరీని రూ.250కోట్లు పెట్టుబడితో పెడతారు.రోజుకు 1400 టన్నుల ఉత్పత్తి ఇక్కడ జరుగుతుంది.2500మంది రైతులకు ఉపయోగం ఉంటుంది. ప్రత్యక్షంగా 350 మందికి,850మందికి పరోక్షంగా ఉద్యోగావకాశాలు లభిస్తాయి.తిరుపతి జిల్లా శ్రీసిటీ వద్ద కోకో బటర్, కోకో పౌడర్, కోకో మాస్ తయారీ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తారు.ఈ పరిశ్రమ ఉత్పత్తి లక్ష్యం ఏడాదికి 40వేల టన్నులు,రూ.1681కోట్లు పెట్టుబడిని ఇందుకోసం పెడతారు.250మందికి ప్రత్యక్షంగాను,800మందికి పరోక్షంగా ఉద్యోగాలు లభిస్తాయి,ఈ ప్రతిపాదనలన్నింటిని స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు(ఎస్ఐపిబీ) సమావేశం ఆమోదించింది.ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు,మంత్రులు గుడివాడ అమర్నాథ్,ఆర్కె రోజా,ఆదిమూలపు సురేష్,కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కాలువలోకి దూసుకెళ్లిన బస్సు

≫ మహ్మద్ అబ్దుల్ షరీఫ్‌కు ఈనెల 9వ తేదీన పొదిలిలోని ఓ కళ్యాణ మండపంలో వివాహం జరిపారు. అయితే కాకినాడలో పెండ్లి కుమారుడి ఇంటి వద్ద ఇచ్చే విందు కార్యక్రమానికి ఒంగోలు డిపో నుంచి ఆర్టీసీ బస్సును అద్దెకు తీసుకుని సోమవారం రాత్రి బంధుమిత్రులతో కాకినాడకు బయలుదేరారు. పొదిలి నుంచి బయలు దేరిన 20 నిమిషాలకే ప్రమాద రూపంలో ఆ వాహనాన్ని మృత్యువు దూసుకొచ్చింది. ఈ ప్రమాదంలో అబ్దుల్ ఆజీజ్(65), అబ్దుల్ హాని(60), షేక్ రబీజా(48), ముల్లా నూర్జహాన్(48), ముల్లా జానిబేగం (65), షేక్ షబీనా(35), షేక్ హీనా(6)లు అక్కడికక్కడే మృతి చెందారు. వీరితో పాటు 18మందికి తీవ్రగాయాలు కాగా ప్రథమచికిత్స అనంతరం ఒంగోలు ఆసుపత్రికి తరలించారు. మరో ఆరుగురికి స్వల్ప గాయాలు అయ్యాయి. దర్శి వైద్యశాలలో చికిత్స నిర్వహిస్తున్నారు. జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్, జిల్లా ఎస్పీ మలికాగర్గ్, ట్రైనింగ్ ఐపీఎస్ సురానా, జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, మార్కాపురం ఎమ్మెల్యే కే.నాగార్జునరెడ్డి, మార్కాపురం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి, దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు కూడా ప్రమాద స్థలాన్ని పరిశీలించి బాధితులను పరామర్శించారు.

ఈ ప్రమాదంలో చనిపోయిన ప్రతి వ్యక్తికి రూ.10లక్షలు చొప్పున వారి కుటుంబానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నష్టపరిహారం ప్రకటించినట్లు కలెక్టర్ తెలిపారు. అదే విధంగా తీవ్రంగా గాయపడిన వారికి రూ.2లక్షలు, స్వల్పంగా గాయపడిన వారికి రూ.50వేలు చొప్పున ఇస్తామన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట టీడీసీ సుశీల, డీసీహెచ్‌ఎస్ ఎస్ఎన్‌మూర్తి, ఆర్‌టీసీ ఆర్ఎం సుధాకర్, డీర్‌డీఏ, మెప్మా పీడీ రవికుమార్ తదితర అధికారులు ఉన్నారు.



మంగళవారం హరిద్వార్‌లో శివభక్తులు గంగనుంచి పవిత్ర జలాలను తీసుకువెళ్తున్న దృశ్యం

# రూ.4 కోట్లకు కుచ్చు టోపీ

≫ చొప్పున పెట్టుబడులుగా తీసుకొన్నాడు. అధిక లాభాలొస్తే నిర్ణీత మొత్తమే ఇస్తానని, నష్టం వస్తే మాత్రం ఇబ్బంది లేకుండా తానే పూడ్చేస్తానని రాహుల్ సింగ్ చెప్పుకొచ్చేవాడు. ఇలా ఏడాది పాటు లాభాలు చూపిస్తూ రావడంతో చాలా మందే ఆయనకు పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చారు. తన తండ్రి, బావ, తానూ నేవీలో ఉద్యోగం చేరి రిటైరయ్యామని, తన భార్య తరపు వారంతా జార్ఖండ్‌లో అధికార పార్టీ నేతలేనని, తాను నగరంలోని ప్రముఖ విద్యా సంస్థలో గెస్ట్ లెక్చరర్‌గా పని చేస్తున్నానంటూ రాహుల్ చెప్పేవాడు. కానీ గత రెండు నెలలుగా ఫోన్ సరిగా ఎత్తక పోవడం, క్లాసులకెళ్లాలని చెబుతుండడం, ఆయన కార్యాలయ సిబ్బంది కూడా సరిగా సమాధానం చెప్పకపోవడంతో అనుమానం వచ్చి బాధితులు ఆరా తీయగా, కుటుంబ సభ్యులతో కలిసి పరారైపోయాడని తేలింది.

**కోల్‌కతా వెళ్లి వస్తానని...**

గత నెల 16వ తేదీన షేర్ మార్కెట్ పనిమీద కోల్‌కతా వెళ్లి వస్తానని చెప్పి వెళ్లిన రాహుల్ సింగ్ ఇప్పటివరకు తిరిగి విశాఖ నగరానికి రాలేదు. ఎన్నిసార్లు ఫోన్ చేసినా సెల్ స్విచ్ ఆఫ్ వస్తుంది. నగరంలోని పంజాబ్ హోటల్ జంక్షన్ దారి జ్యోతి నగర్ ప్రాంతంలో నివాసముంటున్న అపార్ట్‌మెంట్ ఫ్లాట్‌కు తాళాలు వేసి అతడి భార్య జార్ఖండ్ వెళ్లిపోవడం జరిగింది. ఆఫీసుకు కూడా తాళాలు వేసి ఉండడంతో చేసేదేమీ లేక బాధితులంతా పోలీసులను ఆశ్రయించారు. సోమవారం ఉదయం పోలీసు సమావేశం మందిరంలో జరిగిన స్పందన కార్యక్రమంలో డిసిపి క్రైమ్ జి.నాగన్న కలిసి ఫిర్యాదు చేశారు. ఆ తర్వాత ఎంవిపి పోలీసులను కలిసి బాధితులంతా తమ గోడును విలపించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మృతుల కుటుంబాలకు ఆర్టీసీ రూ.5లక్షల నష్టపరిహారం

**విజయవాడ,జూలై11, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రకాశం జిల్లా దర్శిలో జరిగిన ఆర్టీసీ బస్సు ప్రమాదంపై ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేసారు.ఈ ఘటనలో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. పలువురు గాయపడ్డారు.ఈ ఘటనలో గాయపడ్డ వారికి మెరుగైన వైద్యసేవలు అందించాలని సీఎం జగన్ ఆదేశించారు.మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తోడుగా ఉంటుందని సిఎం జగన్మోహన రెడ్డి భరోసా ఇచ్చారు.మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియో,క్షతగాత్రులకు నష్ట పరిహారం అందజేత ఇతర సహాయ చర్యలకు ప్రకాశం జిల్లా కలెక్టరు సీఎం జగన్ ఆదేశాలు జారీ చేసారు. సీఎం జగన్ ఆదేశా లకు అనుగుణంగా ఈ ప్రమాదం మృతి చెందిన వారి కుటుంబాలకు ఏపీఎస్ఆర్టీసీ ద్వారా ఒక్కో కుటుంబానికి రూ.అయిదులక్షల ఎక్స్‌గ్రేషియోను చెల్లిస్తోంది. బస్సు ప్రమాద ఘటనపై విపక్షనేత చంద్రబాబు, నారా లోకేష్, బిజెపి రాష్ట్ర అధ్యక్షు రాలు దగ్గుబాటి పురంద్రేశ్వరి, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌లు విచారంవ్యక్తం చేసారు.

# అర్చకులకు వేతనాలు పెంపు

≫ లకు న్యాయం చేసేందుకు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 1,146 మంది అర్చకులకు జీతాలు పెరుగుతున్నాయని తెలిపారు.రాష్ట్రంలో ఉండే కేటగిరి-1 దేవాలయాల్లో పనిచేసే అర్చకులకు గౌరవ వేతనం రూ.15,625, కేటగిరి-2 ఆలయాల అర్చకులకు రూ.10వేల వేతనం ఇస్తుందన్నారు.అర్చకులకులకు 100శాతం వైద్యఖర్చులను ప్రభుత్వమే పెంచుతుందన్నారు.దేవాలయాల ఉద్యోగుల పదవి విరమణ వయస్సు పెంపుకు సంబంధించి బుధవారం జరిగే మంత్రి మండలి సమావేశంలో కీలక నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.ఆలయాల్లో సాంకేతిక సిబ్బంది కొరత ఉందని,ఈ సమస్యను అధికమిస్తామన్నారు.గ్రామ/వార్డు సచివాలయాల వలంటీర్ వ్యవస్థపై పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై కొట్టు సత్యనారాయణ మండిపడ్డారు. పవన్ కల్యాణ్ నెత్తిపై చంద్రబాబు అనే శని ఉన్నాడన్నారు. అందుకే అతను పిచ్చి మాటలు మాట్లాడుతున్నాడన్నారు. అన్ని ప్రామాణికాలు పాటించిన తరువాతే వలంటీర్ల ఎంపిక జరిగిందన్నారు.రూల్ ఆఫ్ రిజర్వేషన్ల ప్రకారమే వలంటీర్లు ఎంపిక జరిగిందన్నారు.వారిని అనడానికి పవన్‌కి నోరేలా వచ్చిందన్నారు.

# కేంద్ర కేబినెట్ నేడు విస్తరణ?

≫చేయలేదు. దీనితో ఈసారి తప్పనిసరిగా మార్పులుచేర్పులు ఉంటాయని భావిస్తున్నారు. ఈసారి 22 మందిని తొలగించి వారి స్థానంలో కొత్తవారిని నియమిస్తారని తెలుస్తోంది. దీనికి అనుగుణంగానే మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా, పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపీ నడ్డాలు సుదీర్ఘ మంతనాలు సాగిస్తున్నారు. వివిధ రాష్ట్రాలకు చెందిన నేతలతో సమావేశాలు నిర్వహించి మంత్రివర్గ మార్పులు, చేర్పులపై సమీక్షిస్తున్నారు. దీనితో ఎవరికి మంత్రివర్గంలో స్థానం లభిస్తుంది, ఎవరికి ఉద్వాసన పలుకుతారన్న దానిపై ఊహాగానాలు చోటుచేసుకుంటున్నాయి. ఆశావహులు తమకు ఈసారి ఛాన్స్ తప్పనిసరిగా లభిస్తుందని అంచనాలు వేసుకుంటున్నారు. ఇటీవల పలు రాష్ట్రాల్లో పార్టీ సంస్థాగత మార్పులు జరిగాయి. ఈ సమయంలో ఆయా రాష్ట్రాల్లో పార్టీపరంగా అసంతృప్తి చెలరేగకుండా మంత్రివర్గాన్ని పునర్ వ్యవస్థీకరించాలని పార్టీ అధిష్టానం పావులు కదుపుతోంది. ఈసారి తెలుగు రాష్ట్రాల్లో కూడా మంత్రుల మార్పులు చేర్పులు ఉంటాయని భావిస్తున్నారు. కేబినెట్ సమావేశం ఉండటంతో అన్ని రాష్ట్రాల నుంచి మంత్రులు న్యూఢిల్లీకి చేరుకున్నారు. వీరితో పాటు ఆశావహులు కూడా సుమారు నాలుగైదు రోజుల నుంచే ఢిల్లీలో మకాం వేసి ఆతృతగా ఎదురుచూస్తున్నారు.

ప్రస్తుతం మంత్రులుగా ఉండి ఎన్నికల ఇన్‌ఛార్జిలుగా నియమించబడ్డ ప్రహ్లాద్ జోషి, భూపేంద్ర యాదవ్, అశ్వనీ వైష్ణవ్, మన్సుక్ మాండవీయాలను కేబినెట్ నుంచి తొలగించే అవకాశాలు కనిపిస్తున్నాయి. కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను ఉత్తరప్రదేశ్ ఎన్నికల ఇన్‌ఛార్జిగా నియమించే అవకాశాలు ఉన్నందున ఆయనను కూడా మంత్రివర్గం నుంచి తొలగించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక తెలంగాణ నుంచి కేంద్రమంత్రిగా కొనసాగుతున్న కిషన్‌రెడ్డిని తాజాగా తెలంగాణ బిజెపి అధ్యక్షుడిగా నియమించారు. ఆయనను కూడా కేబినెట్ కొనసాగించవచ్చని తెలుస్తోంది. మహారాష్ట్రలో తాజాగా జరిగిన పరిణామాలతో అజిత్ పవార్ బిజెపిలోకి చేరారు. ఆ రాష్ట్రంలో ఆయనకు ఉప ముఖ్యమంత్రి పదవిని ఇవ్వడంతో పాటు ఆయన అనుచరులు 8 మందిని మంత్రివర్గంలో తీసుకున్నారు. ముందుగా జరిగిన ఒప్పందం ప్రకారం అజిత్‌పవార్ వర్గానికి చెందిన ఒక ఎంపీకి కేంద్ర మంత్రి హోదా కల్పించే అవకాశం ఉంది. ఎల్‌జెపీ నుంచి చిరాగ్ పాశ్వాన్‌కు ఈసారి మంత్రి పదవి దక్కే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కేంద్ర లుంత్రులు నిర్మలా సీతారామన్, అర్జున్‌రామ్ మేఘ్వాల్, కిరణ్ రిజిజులతో సహ పలువురు మంత్రులు పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపీ నడ్డాతో సమావేశం అయ్యారు. వీరిలో కొందరిని మంత్రివర్గం నుంచి తొలగిస్తారని భావిస్తున్నారు. మొత్తం మీద రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఒకపక్క పార్టీని బలోపేతం చేయడానికి సీనియర్ నేతలను పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవడానికి వీలుగా వారిని మంత్రివర్గం నుంచి తొలగించడంతో పాటు, పలు రాష్ట్రాలో కొత్తవారిని మంత్రులుగా నియమించడం ద్వారా పార్టీ కేడర్‌ను ఉత్తేజం చేసేందుకు వీలుగా మంత్రివర్గంలో భారీ మార్పులు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

ఇక తెలంగాణలో బండి సంజయ్‌ను రాష్ట్ర అధ్యక్షుడి స్థానం నుంచి తొలగించి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని నియమించారు. తెలంగాణాలో అంతగా ఉనికి లేని బిజెపీని బండి సంజయ్ ఒకస్థాయికి తీసుకువచ్చారని పార్టీ అధిష్టానం కూడా భావిస్తోందని చెబుతున్నారు. దీనికి అనుగుణంగా బండి సంజయ్‌ను కేంద్ర కేబినెట్‌లో తీసుకుంటారని. అయితే తాజాగా బండిని పార్టీ జాతీయ కార్యవర్గంలో తీసుకోవడంతో మంత్రివర్గంలో స్థానం దక్కుతుందా అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. ఇక రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్, సోయం బాబూరావుల పేర్లు కూడా వినిపిస్తున్నాయి. వీరిలో ఎవరో ఒకరికి స్థానం కల్పించే అవకాశం ఉంది. సోయం బాబూరావు పార్టీ మారుతున్నారనే ప్రచారం జోరుగా సాగింది. ఆయన పార్టీని వీడుతున్నారని అధిష్టానానికి కూడా సమాచారం అందింది. దీనితో ఆయనకు బెర్త్ రిజర్వ్ చేస్తారా అన్న విషయం కూడా అనుమానస్పదంగా మారింది. ప్రస్తుతం కిషన్‌రెడ్డి కేంద్ర కేబినెట్ మంత్రి హోదాలో ఉండటంతో ఆయన స్థానంలో తెలంగాణ నుంచి ఇద్దరు సహాయ మంత్రిపదవులును ఇచ్చే అవకాశం లేకపోలేదని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఆంధ్రప్రదేశ్ నుంచి ఇప్పటి వరకు కేంద్ర మంత్రివర్గంలో ఎవ్వరినీ తీసుకోలేదు. అక్కడ కూడా బిజెపి బలపడాలని యోచిస్తున్న తరుణంలో ఏపీకి మంత్రిపదవి వరించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ముందు వరుసలో సిఎం రమేష్ పేరు పరిశీలనలో ఉందన్న ప్రచారం జరుగుతోంది. రాష్ట్రానికి చెందిన జివిఎల్ ఉత్తరప్రదేశ్ నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈయన కూడా పార్టీ అధిష్టానంతో సత్సంబంధాలు కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం ఆయన జాతీయ కార్యవర్గంలో ఉన్నారు. ఈయన పేరు కూడా పరిశీలనలో ఉందని తెలుస్తోంది. సిఎం రమేష్ కొన్ని రోజులుగా ఢిల్లీలో మకాం వేసి ఉన్నారు.

# ఆర్-5 జోన్ కేసులు విచారణ

≫ ఆశ్రయించారు. సుప్రీం కోర్టు వారికి ప్రతికూలరీతిలో తీర్పును ఇచ్చింది. ప్రభుత్వం కోర్టు పట్టాల పంపిణీకి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో అమరావతి ప్రాంతంలో 50 వేలమందికిపైగా ఇళ్ల స్థలాలు కేటాయించింది.ఈ ప్రాంతంలో ఇళ్ల నిర్మాణానికి లబ్దిదారులకు అనుమతినిచ్చింది.ఈ అంశంపైన రైతులు హైకోర్టును ఆశ్రయించారు. ప్రస్తుతం హైకోర్టు ఈ కేసును విచారిస్తుంది.

## వారం - వర్జ్యం

**12-7-2023 బుధవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
ఆషాఢ మాసం, కృష్ణ పక్షం, కార్తె పునర్వసు
దశమి రా.08-37; భరణి రా.10-53
వర్జ్యం ఉ.08-40 ల 10-14
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. వివాదాలకు దూరంగా ఉండండి.

**వృషభం:** వృత్తి ఉద్యోగులకు బాగుంటుంది. వ్యాపారులకు పోటీ అధికం.

**మిథునం:** కుటుంబ సభ్యులతో సంతోషంగా గడుపుతారు.

**కర్కాటకం:** శ్రమ అధికం. ఉద్యోగులకు పని వత్తిడి అధికం.

**సింహం:** రుణాలు తీర్చడంలో ఇబ్బందులు. సామాజిక సంఘర్షణకు గురవుతారు.

**కన్య:** వ్యాపారులకు సమస్యలు. కోర్టు వ్యవహారాలు సానుకూలం.చర్చలు వాయిదా.

**తుల:** పనులు సకాలంలో పూర్తి. ఆర్థిక ఇబ్బందులు అధిగమిస్తారు.

**వృశ్చికం:** ప్రయత్నాలు ఫలిస్తాయి. వివాదాలకు దూరంగా వుంటే మంచిది.

**ధనస్సు:** ఆర్థికంగా బాగుంటుంది. సంతోషంగా గడుస్తుంది.

**మకరం:** ఉద్యోగులకు బాగుంటుంది. క్రయ-విక్రయాలు యథాతథం.

**కుంభం:** విద్యార్థులకు విజయం. కుటుంబ గౌరవం పెరుగుతుంది.

**మీనం:** కుటుంబ సౌఖ్యం. ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:11/07/23

| DAY - SINGAM SERIES Dr No:195 | DAY - KUIL SERIES Dr No:195 |
|---|---|
| 1st Prize Rs.100000/- 475732 | 1st Prize Rs.100000/- 359819 |
| 2nd Prize Rs.7000/- 16057 | 2nd Prize Rs.7000/- 82838 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02596 05848 32722 37375 45345 | 10525 17167 28580 38820 45996 |
| 64380 71386 77189 90808 98059 | 71158 86664 90312 92930 95826 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0070 2666 4759 6403 7407 7877 8287 | 0267 0426 1798 2421 5823 7496 7808 |
| 8511 8659 9901 | 7899 8497 8681 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0187 0299 0527 2895 3358 3489 3755 | 1182 2702 3371 3598 4087 4160 5655 |
| 5736 6643 8476 | 7638 8985 9036 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0125 1750 3337 4278 5385 6808 8559 | 0124 1318 2828 4083 6154 7626 8930 |
| 0295 1787 3399 4281 5395 6856 8583 | 0140 1381 2908 4347 6247 7628 8964 |
| 0323 2022 3476 4530 5511 6967 9025 | 0228 1441 2953 4412 6324 7774 9041 |
| 0516 2152 3482 4554 5671 7068 9030 | 0368 1452 2979 4503 6391 7784 9124 |
| 0546 2271 3512 4589 5810 7072 9044 | 0439 1648 3178 4545 6404 7868 9274 |
| 0752 2333 3577 4629 5918 7376 9070 | 0617 1731 3306 4569 6423 8056 9380 |
| 0971 2434 3600 4632 6044 7399 9246 | 0639 1944 3548 4608 6511 8089 9459 |
| 1206 2447 3634 4740 6045 7641 9577 | 0664 2127 3668 5016 6550 8316 9570 |
| 1233 2497 3699 4825 6207 7796 9869 | 0700 2204 3750 5108 6604 8348 9713 |
| 1357 2789 3710 5123 6251 8021 9918 | 0835 2247 3804 5163 6621 8515 9875 |
| 1448 2914 3784 5139 6267 8087 | 0843 2292 3813 5367 6668 8534 |
| 1478 2935 3797 5157 6272 8134 | 0880 2446 3876 5422 6770 8602 |
| 1621 2946 3856 5163 6630 8150 | 0979 2639 3877 5735 6898 8618 |
| 1703 3113 3971 5219 6677 8258 | 1006 2681 3913 5810 7017 8722 |
| 1716 3141 4033 5332 6767 8399 | 1108 2730 3924 6034 7290 8909 |

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:11/07/23

| DAY - ROSA SERIES Dr No:195 | DAY - DEAR SERIES Dr No:195 |
|---|---|
| 1st Prize Rs.100000/- 263585 | 1st Prize Rs.100000/- 762247 |
| 2nd Prize Rs.7000/- 21784 | 2nd Prize Rs.7000/- 66844 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00216 02174 05373 10413 12603 | 01026 14299 24632 27943 28973 |
| 23817 35625 40269 48393 85339 | 40395 51865 64404 77397 81307 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0646 2892 2970 4369 4510 4956 6007 | 0249 0284 1209 2994 3265 4292 5666 |
| 6595 6649 8905 | 7428 7531 7948 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1033 2565 3094 6185 6807 7566 8260 | 0590 2384 2618 2958 3667 4177 4770 |
| 8452 8972 9312 | 5372 7333 7349 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0040 1343 2670 4327 6165 7170 8963 | 0016 1395 2943 4542 6207 7277 8454 |
| 0092 1421 2690 4382 6234 7500 9275 | 0085 1517 2962 5097 6216 7319 8491 |
| 0103 1513 2708 4423 6272 7529 9284 | 0243 1558 2996 5140 6229 7376 8774 |
| 0108 1653 2800 4597 6274 7531 9297 | 0535 1665 3021 5183 6459 7455 9112 |
| 0172 1683 2805 4603 6281 7649 9453 | 0613 1694 3107 5335 6462 7465 9172 |
| 0187 1715 3273 4625 6312 7702 9454 | 0615 1863 3263 5346 6658 7502 9177 |
| 0429 1760 3458 4650 6396 7714 9582 | 0700 1874 3544 5367 6662 7541 9653 |
| 0487 2020 3499 4829 6490 7900 9697 | 0705 2075 3839 5407 6684 7653 9719 |
| 0514 2043 3599 4960 6623 8017 9840 | 0806 2094 3846 5500 6963 7823 9856 |
| 0600 2054 3601 4994 6675 8072 9981 | 0851 2153 3992 5585 6988 7889 9892 |
| 0630 2129 3693 5171 6823 8301 | 0946 2397 4008 5691 7019 7902 |
| 0665 2179 3697 5176 6847 8382 | 0970 2448 4118 5978 7044 8241 |
| 1024 2196 3815 5329 6928 8444 | 0971 2554 4215 6017 7148 8279 |
| 1277 2503 4109 6041 7074 8733 | 0977 2708 4367 6048 7234 8298 |
| 1330 2666 4257 6141 7154 8935 | 1301 2869 4539 6082 7238 8333 |

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:11/07/23

| DAY - THANGAM SERIES Dr No:195 | DAY - VAIRAM SERIES Dr No:54 |
|---|---|
| 1st Prize Rs.100000/- 565154 | 1st Prize Rs.50000/- 229996 |
| 2nd Prize Rs.7000/- 50920 | 2nd Prize Rs.7000/- 34777 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02579 26354 40019 42645 46101 | 07891 08378 11249 14120 28639 |
| 47381 67709 86035 95804 96228 | 29120 29974 59775 84331 99291 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 3146 3528 5099 5165 5461 7032 7347 | 1267 1796 3482 4330 5079 6001 7386 |
| 7374 9392 9912 | 7950 8732 9218 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0686 0988 2195 4354 4388 5821 6067 | 0215 0478 1968 2141 2821 3973 4111 |
| 6657 8146 8315 | 8182 9600 9851 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0075 1125 2757 4382 5592 7403 9356 | 0039 0649 2138 4087 6206 7538 9230 |
| 0154 1172 2825 4497 5618 7513 9366 | 0055 0747 2442 4263 6319 7650 9493 |
| 0183 1229 2983 4591 5633 7578 9378 | 0079 0779 2666 4283 6384 7657 9577 |
| 0217 1671 3080 4602 5658 7783 9416 | 0115 0872 2685 4390 6597 7694 9592 |
| 0397 1682 3143 4629 6031 7848 9431 | 0200 0891 2785 4643 6600 7895 9617 |
| 0405 1741 3224 4696 6041 8031 9441 | 0254 0908 2925 4644 6610 7918 9810 |
| 0420 1753 3300 4785 6128 8176 9660 | 0305 0911 3115 4753 6641 8312 9862 |
| 0428 1863 3729 4994 6279 8268 9665 | 0378 0928 3135 4857 6665 8647 9954 |
| 0491 1957 3789 5001 6307 8275 9685 | 0428 0944 3145 5085 6766 8738 9960 |
| 0584 2075 3790 5063 6335 8478 9716 | 0438 1013 3146 5392 7234 8790 9967 |
| 0678 2082 4004 5086 6344 8623 | 0503 1136 3539 5531 7272 8802 |
| 0764 2264 4110 5172 6656 8689 | 0520 1253 3636 5740 7346 8809 |
| 0933 2532 4112 5292 6879 8738 | 0549 1460 3790 5911 7486 8818 |
| 0993 2554 4201 5533 6985 9260 | 0587 1535 3800 6018 7489 8867 |
| 1017 2638 4260 5591 7351 9315 | 0620 1999 4025 6198 7500 9036 |

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:11/07/23

| DAY - NALLANERAM SERIES Dr No:195 | DAY - MANI SERIES Dr No:54 |
|---|---|
| 1st Prize Rs.50000/- 936349 | 1st Prize Rs.50000/- 645350 |
| 2nd Prize Rs.7000/- 22510 | 2nd Prize Rs.7000/- 09956 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 08027 11855 22538 23520 30106 | 06886 11601 11831 42286 48599 |
| 38162 60151 82550 92687 96855 | 53472 57464 68050 73615 73960 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0412 0724 1783 2152 3379 4169 5082 | 2470 4100 4414 5292 6312 6648 6935 |
| 6101 6970 6977 | 7455 9165 9222 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0882 2013 2150 3255 3281 4253 4840 | 0668 1596 1988 2508 4472 6279 7937 |
| 6356 7953 8807 | 8798 9008 9710 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0094 1480 3187 4363 5664 7714 9512 | 0093 1445 3643 5325 6389 7664 9032 |
| 0162 1544 3239 4405 5810 7844 9545 | 0118 1482 3857 5352 6551 7844 9039 |
| 0217 1695 3586 4546 5852 7971 9643 | 0296 2102 3959 5394 6623 7865 9059 |
| 0277 1911 3611 4599 5962 8279 9646 | 0316 2133 4035 5581 6681 7874 9231 |
| 0348 1962 3658 4734 6010 8324 9706 | 0529 2169 4055 5600 6774 7888 9261 |
| 0459 1964 3669 4750 6024 8363 9709 | 0532 2427 4136 5772 6815 8073 9475 |
| 0638 2088 3892 4982 6136 8394 9828 | 0650 2497 4205 5835 6818 8090 9553 |
| 0658 2324 3965 5071 6176 8441 9839 | 0739 2723 4376 5849 6848 8215 9580 |
| 0665 2467 4004 5166 6212 8595 9952 | 0758 3090 4537 5864 6933 8336 9757 |
| 0785 2584 4023 5228 6448 8749 9960 | 0840 3172 4683 5920 6940 8350 9868 |
| 1111 2615 4045 5373 6645 8804 | 1183 3255 4684 5954 6995 8367 |
| 1233 2777 4248 5474 7053 9053 | 1204 3427 4972 5965 7409 8505 |
| 1355 2943 4287 5516 7350 9129 | 1332 3480 5009 6053 7422 8784 |
| 1359 3020 4328 5584 7581 9263 | 1409 3503 5045 6137 7479 8792 |
| 1465 3063 4362 5598 7675 9481 | 1421 3505 5123 6302 7577 8878 |

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:11/07/23

| DAY - KUMARAN SERIES Dr No:195 | DAY - VISHNU SERIES Dr No:195 |
|---|---|
| 1st Prize Rs.50000/- 469876 | 1st Prize Rs.50000/- 235998 |
| 2nd Prize Rs.7000/- 58186 | 2nd Prize Rs.7000/- 43752 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18022 28052 33038 40427 57937 | 01969 11913 19142 25447 43670 |
| 58563 72103 76828 78235 78626 | 57033 64906 77385 84508 89218 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0989 2390 2480 4376 5641 5803 6610 | 1428 2114 2896 3218 5745 7257 7496 |
| 7262 8370 8934 | 8477 9159 9200 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 3860 4189 4570 5124 5330 7234 7722 | 0368 1436 2338 3137 3996 4242 6301 |
| 8067 8369 8942 | 7198 7525 7860 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0044 1940 3379 5205 6853 8106 9301 | 0192 1384 2955 4238 5612 7361 8526 |
| 0242 2042 3499 5208 6923 8123 9328 | 0208 1549 2967 4278 5896 7401 8922 |
| 0312 2149 3533 5268 6998 8181 9372 | 0217 1568 3031 4453 5973 7674 9039 |
| 0333 2205 3582 5285 7055 8334 9718 | 0458 1702 3085 4566 6042 7704 9162 |
| 0878 2246 3598 5603 7060 8356 9743 | 0554 1928 3174 4658 6175 7852 9173 |
| 0973 2277 3797 5665 7196 8450 9756 | 0567 1989 3272 4840 6294 7915 9280 |
| 0977 2450 3851 5806 7337 8461 9757 | 0609 2276 3308 4875 6318 7942 9282 |
| 1111 2610 3874 6049 7361 8536 9811 | 0726 2445 3381 4895 6443 8049 9317 |
| 1233 2807 4156 6188 7545 8557 9835 | 0827 2547 3398 4929 6445 8108 9839 |
| 1299 2825 4322 6199 7554 8633 9991 | 0946 2628 3470 4959 6464 8282 9844 |
| 1316 2972 4603 6248 7625 8648 | 1004 2640 3576 5105 6647 8313 |
| 1411 3088 4645 6283 7631 8685 | 1131 2742 3615 5150 6773 8356 |
| 1507 3095 4739 6389 7660 8703 | 1174 2763 4026 5227 7046 8383 |
| 1797 3114 5063 6548 7911 9213 | 1183 2765 4140 5349 7215 8502 |
| 1837 3265 5092 6628 7967 9244 | 1262 2814 4217 5496 7279 8520 |

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:11/07/23

| SWARNALAXMI SERIES Dr No:195 | DAY - LION SERIES Dr No:54 |
|---|---|
| 1st Prize Rs.50000/- 139502 | 1st Prize Rs.50000/- 527692 |
| 2nd Prize Rs.7000/- 52981 | 2nd Prize Rs.7000/- 62292 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17417 28913 39741 41806 52508 | 16967 27334 38383 49421 51586 |
| 63620 74702 85417 96114 96438 | 62833 73190 84316 84789 95559 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1268 1536 3830 3858 3999 4704 5492 | 1234 3129 3263 3468 4711 6359 7615 |
| 5887 8359 9277 | 8496 8648 9576 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0438 0902 1515 1838 4753 5011 6487 | 1261 1403 1831 5944 6098 6432 7122 |
| 7612 8652 8953 | 8169 8198 8787 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0033 1370 2858 3975 5408 7372 9171 | 0043 1733 3054 5077 5842 7483 9399 |
| 0093 1507 3137 4197 5794 7465 9317 | 0338 2044 3282 5113 5870 7587 9495 |
| 0390 1527 3212 4199 6041 8041 9368 | 0406 2200 3696 5123 5915 7620 9525 |
| 0394 1655 3354 4207 6222 8068 9530 | 0701 2222 3747 5160 6019 7712 9551 |
| 0440 1748 3413 4244 6343 8105 9647 | 0850 2412 3779 5297 6224 7752 9809 |
| 0523 1903 3433 4542 6414 8151 9663 | 0963 2468 4082 5304 6420 7839 9813 |
| 0717 2075 3437 4671 6498 8303 9699 | 1063 2538 4342 5316 6621 7891 9854 |
| 0774 2079 3443 4932 6591 8391 9700 | 1082 2582 4366 5336 6690 7910 9881 |
| 0794 2313 3588 4964 6995 8461 9754 | 1095 2665 4467 5367 6749 7943 9915 |
| 0822 2332 3694 4988 7113 8766 9885 | 1253 2735 4478 5390 6994 7947 9964 |
| 0857 2389 3697 5023 7285 8775 | 1338 2744 4606 5454 7008 8338 |
| 0999 2408 3750 5164 7297 8820 | 1474 2758 4639 5492 7040 8759 |
| 1083 2468 3856 5346 7299 8848 | 1560 2809 5024 5535 7047 9203 |
| 1140 2625 3871 5394 7332 8863 | 1568 2956 5036 5633 7388 9311 |
| 1212 2643 3891 5405 7358 8934 | 1657 2992 5058 5706 7412 9352 |

# నేటినుంచి చంద్రయాన్ 'లాంచ్ రిహార్సల్స్'

## 14న శ్రీహరికోట నుంచి ప్రయోగం

### సాఫ్ట్ ల్యాండింగ్ జరిగితే ఒక లూనార్ డే చంద్రునిపై పరిశోధన



**శ్రీహరికోట (తడ), జులై 11 ప్రభాతవార్త:** ప్రపంచ అంతరిక్ష పరిశోధనలో చంద్రయాన్-3కి ఎంతో ప్రాధాన్యత ఉంది. ఈ ప్రయోగం విజయం కోసం ఇటు ఇస్రో శాస్త్రవేత్తలతో పాటు అటు ప్రపంచ శాస్త్రవేత్తలు కూడా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ నెల 14న తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రంలో సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి ఎల్‌విఎం3-ఎం4 రాకెట్ ద్వారా చంద్రయాన్-3ని ప్రయోగిస్తున్నారు. ఇందుకు సంబంధించి తుది ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. మంగళవారం గ్లోబల్ తనిఖీలతో పాటు కౌంట్‌డౌన్‌కు సంబంధించిన రిహార్సల్స్ జరిపారు. బుధవారం నుంచి లాంచ్ రిహార్సల్స్, కీలక సమావేశాలు నిర్వహించి ఈ రాకెట్‌ను ప్రయోగానికి సిద్ధం చేస్తారు. చంద్రయాన్-3 ప్రయోగం చంద్రునిపై పరిశోధనలకు మన దేశం జరుపుతున్న మూడవ ప్రయోగం. గతంలో రెండుమార్లు ఈ పరిశోధన కొంత కుదుపులకు గురైనప్పటికీ శాస్త్రవేత్తలకు చంద్రుని నుంచి విలువైన సమాచారం అందించింది. ఈ ఉత్సాహంతో చంద్ర పరిశోధనలకు మరోసారి ఇస్రో నడుంకట్టింది.

దీనికి ఇతర దేశాల అంతరిక్ష శాస్త్రజ్ఞుల సహకారంకూడా లభించింది. వరుస విజయాలతో దూసుకెళుతున్న ఇస్రో రాకెట్లపై నమ్మకం ఉంచి నాసా వంటి అత్యుత్తమ అంతరిక్ష ప్రయోగ కేంద్రం కూడా తన ఉపకరణాన్ని ఈ చంద్రయాన్-3లో ప్రవేశపెట్టింది. ప్రయోగం పూర్తిగా సాఫ్ట్ ల్యాండింగ్ జరిగితే ఒక లూనార్ డే.. అంటే 14 రోజుల పాటు చంద్రుని దక్షిణ ధ్రువంపై మన చంద్రయాన్-3లో ప్రవేశపెట్టిన ల్యాండర్, రోవర్‌లు పరిశోధన చేస్తాయి. చంద్రునిపై ఉన్న ఖనిజ నిక్షేపాలు, జల వనరులు, వాతావరణ పరిస్థితులను మనకు తెలియజేస్తాయి. ఈ పరిశోధన కోసం మనం 615 కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నాం.

**ఎదురులేని మన బాహుబలి రాకెట్**

చంద్ర పరిశోధనల కోసం సుమారు 3900 కిలోల బరువైన చంద్రయాన్-3ని మోసుకెళ్లడానికి భారతీయ బాహుబలి రాకెట్ సిద్ధమైంది. షార్‌లోని రెండవ ప్రయోగ వేదికపై ఈ రాకెట్ గువ్వలా ఒదిగి ఉంది. అతి పెద్ద టవర్ల మధ్య రాకెట్‌ను తుది పరీక్షల కోసం శాస్త్రవేత్తలు సిద్ధం చేశారు. కౌంట్‌డౌన్ సమయంలో ద్రవ క్రయోజనిక్ ఇంధనాలు మాత్రం నింపవలసి ఉంది. ప్రయోగ సమయాన 642 టన్నుల బరువుతో ఈ రాకెట్ ఉంటుంది. 43.5 మీటర్ల పొడవు కలిగిన ఈ భారీ రాకెట్ మొదటి దశలో రెండు అతిపెద్ద స్ట్రాపాన్ బూస్టర్లు కలిగి ఉంది. ఒక్కొక్కటి 200 టన్నుల ఘన ఇంధనంతో వీటిని ఇప్పటికి నింపి ఉన్నారు. కోర్ స్టేజిలో 110 టన్నుల లిక్విడ్‌ను నింపనున్నారు.

అప్పర్ స్టేజిలో 25 టన్నుల అతి శీతల క్రయో ఇంధనాన్ని నింపనున్నారు. ఆపైన పేలోడ్ ఫైరింగ్ దశలో.. అంటే రాకెట్ శీర్షభాగాన 3880 కిలోల బరువు ఉన్న చంద్రయాన్‌లోని ముఖ్యమైన ఉపకరణాలను ప్రవేశపెట్టి ఉన్నారు. ఇందులో ప్రొపల్షన్ మాడ్యూల్, ల్యాండర్, రోవర్‌లు ఉన్నాయి. ఈ మూడింటిలోనూ మరో ఆరు ఉపకరణాలు ఉన్నాయి.

ఇవన్నీ చంద్ర పరిశోధనలకు ఉపయోగపడతాయి. ఈ ప్రయోగం విజయవంతం కావడానికి శాస్త్రవేత్తలు ఎంతో కష్టపడుతున్నారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఇప్పటికే మాట్లాడుతూ గత పరిశోధనలు ఎలా జరిగినప్పటికీ చంద్రయాన్-3ని ఆషామాషీగా తీసుకోవడం లేదన్నారు. ల్యాండర్, రోవర్‌ల విషయంలో కొన్ని మార్పులు చేశామని ఆయన స్పష్టం చేశారు. ఆయనతో పాటు వెహికల్ డైరెక్టర్‌గా విజుసి థామస్, శాటిలైట్ డైరెక్టర్‌గా వీరముత్తువేల్, మిషన్ డైరెక్టర్‌గా ఎస్.మోహన్‌కుమార్, అసోసియేట్ మిషన్ డైరెక్టర్‌గా నారాయణన్, షార్ డైరెక్టర్‌గా ఎ.రాజరాజన్ వంటి వారు ఈ చంద్రయాన్-3 ప్రయోగ సన్నాహాల్లో ఉన్నారు.



# మహాయజ్ఞంలా గోవిందుని ఆలయ శుద్ధి

## ఉదయం 11గంటలకు భక్తులకు సర్వదర్శనం అనుమతి

**తిరుమల,జులై 11ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం ఉదయం మహాయజ్ఞంలా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరిగింది. ఈనెల 17వతేదీ సోమవారం ఆణివార ఆస్థానం పురస్కరించుకుని ఆలయంలో ఆనందనిలయం నుండి బంగారువాకిలి, ఉప ఆలయాలు, ధ్వజస్తంభం, మహాద్వారం వరకు ఆలయం ప్రాంగణం, గోడలు, పోటు, పైకప్పులు, పూజాసామాగ్రి తదితర వస్తువులను నీటితో శుభ్రంగాకడిగారు. ఆనందనిలయంలో సన్నిధిలో కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామి మూల విరాట్టును వస్త్రంతో పూర్తిగాకప్పిఉంచారు. శుద్ధి అనంతరం నామకోపు,శ్రీచూర్ణం, కస్తూరిపసుపు, పచ్చాకు, గడ్డకర్పూరం, గంధంపొడి,కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం స్వామివారి మూలవిరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలు ముగిసిన తరువాత భక్తులకు సర్వదర్శనంకల్పించారు.

ఆలయంలో మంగళ వారం ఉదయం స్వామివారికి జరిగే అష్టదళ పాద పద్మారాధనసేవ రద్దయ్యింది. సాధారణంగా ఏడాదిలో నాలుగుసార్లు ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవాలు, ఉగాది ఆస్థానం, వైకుంఠ ఏకాదశి పర్వదినాలు ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహిస్తారు. మంగళ వారం జరిగిన ఈ కార్యక్రమంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, బోర్డుసభ్యులు రాంభూపాల్‌రెడ్డి, మూరం శెట్టిరాములు, మారుతీప్రసాద్, మధు సూదన్ యాదవ్, టిటిడి డిఎల్‌ఒ జస్టీస్ వీర్రాజు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథమ్, అర్చకుడు కిరణ్‌స్వామి, అర్చకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఎపి సిఐడి ఇన్‌చార్జిగా సిఎస్ఆర్ ఆంజనేయులు

**విజయవాడ, జులై11. ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి సిఐడీ ఇన్‌చార్జీగా పిఎస్ఆర్ ఆంజనేయులు బాధ్యతలను స్వీకరించారు.ఏపీ ఇంటెలిజెన్ చీఫ్‌గా ఉన్న పిఎస్ఆర్ ఆంజనేయులుకు ప్రభుత్వం అదనంగా ఈ బాధ్యతలను అప్పగించింది.ఇప్పటి వరకు సీఐడీ చీఫ్‌గా ఉన్న సంజయ్ హృదయ సంబంధ అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నారు. ప్రస్తుతం ఆయన వైద్య చికిత్సలో ఉన్నారు. క్రమంగా కోలుకుంటున్నారు.ఈ క్రమంలో సంజయ్ తిరిగి బాధ్యతలను చేపట్టే వరకు ఆవిధుల్లో పిఎస్ఆర్ ఆంజనేయులును ప్రభుత్వం నియమించింది. సంజయ్ కోలుకుంటున్నారని, తిరిగి రాగనే ఆయన బాధ్యతలు చేపడతారని ఎపి సిఐడీ కార్యాలయం వెల్లడించింది.అప్పటి వరకు ఎపి సిఐడీ అదనపు బాధ్యతలను నిర్వహిస్తారు.

# తిరుపతి రైల్వే స్టేషన్‌లో అభివృద్ధి పనులు

## నేటి నుంచి నెలరోజుల పాటు రైళ్లకు అంతరాయం

**గుంతకల్లు రైల్వే, జులై 11 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే, గుంతకల్లు డివిజన్ పరిధిలోని తిరుపతి రైల్వే స్టేషన్‌లో యుద్ధప్రాతిపదికన చేపట్టిన ప్రధాన నవీకరణ అభివృద్ధిపనులు వేగం పుంజుకున్నాయి. ప్రస్తుతం 2,3వ ప్లాట్ ఫారంలలో చేపట్టిన ఎయిర్ కన్కోర్స్ ఫౌండేషన్‌ల పనులకై రైళ్ల రాకపోకల నిర్వహణను నేటి నుంచి 30రోజులపాటు పలు రైళ్లను రద్దు చేయడంతోపాటు, మరి కొన్ని రైళ్లను పాక్షికంగా రద్దు చేయగా, ఇంకొన్ని రైళ్లను దారిమళ్లించి నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఆర్కోణం-తిరుపతి-ఆర్కోణంల మధ్య తిరిగే నెంబర్ 06753/54 ప్రత్యేకరైళ్లను, చెన్నైసెంట్రల్ సబర్బన్ రైల్వే స్టేషన్-తిరుపతి- చెన్నైసెంట్రల్ సబర్బన్‌రైల్వే స్టేషన్‌ల మధ్యతిరిగే నెంబం 06727/28 ప్రత్యేక రైళ్లను,చెన్నై సెంట్రల్- తిరుపతి-చెన్నై సెంట్రల్‌ల మధ్య తిరిగే నెంబర్ 16203/04 గరుడాద్రి ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 12నుంచి ఆగస్టు 10 వరకురద్దుచేశారు. ఖజీపేట-తిరుపతి-ఖాజీపేటల మధ్య తిరిగే నెంబర్ 07091/92 ప్రత్యేక రైళ్లను ఈ నెల 18,25 ఆగస్టు 01, 08 తేదీల్లో రద్దు చేశారు.

**పాక్షికంగా రద్దు చేసిన రైళ్లు :**

కడప-విశాఖపట్నం-కడపలమధ్య తిరిగే నెంబర్ 18487/88 తిరుమల ఎక్స్‌ప్రెస్ లను, తిరుపతి నుంచి పాండిచ్చేరి వెళ్లే నెంబర్ 16111 ఎక్స్‌ప్రెస్‌ను నేటి నుంచి ఆగస్టు 11 వరకు, పాండిచ్చేరి నుంచి తిరుపతి వ ఎళ్లే నెంబర్ 16112 ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 10 వరకు, చెన్నై సెంట్రల్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 16057/58 సప్తగిరి ఎక్స్‌ప్రెస్‌తోపాటు, తిరుపతి-చెన్నై సెంట్రల్-తిరుపతిల మధ్య తిరిగే నెంబర్ 16054/53 ఎక్స్‌ప్రెస్ రైళ్లను నేటి నుంచి ఆగస్టు 10 వరకు రేణిగుంట-తిరుపతి-రేణిగుంటల మధ్య పాక్షికంగా రద్దు చేశారు. చామాజ్‌నగర్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 16219 ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 10 వరకు, తిరుపతి నుంచి ఛామ్రాజ్ నగర్ వెళ్లే నెంబర్ 16220 ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 11 వరకు, ఈ నెల 13, 14, 16, 20, 21, 23, 27, 28, 30, ఆగస్టు 03, 04, 06, 10 తేదీల్లో రామేశ్వరం నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 16780 ఎక్స్‌ప్రెస్ రైలును, ఈ నెల 14, 15, 17, 21, 22, 24, 28, 29, 31 ఆగస్టు 05, 07 తేదీల్లో తిరుపతి నుంచి రామేశ్వరంకు బయల్దేరే నెంబర్ 16779 రైళ్లను, కదిరిదేవరపల్లి నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07590 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 10 వరకు, తిరుపతి నుంచి కదిరి దేవరపల్లి వెళ్లే నెంబర్ 07656 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 11వరకు తిరుపతి-పాకాల- తిరుపతిల మధ్య పాక్షికంగా రద్దు చేశారు. విల్లుపురం-తిరుపతి-విల్లుపురంల మధ్య తిరిగే నెంబర్ కాట్పాడి-తిరుపతి-కాట్పాడిల మధ్య తిరిగే నెంబర్ 16854/53 ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 12 నుంచి ఆగస్టు 10 వరకు పాక్షకంగా రద్దు చేశారు. తిరుపతి-హుబ్లీ-తిరుపతిల మధ్య తిరిగే నెంబర్ 08657/58 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆగస్టు 10 వరకు, ఈ నెల 17, 24, 31 ఆగస్టు 07 తేదీల్లో పూర్ణా నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 07509, ఈ నెల 18, 25, ఆగస్టు 01, 08 తేదీల్లో తిరుపతి నుంచి పూర్ణాకు బయల్దేరే నెంబర్ 07610 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌లను, ఈ నెల 17, 24, 31 ఆగస్టు 07 తేదీల్లో హైదరాబాద్ నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 07643 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను, ఈ నెల 18, 25 ఆగస్టు 01, 08 తేదీల్లో తిరుపతి నుంచి హైదరాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07644 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను, ఈ నెల 15, 22, 29, 05 తేదీల్లో వారణ్సాసి నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 02809, ఈ నెల 16, 23, 30 ఆగస్టు 06 తేదీల్లో తిరుపతి నుంచి వారణ్సాసికి బయల్దేరే 02810 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను, ఈ నెల 1 5, 22, 29 ఆగస్టు 05 తేదీల్లో హౌరా నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 20889, ఈ నెల 16, 23, 30 ఆగస్టు 06 తేదీల్లో తిరుపతి నుంచి హౌరాకు బయల్దేరే నెంబర్ 20890 హంసఫర్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను రేణిగుంట-తిరుపతి-రేణిగుంటల మధ్య పాక్షికంగా రద్దు చేశారు.



# త్వరలో డిఎస్‌సి నోటిఫికేషన్

## - విద్యాశాఖ మంత్రి బొత్స

**విజయనగరం: జులై11ప్రభాతవార్త:** త్వరలో డిఎస్‌సి నోటిఫికేషన్ అని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్ససత్యనారాయణ వెల్లడించారు. మంగళవారం రాజాంలో విలేకర్లతో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు ఆయన తెలియజేసారు.వలంటీర్లు జనసేన అధినేత పవన్‌కల్యాణ్ చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు.నోటికి ఏది వస్తే అనడం ఒక రాజకీయ నాయుకుడుకు తగదని అన్నారు. రాజకీయాలలో విమర్శలు విధాన పథంగా ఉండాలని అన్నారు. ఇటువంటి తప్పులు రాకుండా చూసుకోవలసిన బాధ్యత పవన్‌కు ఉందని అన్నారు.

# తెలంగాణలో కాంగ్రెస్ విజయం తథ్యం

## అధికారపార్టీపై ప్రజల అసంతృప్తి

### తెలంగాణ సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క



శ్రీకాళహస్తిలో రాహుకేతు పూజలు నిర్వహించుకుంటున్న భట్టివిక్రమార్క

**శ్రీకాళహస్తి, జులై 11, ప్రభాతవార్త:** తెలంగాణలో రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ విజయం తథ్యమని తెలంగాణా సిఎల్పీనేత భట్టివిక్రమార్క అన్నారు. మంగళవారం ఆయన కుటుంబసభ్యులతో కలసి శ్రీకాళహస్తీశ్వరుని దర్శనార్థం విచ్చేశారు. ఈసందర్భంగా ఆయనకు ఆలయధర్మకర్తల మండలి అధ్యక్షుడు అంజూరుతారకశ్రీనివాసులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేపట్టారు. ఆలయంలో మహిమాన్వితంగా నిర్వహించే రాహుకేతు పూజలు నిర్వహించుకుని స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. ఈసందర్భంగా ఆయనకు దక్షిణామూర్తి సన్నిధి వద్ద స్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలను, తీర్థప్రసాదాలను అందించి వేదపండితుల ఆశీర్వచనాలను అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వచ్చే ఏడాది రానున్న తెలంగాణా ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం తథ్యమని, నేడు అధికారంలో ఉన్న బిఆర్ఎస్‌పై ప్రజలు తీవ్ర వ్యతిరేకత చూపుతున్నారని , అధికారపార్టీ ఆగడాలు, అవినీతి, అరాచకాలుకు ప్రజలకు విసిగిపోయారని, దీంతో కాంగ్రెస్‌పార్టీకి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. రాష్ట్ర విభజనలో తెలంగాణాకు కావాల్సిన కావాల్సిన సదుపాయాలు సమకూర్చిన ఘనత కూడా కాంగ్రెస్‌పార్టీదే అన్నారు. కర్నాటక ఎన్నికల్లో ఏవిధంగా ప్రజలు ఏవిధంగా కాంగ్రెస్‌పార్టీకి అండగా నిలబడ్డారో అదేవిధంగా నేడు తెలంగాణలోకూడా కాంగ్రెస్‌పార్టీకి ప్రజలు అండగా నిలబడతారన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తాము సిద్దంగా ఉన్నామన్నారు. రానున్న ఎన్నికలు ప్రజలకు, ప్రజాస్వామ్యానికి జరిగే ఎన్నికలని ఈఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అధినేత రాహుల్‌గాంధీ ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు సిద్దంగా ఉన్నారని వివరించారు.



# బెంగళూరులో వెంకన్న వైభవోత్సవాలు

## త్వరలో నిర్వహణకు ఏర్పాట్లు

**తిరుమల,జులై 11ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలో కర్నాటక రాజధాని బెంగుళూరు మహానగరంలో శ్రీవేంకటేశ్వరస్వామి వైభవోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాలకు తిరుమల తిరుపతి దేవస్థానం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఈ ఏర్పాట్లపై టిటిడి జెఇఒ సదాభార్గవి, ఎస్ఇ జగదీశ్వర్‌రెడ్డి, ఎలక్ట్రికల్ డిఇ రవిశంకర్‌రెడ్డి, శ్వేత డైరెక్టర్ ప్రశాంతి, అదనపుఆరోగ్యఅధికారి డాక్టర్ సునీల్, తిరుమల ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాల్‌దీక్షితులు, ఏవిఎస్ఒ నారాయణతో కలసి జెఇఒ సదాభార్గవి బెంగుళూరులోని బసవన్నగుడి సమీపంలోని నేషనల్‌కాలేజీ ప్రాంగణంలోని మైదానాన్ని పరిశీలించారు. గ్రౌండ్‌లో భక్తులకు చేయాల్సిన ఏర్పాట్లు, ప్రవేశ నిష్క్రమణ మార్గాలు, తాగునీరు, పార్కింగ్ సదుపాయం, వేలామంది భక్తులకు సరిపడేసీటింగ్ ఏర్పాట్లు తదితరాలపై సమీక్షించారు.

# కుమారస్వామికి విశేషాభిషేకాలు

## భక్తులతో కిట కిట లాడిన ఆలయాలు



**శ్రీకాళహస్తి,జులై 11 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అధ్యాత్మిక చింతన వెల్లి విరుస్తుంది. మంగళవారం పట్టణంలోని సుబ్రమణ్య స్వామి ఆలయాలు భక్తులతో కిటకిట లాడుతున్నాయి.ఈ నేపధ్యంలో మంగళవారం శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖస్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామిఆలయం, శ్రీకాళహస్తీశ్వరాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి, ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలో విశేషాభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా తేరువీధిలో వెలసిన 'షణ్ముఖ స్వామి' ఆలయంలో స్వామికి షోడశాభిషేకాలు నిర్వహించారు. వందలాది లీటర్ల పాలు, పెరుగు, తేనే,విభూది,గంధం, కుంకుమ, పసుపు, సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు. చూపరులను ఆకట్టుకునే రీతిలో అర్చకులు ప్రసాద్,మురళిలు తీర్చిదిద్దుతున్నారు.

**కుమార స్వామి ఆలయానికి పోటెత్తున్న భక్తులు:**

శ్రీకాళహస్తి పట్టణంలోనూ, ఆలయంలో పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాలున్నాయి. అయితే తేరువీధిలో ఆలయప్రధానార్చకులు స్వర్గీయ బాబు గురుకుల్స్‌కు చెందిన ఆలయం షణ్ముఖ స్వామి ఆలయం. ఇక్కడ సుబ్రమణ్యం స్వామి ఆరుముఖాలతో వెలసి దర్శనమిస్తున్నారు.ఈ ఆలయం పట్టణ నడిబొడ్డులో ఉండటంతో ఇక్కడకు పట్టణ నలుమూలల నుంచి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. భక్తులు ప్రతి ఒక్కరు పాలను, పెరుగును అందిస్తున్నారు. వాటితో అభిషేకాలు నిర్వహిస్తున్నారు. ఇక ఇక్కడ స్వాములు నిర్వహిస్తున్న అలంకారాలు ఇట్టే ఆకట్టుకుంటున్నాయి.ఇక భక్తులు వచ్చిన వారికి దాన ధర్మాలు చేస్తున్నారు. ఇక్కడ వెలసిన వినాయకుడు మహిమాన్వితుడని చెబుతారు. ఉదయం సూర్యోదయం నుంచి రాత్రి 9గంటల వరకు ఈ ఆలయంలో విశేష పూజలు, అలంకారాలు నిర్వహిస్తున్నారు.కాగా ఆలయంలోని రంగుల గోపురం పక్కనే వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ముఖ్యంగా ఇక్కడి ఆలయాల్లో కణితలు వచ్చిన వారు స్వామికి బెల్లం ముద్దలను నైవేద్యంగా పెట్టి పట్టణ నడిబొడ్డులోని నారద పుష్కరణిలో వేస్తున్నారు. కొన్ని వారాలకు వారికి నయం అవుతుందనే నమ్మకం ఉంది.

# రేపటి నుంచి గోవిందరాజస్వామి ఆలయంలో ఆండాళ్ తిరువడిపురం ఉత్సవం



**తిరుమల,జులై 11ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని తిరుపతిలో ఉన్న గోవిందరాజస్వామి ఆలయంలో 13వతేదీ గురువారం నుండి 22వతేదీ శనివారం వరకు తొమ్మిదిరోజులపాటు ఆండాళ్ అమ్మవారి తిరువడిపురం ఉత్సవం ఘనంగా జరగనుంది. ఉత్సవ రోజుల్లో ఉదయం ఆండాళ్ అమ్మవారికి తిరుమంజనం, సాయంత్రం ఆస్థానం నిర్వహిస్తారు. జులై 22న ఆండాళ్‌అమ్మవారి సాత్తుమొర సందర్భంగా ఉదయం 9.30గంటల నుండి 10.30 గంటల వరకు గోవిందరాజస్వామి ,ఆండాళ్ అమ్మవారి ఉత్సవర్లకు స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. సాయంత్రం 4గంటల నుండి రాత్రి 8గంటల వరకు గోవిందరాజస్వామి, ఆండాళ్ అమ్మవారిని అలిపిరికి ఊరేగింపుగా తీసుకెళ్లి అక్కడ ఆస్థానం నిర్వహిస్తారు. ప్రత్యేక పూజలు అనంతరం అలిపిరి నుండి రామనగర్ క్వార్టర్స్‌లోని గీతా మందిరం, ఆర్ఎస్ మాఢవీధిలోని విఖనసాచార్యుల ఆలయం, చిన్నజీయర్‌స్వామి మఠం మీదుగా ఊరేగుతూ తిరిగి ఆలయానికి చేరుకుంటుంది.

# నేటి నుండి తిరుపతిలో కోదండరామస్వామి పవిత్రోత్సవాలు



**తిరుమల, జులై 11ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతిలోని కోదండరామస్వామి ఆలయంలో ఈనెల12వతేదీ నుండి పవిత్రోత్సవాలు ప్రారంభమవుతున్నాయి. ఈపవిత్రోత్సవాల బుక్‌లెట్‌ను టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఆవిష్కరించారు. కోదండరామస్వామి పవిత్రోత్సవాల్లో భాగంగా12వతేదీ బుధవారం సాయంత్రం అంకురార్పణ జరుగుతుంది. 13వతేదీ గురువారం ఉదయం యాగశాలలో పవిత్ర ప్రతిష్ట, శయనాధివాసం నిర్వహిస్తారు. 14వతేదీ ఉదయం పవిత్ర సమర్పణ, యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. 15వతేదీ చివరగా యాగశాలలో వైదిక కార్యక్రమాలు, పూర్ణాహుతితో పవిత్రోత్సవాలు పరిసమాప్తమవుతాయి. ప్రతిరోజూ ఉదయం ఉత్సవర్లకు స్నపనతిరుమంజనం, సాయంత్రం తిరువీధి ఉత్సవం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ నాగరత్న, ఆలయ ఇన్‌స్పెక్టర్ చలపతి పాల్గొన్నారు.

# నారాలోకేష్ సంకల్పం నెరవేరుతుంది

## తిరుపతిలో టిడిపి నేతల సంబరాలు



**తిరుపతి,జులై 11ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వైఎస్సార్సీ అరాచకపాలనతో విసిగిపోయిన ప్రజలను పలకరించి,వారి సమస్యలు, కష్టాలు నేరుగా తెలుసుకునేందుకు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి,యువనేత నారాలోకేష్ యువగళం పాదయాత్ర 2వేల కిలోమీటర్లు విజయవంతం కావడంతో తిరుపతిలో తెలుగుదేశంపార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. మంగళవారం ఉదయం తిరుపతి ఇన్‌ఛార్జి ఎం.సుగుణమ్మ, పార్టీ పరిశీలకుడు సురేంద్రకుమార్, పార్లమెంట్ ఇన్‌ఛార్జి నరసింహయాదవ్, రాష్ట్రకమిటీ నాయకులు ఆర్‌సి మునికృష్ణ, వి.పుష్పావతియాదవ్, సూరాసుధాకం రెడ్డి, బుల్లెట్‌రమణ; విజయలక్ష్మి, శ్రీధర్‌వర్మ, ఊకా విజయకుమార్, దంపూరి భాస్కర్‌యాదవ్, కంకణాల రజినీకాంత్‌నాయుడు, ఆర్‌పి శ్రీనివాసులు తదితరులు నగరంలో ఎన్టీఆర్ కూడలి నుంచి నాలుక్కాళ్లమండపం వరకు ప్రదర్శన చేశారు. లోకేష్ పాదయాత్ర చేపడిత వైఎస్సార్సీ జగన్ ప్రభుత్వం అడుగడుగునా అడ్డంకులు సృష్టించినా పట్టుదలతో లోకేష్ అధిగమించి ప్రజల కష్టాలు తెలుసుకున్నారన్నారు. 2వేలకిలోమీటర్లు పూర్తిచేసుకున్న సందర్భంగా తెలుగుదేశం సంకల్పం, ప్రజల సమస్యలు తెలుసుకోవడంలో నారాలోకేష్ విజయం సాధించడంపై నాయకులు ప్రత్యేకంగా వివరించారు. యువనేత లోకేశ్ ఎంతో పట్టుదలతో, సంకల్పంతో ఈ యాత్ర చేపట్టారని తెలిపారు. 2024 ఎన్నికల్లో ప్రజలు తెలుగుదేశంకు పట్టం గడతారని విశ్వాసం వ్యక్తం చేశారు.

వార్త

గుర్తుంచుకొని బాధపడే కంటే మరచిపోవడమే మేలు.

-లెటీషియా ల్యాండన్

# మాటల్లోనే మహిళా రక్షణ!


మహిళా రక్షణ కోసం చట్టాల మీద చట్టాలు చేస్తున్నారు. అందుకు అనుగుణంగా నేరస్తులపై కేసులు పెడుతున్నారు. జైళ్లకు పంపుతున్నారు.అయినా అవేమీ ఆగడంలేదు. అంతకంతకు పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే విషయం.మానవీయ సంబంధాలకు తిలోదకాలిస్తున్నారు. నైతిక విలువలను పట్టించుకోవడం లేదు. అగ్నిసాక్షిగా పెళ్లాడిన భర్తే కాలయముడిగా మారి కర్కశంగా హత్యలు చేస్తున్నారు. సొంత కూతురిపైనే అత్యాచారానికి ప్రయత్నించి మట్టుపెట్టాడు మరొక కామాంధుడు.ఇక ప్రేమించలేదని, అన్నెంపున్నెంఎరుగని అమాయక యువతులను దారుణంగా చంపిన సంఘటనలు కోకొల్లలు. దాదాపు అన్ని సంఘటనల్లోనూ పోలీసులు నిందితులను ఒకటి, రెండు రోజుల వ్యవధిలోనే పట్టుకుంటున్నారు. కటకటల వెనక్కి పంపుతున్నారు. అయినా మార్పురావడం లేదు. పోలీసులన్నా, చట్టాలన్నా జంకుగొంకులేకుండాపోయింది. మొన్న విశాఖపట్నంలో ఒక మైనర్ బాలికను అదే పాఠశాలలో ప్యూన్‌గా పనిచేస్తున్న ఒక కిరాతకుడు లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. ఆ బాలిక నగ్నంగా ఉన్న ఫొటోలు తీసి బ్లాక్‌మెయిల్ చేసి అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపణలువచ్చాయి. ఆ వ్యక్తితోపాటు మరి కొందరు కూడా ఈనేరంలో పాలుపంచుకున్నట్లు అభియోగాలు వెలువడ్డాయి. పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకొని అమాయకురాలైన ఆ బాలికను చికిత్స కోసం ఆస్పత్రికి పంపించారు. ఇటీవల వివిధ కేసుల్లో నేరస్తుడు అయిన ఒక యువకుడు శిక్ష అనుభవించి బయటకు వచ్చి మరుసటి రోజే ముక్కుపచ్చలారని ఒక బాలికపై అత్యాచారం చేశాడు. గతంలో చెన్నైలో ప్రేమించలేదని ఒక యువతిని అందరు చూస్తుండగా రైల్వేస్టేషన్‌లో కామాంధుడు పొడిచి దారుణంగా హత్యచేశాడు. మొన్న బెంగళూరులో శ్రీకాకుళానికి చెందిన ఒక ఉద్యోగిని ప్రేమ తిరస్కరించినందుకు పట్టపగలు నడిబజారులో పొడిచి చంపాడు. ఉన్మాదిలాగా మారి ఇష్టానుసారంగా కత్తితో ఎక్కడపడితే అక్కడ పొడవడంతో రోడ్డుమీదపడి అర్తనాదాలు చేస్తూ ఆ యువతి కన్నుమూసింది. దేశవ్యాప్తంగా ఇలాంటి సంఘటనలు కోకొల్లలు జరుగుతున్నాయి. ఇక వేధింపులకు హద్దే లేకుండాపోతున్నది. జాతీయ నేరవిభాగం గణాంకాల ప్రకారం 2016-20 మధ్యకాలంలో మహిళలపై లక్షాఅరవైనాలుగువేల అత్యాచార కేసులు నమోదయ్యాయి. కానీ ఒక్క 2020లోనే ఇరవైఎనిమిదివేల నలభైఆరు కేసులు చోటుచేసుకున్నాయంటే ఏ స్థాయిలో పెరిగిపోతున్నాయో అర్థం చేసుకోవచ్చు.ఇందులో రెండువందల ఇరవైఆరుకుపైగా సామూహిక అత్యాచార కేసులు రికార్డు అయ్యాయి. రికార్డుకు రాని, వెలుగుచూడని కేసులు ఎన్నో ఉన్నాయి. భారత్‌లో 2020లో నాలుగు లక్షల ఇరవైమూడువేల మంది మహిళలు అదృశ్యమయ్యారు.ఇందులో దాదాపు ఎనభై వేల మంది బాలికలు ఉన్నారు. వారిలో చాలా మంది ఆచూకి లభించడం లేదు. వారు బతికి ఉన్నారో లేదో తెలియక కుటుంబ సభ్యులు పడుతున్న బాధలు వర్ణనాతీతం. నేరంజరిగిన తర్వాత రికార్డు సమయంలో నిందితులను పట్టుకోగలుగుతున్నారు కానీఅరికట్టేందుకుముందు జాగ్రత్త చర్యలు తీసుకోలేకపోతున్నారనే విమర్శలను కొట్టివేయలేం.నడిరోడ్డుపై మహిళలపై దాడులకు పాల్పడుతున్నా ప్రేక్షకుల్లాగాచూస్తూ వీడియోలుతీసి సామాజికమాధ్యమాల్లో పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారే తప్ప అడ్డుకునేందుకు ఎవరూ సాహసించకపోవడం దురదృష్టకరం. చదువుసంధ్యలు పెరిగేకొద్దీ ప్రవర్తనలో కూడామార్పు రావాలి. సభ్యత,సంస్కారం పెరగాలి. సాంకేతికంగా అభివృద్ధి చెంది విజ్ఞానం ఆర్జించేకొద్దీ మంచేదో, చెడేదో గ్రహించే విచక్షణాజ్ఞానం పెరగాలి. చాలాసంఘటనల్లో నేరస్తులు అంతోఇంతో చదువుకున్నవారే, విద్యావంతులే.కానీ దురదృష్టవశాత్తు అలాంటి విద్యావంతులే ఇలాంటి దారుణాలకు పాల్పడుతున్నారు.జరిగిన, జరుగుతున్న సంఘటనలు ఆవేదనేకాదు ఆందోళన కలిగిస్తున్నాయి. సభ్యసమాజం తలవంచుకునేలా చేస్తున్నాయి. సంఘటనలు జరిగినప్పుడల్లా ఖండించడం,పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని పాలకులు ప్రకటించడం సాధారణమైపోయింది. మొత్తంమీద ఈ విషసంస్కృతి పెరిగిపోతుందనే దానికి ఈసంఘటనలు అద్దంపడుతున్నాయి. మరొకపక్క మహిళలపై హింసకు చరమగీతం పాడాలన్న ముఖ్యఉద్దేశంతో ఎంతోకృషి జరుగుతున్నది.ఒక్క భారత్‌లోనేకాదు ప్రపంచవ్యాప్తంగా ఎన్నోదేశాలు చట్టాలు చేస్తున్నాయి.ఎన్నెన్నో పథకాలు ప్రవేశపెడుతున్నాయి.అయినా అవి సరిపోవడంలేదు. ఇప్పటికీ మనచుట్టూ సమాజంలో కోట్లాది మంది మహిళలు పలురకాల హింసలకు గురవుతున్నారు. ప్రపంచంలోని అన్ని దేశాల్లో స్త్రీ,పురుషుల మధ్య అసమానతలు లెక్కగడితే స్త్రీని దేవతలా కొలిచే సంప్రదాయం మన భారతావనిలోనే ఉంది.కానీ మహిళలపై జరుగుతున్న హింసలో కూడా భారత్ అగ్రస్థానంలో ఉండడం దురదృష్టకరం.ఏదిఏమైనా మహిళా రక్షణమాటల్లో కాకుండా చేతల్లో చూపాలి. ఈ భారం పాలకులపైనే వేయకుండా స్వచ్ఛంద సంస్థలు ముందుకురావాలి. సమాజం కూడా ఆలోచించాలి.అన్నింటికంటే ముందు పోలీసులు ఈ కేసుల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని తిరుగులేని సాక్ష్యాలుసేకరించి నేరస్తులు ఏ పరిస్థితుల్లోనూ తప్పించుకోకుండా కోర్టుల ముందు రుజువు చేసి శిక్షలు వేయించాలి. అవసరమైతే చట్టాలకు మరింత పదును పెట్టాలి. దీనికితోడు ఇలాంటి కేసుల్లో రాజకీయ జోక్యాన్ని తగ్గించాలి. అప్పుడే నేరస్తుల్లో చట్టమన్నా, పోలీసులన్నా భయభక్తులు ఏర్పడతాయి. రాజకీయాలకు అతీతంగా అందరూ ఆలోచించాల్సిన సమయమిది.

ప్రతి మతం చెబుతుంది. తన మీద తనకు నమ్మకం లేనివాడే నాస్తికుడు అని.



స్వామి వివేకానంద

దూరంగా ఉన్నా ఎప్పుడూ మనసులో ఉండేవారు నిజంగా దగ్గరగా ఉన్నట్లే. దగ్గరగా ఉన్నా ఎప్పుడూ మనసులో లేనివారు దూరంగా ఉన్నట్లే.



చాణక్యుడు

# రహదారి భద్రతపై అధ్యయనం అవసరం

ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తూ వాహనాలను నడిపేవారిపై పరస్పర సమన్వయంతో రవాణాశాఖ, పోలీసు శాఖలు కఠిన చర్యలు తీసుకోవాల్సిందే. ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోతున్నవారిలో సింహభాగం ఉత్పత్తిశక్తిగా కొనసాగుతున్న యువతే ఉంటున్నందున తల్లిదండ్రులు తమపిల్లలు కౌమార దశకు చేరుకునే క్రమంలో మిగతాజీవన నైపుణ్యాలతోపాటు భద్రతతో కూడిన రహదారి ప్రయాణాలకు సంబంధించిన నైపుణ్యాలను కలగలిపి అందించాలి.ప్రభుత్వాలు సైతం రోడ్‌సేఫ్టీ నియమాలను పాఠ్యప్రణాళికలో చేర్చి విద్యార్థులకు బోధించాలి.



డాక్టర్ నీలం సంపత్

దేశంలో మినిస్ట్రీ ఆఫ్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ అండ్ హైవేస్ గతేడాదికి సంబంధించిన రోడ్డు ప్రమాదాల నివేదిక తాలూకు గణాంకాల ప్రకారం సరైన కూడళ్లు లేని మూలంగా మెట్రోనగరాల్లో జరుగుతున్నరోడ్డు ప్రమాదాలలో దేశంలో మన రాష్ట్ర రాజధాని హైదరాబాదే నెంబర్ వన్. అదే విధంగా ట్రాఫిక్ నియంత్రణలేని కూడళ్లలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలోసైతం దానిదే ద్వితీయ స్థానం. మద్యం మత్తులో వాహనాలు నడపడంతోపాటు వాహనాలు అదుపుతప్పడం ద్వారా జరుగుతున్న ప్రమాదాలలో మూడోస్థానం. బ్లాక్‌స్పాట్స్‌ల మూలంగా, బోల్తా పడడం ద్వారా, టీ జంక్షన్ల వద్ద జరుగుతున్న ప్రమాదాలలో నాలుగోస్థానం. ఎదురెదురుగా ఢీకొట్టడం ద్వారా జరుగుతున్న ప్రమాదాలలో ఐదోస్థానం. కాగా మితిమీరిన వేగంతో నడుపుతున్న మోటారు కార్లు,లారీలు, ఇతర వాహనాలతోపాటు హెల్మెట్ లేకుండా నడుపుతున్న ద్విచక్ర వాహనాల ప్రమాదాలలో ఆరో స్థానం. రోడ్లపై ప్రమాదకరమైన గుంతలతోపాటు లైసెన్సులు లేకుండానే వాహనాలు నడుపుతున్నవారి మూలంగా సంభవిస్తున్న రోడ్డు ప్రమాదాలలో ఎనిమిదో స్థానం. అదే విధంగా రాష్ట్రంలో విస్తరించి ఉన్న జాతీయరహదారులపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలోనూ ఎనిమిదో స్థానంతో మన రాష్ట్రం అన్ని రకాలరోడ్డు ప్రమాదాల్లో దేశంలోనే తానే తొలి పది స్థానాలలో కొనసాగుతున్న అప్రతిష్టను మూటగట్టుకోవడం దురదృష్టకరం. దేశ సరిహద్దుల్లో యుద్ధభూమిలో సిపాయిల కన్నా రహదారులపై ప్రయాణించే వ్యక్తులే ఎక్కువ ప్రమాదాల బారినపడి మృత్యువాతపడుతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది.ఏతావాతా అన్ని ఘోర రోడ్డు ప్రమాదాలకు కారణం మానవ తప్పిదాలే. అందులో మరీ ముఖ్యంగా అతివేగంతో వాహనాలను నడపడంతోపాటు మద్యంమత్తులో వాహనాలు నడపడం, ఏకాగ్రతను కోల్పోవడం, దృష్టిమరలడం, అలసిపోయి నిద్రలోకి జారుకోవడం, నిర్లక్ష్యంగా వాహనాలను నడపడంతోపాటు రహదారుల నిర్మాణ,నిర్వహణలోపాలే కాకుండా డ్రైవర్లు, ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించడాలే ప్రధాన కారణాలుగా రుజువవుతున్నాయి. నిన్నటికినిన్న హైదరాబాద్ మహానగరంలో లైసెన్స్‌లేని ఓ యువకుడు అపరిమిత వేగంతో నడిపిన కారు మూలాన ఉదయం వాకింగ్ చేస్తున్న తల్లీకూతుళ్ల మరణంతోపాటు బైక్ అత్యంత వేగంతో ఢీకొట్టిన ఫలితంగా పాఠశాలకు వెళ్తున్న బాలిక మరణం.రహదారిపై తన స్కూటీపై తన మానాన తాను వెళ్తున్న జిహెచ్‌ఎంసి ఉద్యోగిని అతి వేగంగా వచ్చిన ఓ బిఎండబ్ల్యూ కారు ఢీకొట్టి ప్రాణాలు తీసిన ఉదంతాలేకాదు, హైదరాబాద్ మహానగరంలో ఫ్లైఓవర్లపై నుండి కిందపడడం ద్వారానే కాకుండా జనసమ్మర్దం అధికంగా ఉన్న రద్దీప్రాంతాలలో కూడళ్లలో జంక్షన్లలోనే కాదు జాతీయ రహదారులపై కంటైనర్లు,లారీలలాంటి భారీ వాహనాలు పదుల సంఖ్యలో అమాయకులైన పాదచారులు, ప్రయాణికుల ప్రాణాలను తీస్తున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. మొన్న వేకువ జామున నాలుగు గంటలకు పొరుగు రాష్ట్రంలో కడప శివారు ప్రాంతంలో వాహనాలను తనిఖీ చేస్తున్న మోటార్ వెహికల్ ఇన్స్‌స్పెక్టర్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ల అధికారిక వాహనాన్ని అతివేగంగా వచ్చిన లారీ ఢీకొట్టిన ఫలితంగా విధినిర్వహణలో సదరు అధికారులు మరణించడంగుండెల్ని పిండేస్తోంది. ఆదిలాబాద్‌లో గుర్తుతెలియని వాహనం ఢీకొని ఆటోలో ప్రయాణిస్తున్న నలుగురు ప్రయాణికుల హతాస్మరణం. అత్యంత సురక్షిత ప్రయాణానికి హామీని కలిగించే ఓల్వో బస్సులు సైతం డివైడర్లను ఢీకొట్టి పదులసంఖ్యలో ప్రయాణికులను అగ్నికీలలకు ఆహుతి చేస్తున్నాయి. పత్రికలు, ప్రసార సాధనాలలో రోడ్డుప్రమాదాలకు సంబంధించిన వార్తలే పతాకశీర్షికలుగా కనపడుతున్న వైనం బాధాకరం. మిగతా అన్ని మౌలికాంశాలను గాలికొదిలి కేవలం ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడే



వారిపై భారీ జరిమానాలు విధించడం లాంటి చర్యలు తీసుకుంటే చాలు రోడ్డు ప్రమాదాల నివారణ దానంతటఅదే జరిగిపోతుందనే భ్రమతో ప్రభుత్వాలు పనిచేస్తున్న వైనంవిస్తుగొలుపుతోంది.నిజానికి రహదారులపై తిరుగుతున్న వాహనాలలో ట్రాఫిక్ ఎన్ఫోర్స్‌మెంట్ సిబ్బంది కొరత మూలాన వారి వలలో చిక్కుకునే వారి శాతం సింగిల్ డిజిట్ దాటడం లేదు.మరోవైపు ట్రాఫిక్ విధులను నిర్వర్తిస్తున్న పోలీసుల్లో అధికశాతం మంది సదరు డ్యూటీని పనిష్మెంట్‌గా భావించే క్రమంలో చిత్తశుద్ధితో పనిచేయలేకపోతున్నారే మోననే భావన కూడా వ్యాప్తిలోఉంది. ఫలితంగా రోడ్డుపై తిరగాడుతున్న వాహన చోదకులలో ట్రాఫిక్ వలలో చిక్కుతున్న వారు కేవలం తొమ్మిది శాతం మందే అని సర్కారు లెక్కలే స్పష్టంగా చెబుతున్నాయి. వారిపై జరిమానాల కొరడా విధిస్తే మిగతా 91 శాతం మంది వాహన చోదకుల ప్రవర్తన ఎలామారుతుందో బోధపడడం లేదు. ఇకపోతే బ్లాక్‌స్పాట్లను గుర్తించి హెచ్చరికలు చేయడం కాదు. వాటిని తొలగించడం ద్వారా ప్రమాదాలకు ఆస్కారమే లేని రహదారులను నిర్మించాలి. రహదారులపై అనునిత్యం తిరుగాడే వాహనాల ఫిట్‌నెస్‌పై ఫోకస్‌పెట్టాలి. డ్రైవర్లుగా లైసెన్స్‌లను పొందగోరే అర్హులైన వ్యక్తుల నైపుణ్యాలను శాస్త్రీయంగా పరీక్షించి లైసెన్సులను జారీచేయాలి.కాలానుగుణంగా వాహనాల తయారీలో వస్తున్న మార్పులకనుగుణంగా డ్రైవింగ్ కళాశాలల్లో నిపుణులచేత డ్రైవర్ల సామర్థ్యాన్ని అప్‌గ్రేడ్ చేసే శిక్షణాతరగతులు నిర్వహించాలి. ఇబ్బడిముబ్బడిగా రోడ్లపై తిరుగుతున్న వివిధరకాల వాహనాలకు,వాటి డ్రైవర్లకు సేఫ్ డ్రైవింగ్ స్కిల్స్‌ని నేర్పే ట్రాఫిక్ పాలసీని రూపొందించి అమలుపరచాలి. కాలానుగుణంగా మోటార్ వాహనాల నిర్మాణంలో అవి కలిగివుండే ఫీచర్లలో వస్తున్న మార్పులతోపాటు వాటినిఉపయోగిస్తున్న వినియోగదారుల డ్రైవింగ్ నైపుణ్యాలను ఎప్పటికప్పుడు అప్‌గ్రేడ్ చేస్తూ,సదరు వాహన అవసరాలకు సరిపడే రహదారుల నిర్మాణంతోపాటు లైసెన్సింగ్ విధానాన్ని రూపొందించి అమలుచేసే క్రమంలో మోర్త్‌చేసుకున్న కృషి అభినందనీయమే. అయితే 68 లక్షల కిలోమీటర్ల రోడ్ల విస్తీర్ణతతో కొనసాగుతున్న అమెరికా తర్వాత 63.7లక్షల కిలోమీటర్ల రోడ్డు విస్తీర్ణతతో ప్రపం చంలో రెండవస్థానానికి చేరుకున్న మనదేశంలో 140కోట్లపైచిలుకు ప్రజలు రోడ్డు యూజర్లుగా మారి సదరు రహదారులపై ట్రాఫిక్ నియమాలను గౌరవిస్తూ తమ ప్రయాణాన్ని కొనసాగించాలి. రెండేళ్ల క్రితం మోర్త్ మార్గదర్శకాలననుసరించి ప్రభుత్వం పారిశ్రామిక రంగం, అకాడెమియా పరిపూర్ణ భాగస్వామ్యంతో కృత్రిమ మేధస్సు ఆధారంగా డేటా ఎనలటిక్స్ తోడ్పాటుతో 2025వ సంవత్సరం వరకు 50శాతం రోడ్డుప్రమాదాలను నివారించే లక్ష్యంతో మహారాష్ట్రలో ప్రారంభమైన ఐరాస్టే ప్రాజెక్టు అమలు ఊసేతీయడంలేదు.ప్రపంచబ్యాంకు ప్రాయోజిత ఐరాడ్ పథకం అమలు ద్వారా ప్రమాదాల డేటాబేస్ తయారీ అందనిద్రాక్షగా మారుతోంది.రాజస్థాన్,ఢిల్లీ లాంటి ఇతర రాష్ట్రాలలో అమలుపరుస్తున్నా మన రాష్ట్రం దానిని కాగితాలకే పరిమితం చేయడం గమనార్హం.మోర్త్ తన రహదారిభద్రత కేలండర్‌లో భాగంగా ప్రతియేడాది దేశంలో జనవరినెలలో రహదారి భద్రత వారోత్సవాలను నిర్వహిస్తున్న వైనం ఓ సాంప్రదాయంగా కొనసాగుతోంది.అయితే సర్కారువారు యేటా తయారుచేసే నేరాల గణాంకాల ప్రకారం జనవరి మాసంలోనే అధికశాతం రహదారి ప్రమాదాలు జరుగుతుండడాన్ని పరిశీలించినప్పుడు డిసెంబర్ ఆఖరి వారంలో ప్రారంభమయ్యే క్రిస్మస్ పండగతోపాటు న్యూ ఇయర్ వేడుకలే అధికరోడ్డు ప్రమాదాలకు కారణమవు తున్నందున జాతీయరహదారి భద్రతా ఉత్సవాలను నవంబర్‌లేదా డిసెంబర్ మాసాలలో జరిపితే సదరుఉత్సవాల అవగాహనతో రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గింవచ్చనే రవాణా రంగనిపుణుల అభిప్రాయాన్ని పరిగణనంలోకి తీసుకోవాల్సిందే. ఐక్య రాజ్యసమితి నిర్ధేశాలననుసరించి ప్రపంచబ్యాంకు ప్రాయోజిత పథకాల అమలు కోసం వందలకోట్ల రూపాయల నిధులను రహదారి ప్రమాదాల నివారణ కోసం ఖర్చుచేస్తున్నప్పటికీ ఘోర రోడ్డుప్రమాదాలను అరికట్టలేకపోతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. ఆధునిక మానవుల జీవనంలో అనివార్యమైన భాగంగా మారిన రహదారి ప్రయాణాన్ని పూర్తి భద్రతతో కొనసాగించడానికి అవసరమైన ట్రాన్స్‌పోర్ట్ పాలసీని రూపొందించడంతోపాటు దానిని అమలు పరచడానికి అవసరమైన స్థాయిలోయమ్.వి.ఐ, ఎ.యమ్.వి.ఐల నియామకాలను సత్వరమే పూర్తిచేయాలి. ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తూ వాహనాలను నడిపేవారిపై పరస్పర సమన్వయంతో రవాణాశాఖ, పోలీసు శాఖలు కఠిన చర్యలు తీసుకోవాల్సిందే. ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోతున్నవారిలో సింహభాగం ఉత్పత్తిశక్తిగా కొనసాగుతున్న యువతే ఉంటున్నందున తల్లిదండ్రులు తమపిల్లలుకౌమార దశకుచేరుకునేక్రమంలో మిగతాజీవన నైపుణ్యాలతోపాటు భద్రతతో కూడిన రహదారి ప్రయాణాలకు సంబంధించిన నైపుణ్యాలను కలగలిపి అందించాలి.ప్రభుత్వాలు సైతం రోడ్‌సేఫ్టీ నియమాలను పాఠ్యప్రణాళికలో చేర్చి విద్యార్థులకు బోధించాలి. ●

# పాఠశాల విద్యకు పట్టం కట్టేదెప్పుడు!

మధుపాళీ

ప్రపంచదేశాల్లో అతిపెద్ద విద్యావ్యవస్థగా పేరొందిన సువిశాల భారతంలో 14.9 లక్షల పాఠశాలలు, 95 లక్షల ఉపాధ్యాయులు, 26.5 కోట్ల విద్యార్థినీవిద్యార్థులు ఉన్నారని తెలుస్తున్నది. 2021-22 విద్యాసంవత్సరానికి సంబంధించిన తాజా నివేదిక ఆధారంగా వివిధ రాష్ట్రాల/ కేంద్రపాలిత ప్రాంతాల 'పెర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్, పిజిఐ'లను నిర్ణయించి పలు ఆసక్తికరమైన విశ్లేషణలను బహిర్గతపరచింది. పాఠశాల విద్యపట్ల స్పష్టమైన శాస్త్రీయ అధ్యయనానికి ఆధారంగా ఇండికేటర్లతోపాటు వాటి వెయిటేజీ పాయింట్లుగా బోధన ఫలితాలు (లెర్నింగ్ అవుట్‌కమ్స్, వెయిటేజ్ 240 పాయింట్లు) అందుబాటు (ఆక్సెస్, వెయిటేజ్ 80పాయింట్లు), మౌలిక వనరులు/ ఇతర వసతులు/ (ఇన్‌ఫ్రాస్టక్చర్ అండ్ ఫెసిలిటీస్, వెయిటేజ్ 190 పాయింట్లు) సమాన అవకాశాలు (ఈక్విటీ వెయిటేజ్ 260 పాయింట్లు)పాలన పద్ధతులు(గవర్నెన్స్ ప్రాక్టీస్, వెయిటేజ్ 130 పాయింట్లు),ఉపాధ్యాయ విద్య, శిక్షణ (టీచర్ ఎడ్యుకేషన్ అండ్ ట్రేనింగ్, వెయిటేజ్ 100 పాయింట్లు) అనబడే ముఖ్య అంశాలను తీసుకొని నివేదిక విడుదల చేశారు. వివిధ రాష్ట్రాలకు లభించిన పాయింట్లు ఆధారంగా వివిధ రాష్ట్రాలు యూటీలను దక్ష్, ఉత్కర్ష్, అతి ఉత్తమ్, ఉత్తమ్, ప్రచేష్ట, అకాన్ష్ గ్రూపులుగా వర్గీకరించారు. పిజిఐ 2.0 ఆధారంగా లభించిన పాయింట్లను బట్టి 940పైగా అత్యున్నత పాయింట్లు పొందిన రాష్ట్రాలు/యూటీలకు 'దక్ష్'గ్రేడ్‌ను కనిష్టంగా 460 పాయింట్లు లోపు పొందితే అకాన్షీ-3 గ్రేడ్‌ను ఇవ్వడానికి నిర్ణయించారు. అత్యున్నత 'దక్ష్' ఉత్కర్ష్, అతి ఉత్తమ్, ఉత్తమ్ గ్రేడ్‌లను ఏ ఒక్క రాష్ట్రంకూడా పొందలేకపోవడం విచారంగా ఉన్నది. తెలుగు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ 543.8 పాయింట్లతో ప్రచేష్ట-3 గ్రేడ్‌ను 479.9 పాయింట్లతో తెలంగాణ అకాన్షీ-1, గ్రేడ్‌ను పొంది జాబితా దిగువన చోటును పొందడం మనకు విచారకరంగా ఉన్నది. లెర్నింగ్ అవుట్‌కమ్స్‌లో ఎపికి 47.80,తెలంగాణకు 36.60 పాయింట్లు, విద్యాలయ అందుబాటు(ఆక్సెస్)లో ఎపికి 61.30,తెలంగాణకు 53.70 పాయింట్లు, మౌలిక వసతుల్లో ఎపికి 83.97, తెలంగాణకు 56.19 పాయింట్లు, సమాన అవకాశాల కల్పనలో ఎపికి 222.95, తెలంగాణకు 219.54 పాయింట్లు, ప్రభుత్వ పాలనలో ఎపికి 67.48, తెలంగాణకు 5330 పాయింట్లు, టీచర్ ఎడ్యుకేషన్ శిక్షణలో ఎపికి 60.29పాయింట్లు, తెలంగాణకు 60.58 పాయింట్లు లభించాయని నివేదికస్పష్టం చేసింది.ఉచిత పాఠశాల విద్యను అందరికీ అందుబాటులో ఉంచడం, డ్రాప్ అవుట్లను తగ్గించడం, నమోదులు పెంచడం,ఉన్నత విద్యవైపు పయనించేలా చర్యలు తీసుకోవడం నిరంతరం జరగాలి. పాఠశాల పరిసరాల పరిశుభ్ర వాతావరణం, సురక్షిత తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సరఫరా,ఆటస్థలం,కంప్యూటర్ ఉపకరణాలు,ఇంటర్నెట్ గ్రంథాలయం, పాఠ్యపుస్తకాలు,యూనిఫామ్స్, వినోద వనరులు లాంటివి కల్పించడం అరుదుగా కనిపిస్తున్నది. సమాజంలోని అన్ని వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను కల్పించడం, ఉన్నత విద్య నమోదును పెంచడం నిరంతరం జరగాలి. విద్యార్థులు హాజరు,అర్హత కలిగిన ఉపాధ్యాయుల నియామకాలు, ఉపాధ్యాయ ఖాళీలనుపూరించడం లాంటిచర్యలు చేపట్టాలి. సమయానుకూలంగా ఆధునిక శాస్త్ర సాంకేతిక అంశాల్లో తరచుగా ఉపాధ్యాయులకు సరైన శిక్షణలు ఇవ్వడంతోపాటు దేశవ్యాప్తంగా నాణ్యమైన ఉపాధ్యాయ విద్యను అందుబాటులో ఉంచడం తప్పనిసరి అని తెలుగురాష్ట్రాల ప్రభుత్వాలు గమనించి రానున్న రోజుల్లో పాఠశాల విద్యను దేశంలోనే అత్యున్నత దశకు చేర్చాలి. ●

# ప్రజావాక్కు



## పాడి రైతులకు మొండిచెయ్యి!

**అమూల్‌తో** రాష్ట్ర పాడి రైతులకు వేల కోట్ల రూపాయల లబ్ధి చేకూరుతుందని ముఖ్యమంత్రి చెబుతున్న మాటల్లో నిజం లేదు. గత నాలుగు సంవత్సరాలుగా అమూల్‌ని ప్రమోట్ చేయడం కోసం ప్రజాధనం వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చుపెట్టింది. అయినా పాడి రైతులకు ఒరిగింది ఏమీ లేదు. తాము అధికారంలోకి వస్తే సహకార పాల డైరీలకు పాలు పోస్తే ప్రతి లీటరు పాలకు నాలుగు రూపాయలు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందన్న హామీని తుంగలో తొక్కి కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారు. పశువుల బీమా అతీగతీ లేదు. పశువైద్యుల నియామకాల్లేవు.ప్రజల్లో ప్రతివర్గాన్ని మభ్యపెట్టి ఓట్లు దండుకున్నారు. అందరినీ మోసగించారు. పాలకులకు రానున్న ఎన్నికల్లో భంగపాటు తప్పదు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## రేషన్ కార్డులు అందివ్వాలి

**సంక్షేమ** పథకాలకోసం విధించిన నిబంధనల వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వేలాది మంది పేద, కింది, మధ్యతరగతి ప్రజలు అర్హులుకాకుండాపోతున్నారు. దీంతో వార్డుగా, గ్రామసచివాలయాలు, ప్రజాప్రతినిధులు చుట్టూ సంవత్సరాలు తరబడి తిరిగినా ప్రయోజనం లేకుండాపోతుంది. రేషన్‌కార్డు లేకపోవడంతో ఉచితంగా ఇచ్చేరేషను బియ్యం,పింఛను, ఆరోగ్యశ్రీ లాంటి ముఖ్యమైన సంక్షేమపథకాలకు కూడా కొంతమంది సామాన్యులు దూరంగాఉంటున్నారు.జగనన్నకు చెబుదాం, జగనన్న సురక్షలాంటివి కార్యక్రమాలు చేసినాఅర్హులు అందరికీ సంక్షేమ పథకాలు అందడంలేదు. రేషన్‌కార్డులు లేక సంక్షేమ పథకాలు అందక సామాన్యులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. వి.ఆర్.వో లాంటి వారితో సోషల్ ఆడిట్ ద్వారా ఆర్థిక పరిస్థితి నిర్ధారించి అర్హులైన అందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి.

-బి.బి.రామకృష్ణరావు, కాకినాడజిల్లా

## చేపల చెరువుల నిర్మాణం

**తెలంగాణ** రాష్ట్రంలోకూడా చేపలచెరువు నిర్మాణం కోసం రైతులకు తగిన సౌకర్యాలు కల్పించాలి. రైతుల పంట పొలాల్లో నీటి వసతి ఉన్న రైతులకు చేపల పెంపకం తగిన శిక్షణ ఇచ్చి బ్యాంకుల ద్వారా రుణాలు ఇచ్చి స్వయం ఉపాధి మార్గంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపల పెంపకానికి చేపల చెరువులను నిర్మించాలి.తెలంగాణ రాష్ట్రంలోనిచెరువులలో ప్రభుత్వం చేప పిల్లల పెంపకం చేస్తుంది. చేపల మార్కెట్‌లో చేపలు ప్రజలకు అందుబాటులో ఉంటాయి..

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

## ధరలను అదుపు చేయాలి

**దేశవ్యాప్తంగా** నిత్యావసర వస్తువుల ధరలు వేగంగా పెరుగుతూ సామాన్యులకు భారం అవుతున్నాయి. ప్రస్తుతం టమోటా ధరకిలో 100రూపాయలు పైగానే ఉంది. ఇదే టమోటా రెండు నెలల క్రితం మార్కెట్‌లో కిలో ధర ఒకరూపాయి కూడా లేకపోవడంతో రైతులు పొలాల్లోనే వదిలేయడం బాధాకరం. కూరగాయలు,పప్పుధాన్యాలు, పాలు,ఇతర నిత్యావసరాలధరలు అన్నీ ఆకాశాన్నంటాయి. అందువల్ల సామాన్య, పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వాలు ఉద్యానవన పంటల సాగును ప్రోత్సహించడంతోపాటు ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలి. తక్షణ ఉపశమన చర్యలతోపాటు సమగ్ర ప్రణాళికలు దీర్ఘకాలికంగా అమలు చేయాలి.

-భావన నరేష్‌చంద్ర, వానపల్లి

## కాలదోషం పట్టిన దిశ చట్టం?

**రాష్ట్రంలో** మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, అఘాయిత్యాలు సమర్థవంతంగా అరికట్టడానికి 2019లో దిశచట్టాన్ని రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదించి కేంద్రానికి పంపించారు. ఆచట్టంలో అనేకలోపాలు కేంద్ర న్యాయశాఖగుర్తించి లోపాలు సరిచేసి బిల్లును మరోసారి పంపించామన్నారు. ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం దాదాపు నాలుగు సంవత్సరాలు గడిచినా ఆ బిల్లు చట్టంగా తీసుకురావడానికి ఎటువంటి ప్రయత్నం చేయనట్లు అవగతం అవుతుంది.మహిళలపై అత్యాచారాలు తగ్గకపోగా రోజురోజుకు పెరుగుతున్నాయి. పరిస్థితి ఎక్కడ వరకు వచ్చిందంటే మహిళలపై అఘాయిత్యాలకు వేధింపులకు పోలీసులపైనే కేసులు నమోదు అవుతున్నాయి. పాలకుల మాటలు, ప్రగల్భాలు తప్పితే ఆచరణలో మహిళలకు రక్షణ కల్పించడంలో పూర్తిగా వైఫల్యం చెందారు అనిచెప్పడానికి దిశ చట్టం ఓ ఉదాహరణ.

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

## ఎమ్మెల్యేలదే తప్పా?


**ఈ అవినీతి** ఎమ్మెల్యే మాకు వద్దు అని పలు నియోజకవర్గాల్లో అధికార వైకాపా కార్యకర్తలు గగ్గోలు పెడుతూ తమ అసమ్మతి తెలియచేస్తున్నారు.నిజానికి ఈ ఎమ్మెల్యేలందరూ చాలా డబ్బు ఖర్చుపెట్టి ఎన్నికల్లో విజయం సాధించారు. ఖర్చుపెట్టిన దానికి నాలుగు రెట్లు సంపాదించడానికి అవకాశం కల్పిస్తామన్న హామీతోనేవారుబరిలోకిదిగారు.మరలఎన్నికల్లో గెలవాలంటే మరింత ఖర్చుపెట్టాలి? ఇళ్లస్థలాల నుంచి మట్టి, ఇసుక, కొండలు, గుట్టలు అన్నీ కబళిస్తున్నారు. ఇందుకు పాలకులదే బాధ్యత కాదా? ఈ దోపిడీలో అసలు ముద్దాయి ఎవరో కార్యకర్తలు గుర్తించాలి.

- గడ్డిపాటి శ్రీహరి, పోతునూరు

# సమస్యల సుడిగుండంలో 'వృద్ధభారత్'

నేదునూరి కనకయ్య

మానవ సమాజంలో అనుభవం 'జ్ఞానం' వారసత్వ సంపదను, సంస్కృతిని భవిష్యత్ తరాలకు అందించే సమూహమే వృద్ధులు. మనదేశంలో 60 యేళ్లు పైబడిన వారిని వృద్ధులు, సీనియర్ సిటిజన్‌లు అంటారు. మానవ జీవితంలో వృద్ధాప్యం అనివార్యమైన, తప్పించుకోలేని దశ. ఈ వాస్తవాన్ని విస్మరించి అనేక కుటుంబాలు, సమాజం వృద్ధులను భారంగా భావిస్తున్నారు. వృద్ధులపై వేధింపులు ప్రపంచవ్యాప్త సమస్య. అభివృద్ధి చెందిన, అభివృద్ధిచెందుతున్న దేశాల్లో వృద్ధులపై జరుగుతున్న పలురకాల హింసలు జటిల సామాజిక సమస్యగా పరిణమించిందని సామాజికవేత్తలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సామాజిక,ఆర్థిక,ఆరోగ్యం నిర్లక్ష్యం వృద్ధులకు శాపంగా పరిణమించింది.వృద్ధులకు ఆహారం, ఔషధాలు, భద్రత లేకపోవడం ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నం కావడం వల్లవృద్ధులు అనాథలుగా మారుతున్నారు. పౌష్టికాహారం పరిశుభ్రత, సహాయం, సకాలంలో వైద్య ఆరోగ్య చికిత్సలాంటి ప్రాథమిక అవసరాలు వారికి అందుబాటులో లేకపోవడం, వృద్ధులను బెదిరించడం, అరవటం, తిట్టడం, కొట్టడం మొన్నగు సమస్యలు ఎదుర్కొంటున్నారు. వృద్ధుల మీద జరుగుతున్న హింస నివారణకు చర్యలు సమావేశాలు నిర్వహించి వృద్ధుల సంక్షేమం పునరావాసం హక్కుల రక్షణకు ప్రభుత్వాలు విధానాలు రూపొందించాలి. ప్రభుత్వాలు బడ్జెట్ కేటాయింపులో సంపద పంపిణీలో వృద్ధుల అభివృద్ధిసంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలి. ఉచిత వైద్యసేవలు,రవాణా సౌకర్యాలు కల్పించాలి. ఐక్య రాజ్యసమితి అంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళిక పెద్దల దుర్వినియోగాన్ని మానవ హక్కుల సమస్యగా పేర్కొనడం గమనార్హం. 2030 నాటికి ప్రపంచ వృద్ధుల జనాభా 1.4 బిలియన్స్‌కు చేరుతుందని అంచనా వేయబడింది. జనాభాలో నాలుగు నుండి ఆరు శాతం వృద్ధులు ఏదోఒక రకమైన దుర్వినియోగానికి గురవుతున్నారని పలు సామాజిక ఆర్థిక ఆరోగ్య సర్వేలు వెల్లడిస్తున్నాయి. జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో వృద్ధుల జనాభా 1951-1991 సంవత్సరాలమధ్య 20 మిలియన్లు ఉండగా 1991-2001 సంవత్సరాల మధ్య 57 మిలియన్లకు పెరిగింది. 2050 నాటికి వృద్ధులసంఖ్య దాదాపు 324మిలియన్లకు పెరుగుతుందనిఅంచనా. ప్రపంచంలో అత్యధికసంఖ్యలో వృద్ధులు ఉన్న దేశంగా భారతదేశం 'వృద్ధాప్యదేశం' అనే గుర్తింపు పొందింది. 2001 గణాంకాల ప్రకారం 75శాతం మంది వృద్ధులు గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నారు.వృద్ధుల్లో 48.2 శాతం మహిళలు వీరిలో 55 శాతం మంది వితంతువులు మొత్తం 73 శాతం మంది వృద్ధులు నిరక్షరాస్యులు. శారీరక శ్రమపై ఆధారపడినవారు.రెక్కాడితే డొక్కాడని స్థితిలో జీవితాలను సాగదీస్తున్నారు. మూడింట ఒకవంతు మంది దారిద్ర్యరేఖ కింద జీవిస్తున్నారని నివేదికలో తేలింది. 66 శాతంమంది వృద్ధులు తగిన ఆహారం దుస్తులు నివాసం లేకుండా



దుర్భర పరిస్థితుల్లో జీవితాలు గడుపుతున్నారు. 90శాతం మంది ప్రైవేట్ అసంఘటిత రంగానికి చెందినవారు సాధారణ ఆదాయ వనరులులేవు. కనీస అవసరాలు తీర్చుకోలేని దుర్భర పరిస్థితుల్లో జీవితాలు గడుపుతున్నారు. భారతదేశంలో 60యేళ్ల వయసు పైబడిన వృద్ధులసంఖ్య దాదాపు 17కోట్లు వీరిలో 71శాతం గ్రామాల్లో 29శాతం. పట్టణాలలో నగరాలలో నివసిస్తున్నారు. దేశానికి స్వాతంత్ర్యం రాకముందు మనదేశంలో ప్రజల సగటు జీవితకాలం 32 సంవత్సరాలు. దేశంలో ఆధునిక వైద్య ఆరోగ్య సౌకర్యాలు ఆధునిక చికిత్సవిధానాలు అందుబాటులోకి వచ్చాయి. పౌష్టికాహారం ఆరోగ్యంపట్ల అవగాహనపెరిగింది. జీవన ప్రమాణాలు మెరుగుపడడంవల్ల నేడు ప్రజల సగటు జీవితకాలం 70ఏళ్లకు పెరిగింది. దేశంలో వృద్ధులు ద్వంద్వ వైద్యసమస్యలతో బాధపడుతున్నారు అనగా సంక్రమించే నాన్ కామ్యునికేబుల్ వ్యాధులతో బాధపడుతున్నారు. 70 శాతంకంటిచూపు సమస్య, 16శాతం వినికిడి సమస్య, 46శాతం గుండెజబ్బులు, 21 శాతం మధుమేహం, 12 శాతం నిద్రలేమి, ఒత్తిడి మానసిక సమస్యలతో బాధపడుతున్నారు.రోగనిరోధక శక్తి క్షీణత, సంబంధిత శారీరక మార్పులు అంటు వ్యాధులు, క్షయలాంటి వ్యాధులను వృద్ధులు ఎదుర్కొంటున్నారు. శ్వాసకోశ రుగ్మతల వల్ల 10 శాతం మరణాలకు కారణమవుతున్నారు. 81శాతం వృద్ధులు ఆధునిక సమాజంలో పెరుగుతున్న ఒత్తిడి మానసిక సమస్యలు ఎదుర్కొంటున్నారు.77శాతం మందిఅత్తగారు కోడళ్ల మధ్య విభేదాలు ఉన్నట్లు సర్వేలో తేలింది. ఒంటరిగా జీవిస్తున్న వృద్ధులు 9శాతం ఉన్నారు.హెల్ప్‌ఏజ్ ఇండియా చేసినసర్వే ప్రకారం 47శాతం వృద్ధులు తమ ఆర్థిక ఆరోగ్య అవసరాల కోసం తమ సంతానంమీద ఆధారపడి జీవిస్తున్నారు.37శాతం ప్రభుత్వం అందించే పెన్షన్ల మీద ఆధారపడి జీవితాలను నెట్టుకొస్తున్నారు. వృద్ధులో సగం మంది తీవ్రమానసిక ఒత్తిడితో జీవితాలను గడుపుతున్నారు. విదేశీ చదువు, విదేశీ కొలువుపై మోజుతో ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నం కావడంవల్ల దేశజనాభాలో 12 శాతంఉన్న వృద్ధుల్లో మహిళలు, పురుషులు వృద్ధాశ్రమాల్లో జీవిస్తున్నారు. వృద్ధుల సంరక్షణ కొరకు చట్టాలు,పలు పథకాలు రాజ్యాంగపరమైన హక్కులున్నాయి.రాజ్యాంగంలోని 41,46 ప్రకరణలు వృద్ధుల సౌకర్యం గురించి తెలియచేస్తున్నాయి. భారతీయ హిందూ వివాహ చట్టం 1956లోని 20వ సెక్షన్ వృద్ధుల తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత గురించి చెబుతుంది. సిపిసిలోని 125వ సెక్షన్ తల్లిదండ్రులు తమ సంతానంనుండి జీవనభృతి కోరవచ్చు. వృద్ధులు, తల్లిదండ్రుల నిర్వహణ సంక్షేమ చట్టం 2007 ప్రకారం వారసులు తమ సంతానం వృద్ధుల కనీస అవసరాలు తీర్చాలి. వృద్ధుల దుర్వినియోగం, వృద్ధులపై వేధింపులు జరిగినప్పుడు పోలీసులకు లేదా స్థానిక దుర్వినియోగం నిరోధక సంస్థకు నివేదించాలి. వృద్ధుల వేధింపులు నివారణకు కావలసిన సమాచారాన్ని అందించే నేషనల్ సెంటర్ ఆన్ లాఅండ్ ఎల్డర్స్‌రైట్స్ లాంటి పోర్టర్లు అందుబాటులో ఉన్నాయి.వృద్ధుల వేధింపులకు సంబంధించిన వార్తలు సమాచారాన్ని మీడియా, సోషల్ మీడియాలో ప్రచారం చేయాలి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వృద్ధులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి. తల్లిదండ్రులను పోషించని ప్రభుత్వ ఉద్యోగుల మీద ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ●

(రచయిత: అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం)

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# బంగారం స్మగ్లింగ్: ఎస్ఐ అరెస్టు

## ఆయన ఇంటి నుంచి బ్లాంక్ చెక్ స్వాధీనం



**సూరత్, జులై 11:** దాదాపు 25 కోట్ల విలువైన బంగారం స్వాధీనానికి సంబంధించి ఓ పోలీసు అధికారిని డిఆర్ఐ అధికారులు అరెస్టు చేసినట్లు మంగళవారం అధికారి ఒకరు చెప్పారు. సూరత్ అంతర్జాతీయ విమానాశ్రయంలో పేస్టు రూపంలో బంగారాన్ని స్వాధీనం చేసుకున్న విషయం విదితమే.సూరత్ విమానాశ్రయంలోని ఇమ్మిగ్రేషన్ కార్యాలయంలో విధులు నిర్వహించిన ఎస్ఐ పరాగ్‌దవే 48.2 కిలోల బంగారం ముద్ద ను స్మగ్లింగ్ చేయడానికి ప్రయత్నిస్తూ దొరికాడని డిఆర్ఐకి చెందిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాయన్ సుఖద్వాలా తెలిపారు. అయితే సదరు ఎస్ఐ, ముగ్గురు విమానప్రయాణికులు తెచ్చిన బంగారంలో కొంతభాగాన్ని విమానాశ్రయంలోని శౌచాలయంలో దాచి ఉంచి స్మగ్లింగ్‌కు పాల్పడ్డాడని ఆయన అన్నారు. ఎస్ఐ దవేను విచారణ నిమిత్తం రెండురోజులపాటు డిఆర్ఐ కస్టడీకి మంగళవారం స్థానిక కోర్టు రిమాండ్ చేసినట్లు చేసినట్లు సుఖద్వాలా అన్నారు. షార్జా నుంచి సూరత్ విమానాశ్రయంలో దిగిన ముగ్గురు ప్రయాణికులను బంగారం స్మగ్లింగ్‌కు పాల్పడినందుకు అరెస్టు చేశారు. వీరు బంగారాన్ని పేస్టు రూపంలో తెల్ల రంగు ప్యాకెట్లలో దాచి తెచ్చారని సుఖద్వాలా అన్నారు. సదరు ప్రయాణికులు ఆ బంగారాన్ని ఇమ్మిగ్రేషన్ చెక్‌పాయింట్ వద్ద స్క్రీనింగ్ నుంచి తప్పించేందుకు దాన్ని అక్కడిశౌచాలయంలో దాచి ఉంచాలని బంగారం ఉన్న పార్శళ్లను నిందితుడు ఎస్ఐకి అందచేశారని పబ్లిక్ ప్రాసిక్యూటర్ వివరించారు. అయితే ఎప్పుడైతే ఆ ముగ్గురు ప్రయాణికులు అరెస్టయిన విషయం తెలియగానే ఎస్ దవే.. తనకు అనారోగ్యంగా ఉందని చెప్పి విమానాశ్రయం నుంచి వెళ్లిపోయాడని ఆయన అన్నారు. ఇదిలా ఉండగా.. బంగారం స్మగ్లింగ్‌లో ఎస్ఐ దవేకు సంబంధం ఉందని తెలియగానే పోలీసులు ఆయన ఇంటిపై దాడి చేసి రూ. 12 లక్షల విలువైన బ్లాంక్ చెక్‌ను స్వాధీనం చేసుకున్నారు. బంగారం స్మగ్లింగ్‌తో సంబంధం ఉన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎస్ఐపై అంతర్గత విచారణకు ఆదేశించామని సూరత్ పోలీసు కమిషనర్ అజయ్ తోమర్ తెలిపారు.

## బ్రిజ్‌భూషణ్‌పై ఆరోపణలు విచారించదగినవే: పోలీసుల వెల్లడి



**న్యూఢిల్లీ, జులై 11:** బిజెపి ఎంపి, మాజీ భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బ్రిట్ భూషణ్ శరణ్ సింగ్ తమపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు మహిళా రెజ్లర్లు ఆరోపించిన విషయం విదితమే. దీనిపై ఢిల్లీ పోలీసులు దర్యాప్తు చేపట్టి ఛార్జిషీట్ దాఖలు చేశారు. నమోదైన ఆరు కేసుల్లో ఆయన వేధింపులకు పాల్పడినట్లు పేర్కొన్నారు. నేరం రుజువైతే ఐదేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటి వరకు 180 మందిని విచారణ జరిపి ఛార్జిషీట్ తయారుచేశామని చెప్పారు. ఈ మేరకు శుక్రవారం ఢిల్లీ కోర్టు బ్రిజ్ భూషణ్‌కు సమన్లు జారీచేసింది. కేసును విచారించడానికి తగినసాక్ష్యాలు ఉన్నాయని పేర్కొంది. జులై 18నకోర్టు ముందు హాజరుకావాలని ఆదేశించింది. ఒక మైనర్‌తో సహా ఏడుగురు రెజ్లర్లు, తమను బ్రిజ్ భూషణ్ లైంగికంగా వేధిస్తున్నాడని ఫిర్యాదు చేసిన విషయం విదితమే. ఆయనను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ వినేష్ ఫోగట్, సాక్షి మలిక్, బజరంగ్ పునియా లాంటి ప్రముఖ రెజ్లర్లు ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఆందోళనలు చేపట్టారు. పార్లమెంట్ నూతన భవన ప్రారంభోత్సవం రోజున ర్యాలీ నిర్వహించేందుకు యత్నించగా, పోలీసులు వారిని కస్టడీలోకి తీసుకున్నారు. తర్వాత కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్‌ను కలిసిన తర్వాత వారు తమ నిరసనను విరమించారు. జూన్ 15లోగా ఈ కేసులో ఛార్జిషీటు దాఖలు చేస్తామని ఠాకూర్ వారికి హామీ ఇచ్చిన విషయం విదితమే.



## మళ్లీ ఇమ్రాన్ అరెస్టుకు రంగం సిద్ధం..

**ఇస్లామాబాద్, జులై 11:** పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ కష్టాలు ఇప్పట్లో తీరేట్లు లేవు. కొన్నాళ్ల క్రితమే అరెస్టై, కోర్టు ఆదేశాలతో బయటపడ్డ ఆయన్ను ఇప్పుడు ఎన్నికల కమిషన్ వేటాడు తోంది. తాజాగా ఈసీపీ మంగళవారం ధిక్కారణ అభియోగాలపై ఇమ్రాన్‌కు నాన్ బెయిలబుల్ అరెస్టు వారెంట్‌ను జారీ చేసింది. ఆయనతోపాటు పాక్ మాజీ సమాచార శాఖ మంత్రి ఫవాద్ చౌద్రీ పేరిట వారెంటును జారీచేసింది. గతేడాది ఇమ్రాన్, ఆయన సహచరులు ఫవాద్, అసద్ ఉమర్‌లు ఎన్నికల సంఘం, ఎన్నికల కమిషనర్‌పై అభ్యంతరకరమైన భాషను వాడినట్లు ఆరోపణలున్నాయి. పలుమార్లు హెచ్చరించినా వీరిద్దరూ ఈసీపీ ఎదుట హాజరుకాకపోవడంతో చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా తాజా అరెస్టు వారెంట్లను ఈసీపీలో నలుగురు సభ్యుల బెంచ్ జారీచేసింది. మరోవైపు అసద్ మాత్రం తాను మరో కోర్టులో హాజరు కావాల్సి ఉందని పిటిషన్ దాఖలు చేయడంతో ఈసీపీ అంగీకరించింది. ఓ ట్రస్ట్‌కు సంబంధించిన కేసులో ఇప్పటికే ఇమ్రాన్‌ఖాన్ మే నెలలో అరెస్టయ్యారు. అప్పట్లో ఆయన అరెస్టు దేశం మొత్తాన్ని కుదిపేసింది. సైనిక కోర్ కమాండ్ కార్యాలయాలపై, లెఫ్టినెంట్ జనరల్ ఇంటిపై దాడులు జరిగాయి. భారీ ఎత్తున ఆస్తినష్టం సంభవించింది. ఆ తర్వాత ఆయనకు న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది. ఈ హింసకు సంబంధించి పాక్ సైన్యం ఒక లెఫ్టినెంట్ జనరల్ సహా పలువురు సీనియర్లను విధుల నుంచి తొలగించింది. గతేడాది ప్రధాని పదవి నుంచి వైదొలగిన నాటి నుంచి ఇమ్రాన్‌ఖాన్ పలు కోర్టుల్లో కేసులను ఎదుర్కొంటున్నారు.

## మహారాష్ట్రలో ఎటిఎంను ఎత్తుకుపోయిన దొంగలు

**ముంబై, జులై 11:** మహారాష్ట్రలోని నాసిక్‌లో కొంతమంది దొంగలు ఏకంగా ఎటిఎం మెషిన్‌నే ఎత్తుకెళ్లారు. దర్జాగా లారీ తీసుకొచ్చి, మెషిన్‌ను అందులోకి ఎక్కించి తీసుకెళ్లారు. ఈ ఎటిఎం ఉన్న చోటుకు కూతేటు దూరంలోనే పోలీస్ ట్రైనింగ్ సెంటర్ ఉండడం విశేషం. నిత్యం పోలీసులు, అధికారులు ఈ ఏటిఎంలో డబ్బులు తీసుకునేందుకు వస్తుంటారని, అలాంటి చోటుకువచ్చి మెషిన్‌నే ఎత్తుకెళ్లారని తెలిసి నమ్మలేకపోయామని స్థానికులు చెబుతున్నారు. ఈ సంఘటన జరిగిన రెండు రోజుల తర్వాత కానీ విషయం బయటకు రాలేదు. ఈ కేసును సవాల్‌గా తీసుకున్న పోలీసులు, దొంగల కోసం తీవ్రంగా గాలిస్తున్నారు. నలుగులు దుండగులు ఎటిఎంలోకి చొరబడి దొంగతనానికి ప్రయత్నించారు. ముఖాలు కనిపించకుండా మాస్కులు వేసుకుని, రెయిన్ కోట్లు ధరించి ఎటిఎం మెషిన్‌ను తెరిచేందుకు విఫలయత్నం చేశారు. ఆపై తమ వెంట తెచ్చుకున్న లారీలోకి ఎటిఎం మెషిన్‌ను ఎక్కించి తీసుకెళ్లారు. ఇదంతా



అక్కడున్న సిసిటివి కెమెరాలలో రికార్డయింది. మరుసటి రోజు ఉదయం ఎటిఎం సెంటర్‌లో మెషిన్ లేకపోవడం గుర్తించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. దొంగలు ఎత్తుకెళ్లిన ఎటిఎంలో సుమారు రూ.10 లక్షలు ఉన్నాయని బ్యాంకు అధికారులు చెప్పారు. దీంతో రంగలోకి దిగిన పోలీసులు సిసిటివిల పుటేజీని సేకరించి, విజువల్స ఆధారంగా దొంగలను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు.

## పంచాయతీ ఎన్నికల్లో తృణమూల్ జోరు

# 13 వేల స్థానాల్లో విజయం



**కోల్‌కతా, జులై11:** పశ్చిమబెంగాల్ పంచాయతీ ఎన్నికల ఫలితాల్లో అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీ జోరు కనబరుస్తోంది. సాయంత్రం వరకు ఎన్నికల కమిషన్ వెల్లడించిన గణాంకాల ప్రకారం మొత్తం 63,329 గ్రామ పంచాయతీల్లో టిఎంసి పార్టీ 12,518 స్థానాల్లో విజయం సాధించగా మరో 3,620 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. ఇక బిజెపి 2,781 స్థానాల్లో గెలుపొంది, మరో 915 స్థానాల్లో ముందంజలో ఉంది. లెఫ్ట్‌ఫ్రంట్ 959 స్థానాల్లో గెలిచి మరో 550 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. కాంగ్రెస్ 625 స్థానాలను దక్కించుకుని, మరో 276 స్థానాల్లో ముందంజలో కొనసాగుతోంది. ఇక, 928 జిల్లా పరిషత్ స్థానాల్లో టిఎంసి 16 చోట్ల ఆధిక్యంలో కొనసాగుతోంది. పంచాయతీ సమితిల్లోనూ తృణమూల్ హవా కొనసాగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 74 వేల పంచాయతీ స్థానాలకు గత శనివారం పోలింగ్ జరిగిన విషయం తెలిసిందే. మంగళవారం ఉదయం 8గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా 22 జిల్లాల్లోని 339 కేంద్రాల వద్ద కౌంటింగ్ కొనసాగుతోంది. ఈ కేంద్రాల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. 144 సెక్షన్ విధించారు. రాష్ట్ర, కేంద్ర బలగాలను రంగంలోకి దింపారు. ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు మరో రెండు రోజులు పట్టే అవకాశముందని రాష్ట్ర ఎన్నికల అధికారులు తెలిపారు. ఆ ఎన్నికల్లో చెలరేగిన హింసతో 15 మంది ప్రాణాలు కోల్పోయారు. ఘర్షణల నేపథ్యంలో కొన్ని చోట్ల పోలింగ్‌ను నిలిపివేశారు. అలా 696 పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్ నిర్వహించారు. వచ్చే ఏడాది లోక్‌సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ ఎన్నికలను రాష్ట్రంలోని అన్ని ప్రధాన పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. 2018లో జరిగిన బెంగాల్ పంచాయతీ ఎన్నికల్లో దాదాపు 34 శాతం సీట్లలో టిఎంసి ఏకగ్రీవంగా ఎన్నికైంది. మిగతా స్థానాల్లో 90 శాతం విజయం సాధించింది.

# ఎవరెస్ట్ శిఖరం సమీపంలో కూలిన హెలికాప్టర్

## ఐదుగురు మెక్సికన్లు, నేపాలీ పైలట్ మృతి



**ఖాట్మండు, జులై 11:** నేపాల్‌లో మనంగ్ ఎయిర్'కు చెందిన ఓ హెలికాప్టర్ గల్లంతైంది. ఆ సమయంలో దానిలో ఆరుగురు ప్రయాణిస్తున్నారు. వీరిలో ఐదుగురు విదేశీయులే. వీరంతా మృతి చెందినట్లు తెలిసింది. గాలింపు చేపట్టిన సహాయక బృందాలు పైలట్‌తో పాటు ఐదుగురు మెక్సికన్ల మృతదేహాలను గుర్తించాయి. ఈ హెలికాప్టర్ సోలుకుంభు నుంచి ఖాట్మండుకు ప్రయాణిస్తుండగా దానితో సంబంధాలు తెగిపోయాయి. అధికారులు అప్రమత్తమై గాలింపు చర్యలు చేపట్టారు. 9ఎన్-ఎఎంవి కాల్ సైన్‌తో వ్యవహరించే ఈ హెలికాప్టర్ సోలుకుంభులోని సుర్కి అనే ప్రదేశం నుంచి గాల్లోకి ఎగిరిన 15 నిమిషాల తర్వాత కంట్రోల్ స్టేషన్‌తో సంబంధాలు తెగిపోయాయి. ఈ ఘటన మంగళవారం ఉదయం 10 గంటల సమయంలో చోటు చేసుకొంది. దీనిని సీనియర్ పైలట్ చెట్ గురుంగ్ నడుపుతున్నారు. అతడితోపాటు ఐదుగురు విదేశీయులు కూడా ప్రయాణిస్తున్నారు. ఈ ఘటన చోటు చేసుకొన్న ప్రదేశం ఎవరెస్ట్ శిఖరానికి సమీపంలో ఉంటుంది. ఈ విషయాన్ని నేపాల్ సివిల్ ఏవియేషన్ అధికారి జ్ఞానేంద్ర భుల్ నేపాల్‌కు వెల్లడించారు. ఆ హెలికాప్టర్లో అమర్చిన జిపిఎస్ సంకేతాలు లమ్జురాపాస్ వద్ద నిలిచిపోయినట్లు ఆయన చెప్పారు. ప్రస్తుతం ఆ హెలికాప్టర్ జాడను కనుగొనేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. దీనిలో భాగంగా ఓ విమానం ద్వారా హెలికాప్టర్‌తో కమ్యూనికేషన్ నెలకొల్పే దిశగా యత్నాలు జరుగుతున్నాయి. ఈ హెలికాప్టర్లో ప్రయాణిస్తున్న ఐదురుగు మెక్సికన్ వాసులని తెలుస్తోంది. ఈ యేడాది జనవరిలో రాజధాని ఖాట్మండ్ నుంచి కాస్కి జిల్లాలోని పొఖారాకు వెళ్తోన్న యతి ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం కుప్పకూలింది. ఈ ప్రమాదంలో మొత్తం 72 మంది మరణించిన విషయం విదితమే.

## ఉక్రెయిన్ శాంతి సాధనలో భారత్ పాత్రను ఆహ్వానిస్తాం: యుఎస్

**వాషింగ్టన్, జులై 11:** ఉక్రెయిన్‌లో శాంతి సాధనకు భారత్ కీలక పాత్ర పోషించడాన్ని తాము ఆహ్వానిస్తామని అమెరికా వెల్లడించింది. ఈ విషయాన్ని స్టేట్ డిపార్ట్‌మెంట్ ప్రతినిధి మాథ్యూ మిల్లర్ పేర్కొన్నారు. భారత్ లేదా ఆ దేశ ప్రధాని నరేంద్ర మోడీ, రష్యా-ఉక్రెయిన్ మధ్య సంఘర్షణ నివారణకు ప్రయత్నిస్తున్నారా? అన్న ప్రశ్నకు సమాధానంగా మిల్లర్ ఈ విషయాన్ని వెల్లడించారు. భారత్‌తో సహా మరే దేశమైనా ఉక్రెయిన్ సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతతో రాజీపడకుండా శాంతి స్థాపనకు చేసే ప్రయత్నాలను స్వాగతిస్తామని వివరించారు. ఉక్రెయిన్‌లో యుద్ధం రష్యా వ్యూహాత్మక వైఫల్యమని మిల్లర్ అభివర్ణించారు. ఈ యుద్ధంలో మాస్కో భారీ స్థాయిలో ఆయుధ, సైనిక



నష్టాలను చవిచూస్తోందని పేర్కొన్నారు. ఈ సంఘర్షణ మొదటి నుంచి ఉక్రెయిన్‌కు అందుతున్న అంతర్జాతీయ మద్దతును అమెరికా స్వాగతించింది. దీంతోపాటు ఆంక్షల దెబ్బకు రష్యా అతలాకుతలమైందన్నారు. జూన్‌లో ప్రధాని నరేంద్రమోడీ, అమెరికా అధ్యక్షుడు బైడెన్‌లు ఉక్రెయిన్ యుద్ధంపై ఆందోళన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ చట్టాలు, నియమాలను, ఐక్యరాజ్యసమితి ఛార్టర్, ప్రాదేశిక సమగ్రతలను, సార్వభౌమత్వాలను గౌరవించాలని వీరిద్దరు సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఉక్రెయిన్ యుద్ధ ప్రభావం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతోందని పేర్కొన్నారు. ఇక మే నెలలో జి7 భేటీ సందర్భంగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో ప్రధాని మోడీ సమావేశమయ్యారు. యుద్ధం ముగించేందుకు అవసరమైన పరిష్కారానికి భారత్ కృషిచేస్తుందని హామీ ఇచ్చారు.

## ఇజ్రాయెల్ న్యాయ సంస్కరణలకు పార్లమెంట్ ఆమోదం

**న్యూఢిల్లీ, జులై 11:** దేశ సుప్రీంకోర్టు అధికారాలను నియంత్రిస్తూ ఇజ్రాయెల్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లుకు ప్రాథమికంగా పార్లమెంట్ ఆమోదముద్ర వేసింది. ప్రధాని బెంజిమన్ నెతన్యాహు చేపట్టిన న్యాయ సంస్కరణల్లో భాగంగా ఈ బిల్లు పార్లమెంట్ వద్దకు వచ్చింది. ఈ బిల్లు ప్రతిపక్షాల్లో, దేశవ్యాప్తంగా తీవ్ర ఆందోళనలకు కారణమైంది. అంతర్జాతీయంగా అమెరికా వంటి దేశాలు కూడా దీనిని తప్పుబట్టాయి. మొత్తం 124 మంది సభ్యులున్న పార్లమెంటులో 64 మంది దీనికి అనుకూలంగా ఓటు వేశారు. దీంతో దేశవ్యాప్తంగా ఆందోళనలు మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంది. పార్లమెంట్, మంత్రులు ఇతర ఎన్నికైన సభ్యుల నిర్ణయాలు సహేతుకంగా ఉన్నాయనే పేరిట ఇక నుంచి సుప్రీంకోర్టు కొట్టేయడానికి అవకాశం లేదు. ఇక ఈ బిల్లు చర్చకోసం కమిటీ వద్దకు రానుంది. అక్కడచర్చల అనంతరం మార్పులు చేర్పులు చోటు చేసుకొని తిరిగి తుది ఓటింగ్‌కు వెళుతుంది. దీనిపై ప్రధాని నెతన్యాహు మాట్లాడుడూ' ఇది ప్రజాస్వామ్యానికి ముగింపు కాదు, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం' అని అభివర్ణించారు. న్యాయవ్యవస్థను సంస్కరిస్తామనే హామీతో తమ కూటమి అధికారంలోకి వచ్చిందని నెతన్యాహు, ఆయన సంకీర్ణ ప్రభుత్వ భాగస్వాములు మొదటి నుంచి చెబుతూ వచ్చారు. వామపక్ష భావజాలం గల జడ్జీలతో న్యాయవ్యవస్థ నిండిపోయిందన్నది వారి ఆరోపణ. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వ నిర్ణయాలను తిరస్కరించే హక్కు ప్రజలు ఎన్నుకోని న్యాయమూర్తులకు ఉండదని నెతన్యాహు వర్గం వాదిస్తోంది. సుప్రీంకోర్టుతో పాటు



దేశంలోని ఇతర కోర్టులకు జడ్జీలను నియమించే అధికారం ప్రభుత్వానికే ఉండాలంటున్నారు. బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ దేశాధినేతలూ ఇజ్రాయెల్ న్యాయవ్యవస్థ ప్రక్షాళనపై ఆందోళన వ్యక్తం చేశారు. మీరు వెళుతున్న దారి సరైనది కాదంటూ గతంలో నెతన్యాహుఎను అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ హెచ్చరంచారు.

## ఎస్‌యువి కారును ఢీకొట్టిన స్కూల్ బస్సు.. ఆరుగురి మృతి, పలువురికి గాయాలు



**లక్నో, జులై 11:** ఉత్తరప్రదేశ్‌లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ఘాజియాబాద్‌లో ఓ కారును స్కూల్ బస్సు ఢీకొట్టింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఆరుగురు మరణించారు. మరికొందరికి గాయాలయ్యాయి. రాహుల్ విహార్ సమీపంలోని ఢిల్లీ-మీరట్ ఎక్స్‌ప్రెస్ వే మీద మంగళవారం ఉదయం ఈ ప్రమాదం జరిగింది. ఘటనకు సంబంధించిన భయంకర దృశ్యాలు స్థానిక సిసిటివి ఫుటేజీలో రికార్డయ్యాయి. ఇందులో ఎస్‌యువి కారు, స్కూల్ బస్సు ఎదురెదురుగా రావడం కనిపిస్తుంది. రాంగ్ రూట్‌లో వస్తున్న పాఠశాల బస్సు గురుగావ్ వైపు వెళ్తున్న ఎస్‌యువి కారును ఢీకొట్టింది. దీంతో కారు ముందుభాగం నుజ్జునుజ్జయింది. ఈ దుర్ఘటనలో ఆరుగురు ప్రాణాలు కోల్పోగా, ఎనిమిదేళ్ల బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా, ప్రస్తుతం బాలుడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ప్రమాదం విడియో నెట్టింట్లో వైరల్‌గా మారడంతో నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బస్సు రాంగ్ రూట్‌లో వస్తుంటే ట్రాఫిక్ పోలీసులు ఏం చేస్తున్నారని మండిపడుతున్నారు. బస్సుడ్రైవర్, ట్రాఫిక్ పోలీసుల నిర్లక్ష్యం వల్లే ఆరుగురి ప్రాణాలు పోయాయని ఆరోపిస్తున్నారు.



## ఆర్టికల్ 370 రద్దు పిటిషన్లు.. ఆగస్టు 2 నుంచి పూర్తిస్థాయి విచారణ

**న్యూఢిల్లీ, జులై 11:** జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలైన విషయం విదితమే. వాటిని మంగళవారం పరిశీలించిన సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం, ఆగస్టు 2 నుంచి పూర్తిస్థాయి విచారణ చేపట్టనున్నట్లు వెల్లడించింది. సోమ, శుక్రవారాలు మినహా మిగతా రోజుల్లో పిటిషన్లపై రోజువారీ విచారణ ఉంటుందని తెలిపింది. ఈ కేసులో దస్త్రాలు, రాతపూర్వక వివరణల సమర్పణకు జులై 27ను తుది గడువుగా నిర్ణయించింది. ఈ క్రమంలోనే ఆర్టికల్ 370 రద్దును సవాలు చేసిన పిటిషనర్ల జాబితా నుంచి తమ పేర్లను తొలగించాలని కోరుతూ ఐఎఎస్ అధికారి షా ఫైజల్, శెహలా రషీద్‌లు చేసిన అభ్యర్థనకు సర్వోన్నత న్యాయస్థానం అనుమతి ఇచ్చింది. ఇదిలా ఉండగా, ఆర్టికల్ 370 రద్దు తర్వాత ఆ ప్రాంతంలో మునుపెన్నడూ లేని విధంగా ప్రశాంత పరిస్థితులు నెలకొన్నాయని సుప్రీంకోర్టుకు కేంద్రం సోమవారం ఓ అఫిడవిట్ సమర్పించిన విషయం విదితమే. దీన్ని పరిశీలించిన రాజ్యాంగ ధర్మాసనం తాము విచారించనున్న కేసుపై ఈ అఫిడవిట్ ప్రభావం ఉండదని స్పష్టం చేసింది. జమ్మూ-కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370ను కేంద్ర ప్రభుత్వం 2019 ఆగస్టు 5న రద్దుచేసింది. జమ్మూ-కశ్మీర్‌ను రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించింది. దీని తర్వాత స్థానికంగా హింసాత్మక ఘటనలు తగ్గిపోయాయని, అభివృద్ధిలో, సుసంపన్నతలో కశ్మీర్ దూసుకుపోతుందని తన అఫిడవిట్‌లో కేంద్రం పేర్కొంది.

## విండీస్‌లో కొత్త నీరెక్కువ ,మరి భారత్‌కు పోటీ ఇవ్వగలదా?

**న్యూఢిల్లీ:** భారత్, విండీస్ ఇప్పటివరకు 98 టెస్టుల్లో తలపడ్డాయి. ఇందులో భారత్ 22 మ్యాచ్‌లు, విండీస్ 30 మ్యాచ్‌ల్లో గెలిచాయి. మిగిలిన 46 డ్రాగా ముగిశాయి. ఇదంతా గతం. 1990 వరకు విండీస్ జట్టంటే ప్రత్యర్థికి వణుకు పుట్టేది. రిచర్డ్స్, క్లైవ్‌లాయిడ్, సోబర్స్, గ్రీనిడ్జ్, ఆంబ్రోస్, కోట్నీ వాల్ష్ వంటి భీకరమైన బ్యాటర్లు, బౌలర్లు ఆ జట్టులో ఉండేవారు. ఆ తర్వాత చంద్రపాల్, లారా, జిమ్మి ఆడమ్స్,కార్ల్‌హోపర్, శర్వాన్, బ్రావో, గేల్, రామ్‌దిన్ వంటి ఆటగాళ్లు విండీస్ క్రికెట్ చరిత్రను కొనసాగించారు. ఇప్పుడు మాత్రం దాదాపు కొత్తవారితోనే మళ్లీ క్రికెట్‌ను ఆడుతున్నట్లుగా విండీస్ పరిస్థితి తయారైంది. విండీస్ జట్టులో నలుగురు మాత్రమే భారత క్రికెటర్లకు పరియమున్న క్రికెటర్లు. వారిలో కెప్టెన్ క్రెయిగ్ బ్రాత్‌వైట్, జాసన్ హోల్డర్, అల్జారీ జోసెఫ్, కీమర్‌రోచ్ ఉన్నారు. బ్లాక్‌వుడ్ కూడా 54 టెస్టులు ఆడినప్పటికీ, మనకు కొంచెం కొత్తే. ఇక భారీకాయుడు రకీమ్ కార్న్‌వాల్ ఆడింది తక్కువ మ్యాచ్‌లే కానీ ఫేమస్ అయిపోయాడు. అల్జారీ, కీమర్, జాసన్‌లను ఎదుర్కోవడం భారత బ్యాటర్లకు పరీక్షే. మిగతా ఆటగాళ్లు ఎలా ఆడతారనేది టీమిండియా అంచనావేయడం కష్టమే. కాబట్టి భారత ఆటగాళ్లు తేలికగా తీసుకోకుండా



ఆడితేనే విజయం సాధించేందుకు ఎక్కువ అవకాశం ఉంటుంది. కొత్త ఆటగాళ్లతో కూడిన విండీస్‌తో తలపడటం వల్ల భారత్‌కు కలిగే ప్రయోజనం ఏంటనేది సగటు క్రికెట్ అభిమానికి వచ్చే సందేహం. టీమిండియా జట్టులో అనుభవజ్ఞులే ఎక్కువ. అలాగే యువ క్రికెటర్లకు ఈ సారి అవకాశం దక్కింది. రోహిత్, గిల్, విరాట్, రహానె వంటి సూపర్‌బ్యాటర్లతో పాటు యశస్వి, జైస్వాల్,రుతురాజ్ గైక్వాడ్, ఇషాన్ కిషన్, శ్రీకర్ భరత్ వంటి ఆటగాళ్లఉన్నారు. తుది జట్టులోకి వచ్చే యంగ్ క్రికెటర్లకు ఇదొక మంచి ఛాన్స్. సిరాజ్ నేతృత్వంలోని పేస్ దళంలో జయ్‌దేవ్ ఉనద్కట్, నవ్‌దీప్ సైని, ముకేష్‌కుమార్ ఉన్నారు. తమను నిరూపించుకుని తదుపరి సిరీస్‌ల కోసం రేసులో ఉండేందుకు అవకాశం ఉంటుంది.

## సిఎస్‌కెలో చోటిస్తారా? కమెడియన్‌కు అదిరిపోయే రిప్లై ఇచ్చిన ధోని

**చెన్నై:** సిఎస్కే కెప్టెన్ ఎంఎస్ ధోని తన సొంత సినీ నిర్మాణ సంస్థపై రూపొందించిన తొలి చిత్రం 'లెట్స్ గెట్ మ్యారీడ్'.ఈ సినిమా ఆడియో లాంచ్ ఈవెంట్ నిన్న చెన్నైలో ఘనంగా జరిగింది. ఈ ఈవెంట్లో ఓ ఆసక్తికరమైన ఘటన చోటు చేసుకుంది. మహేంద్రసింగ్ ధోనికి తమిళస్టార్ కమెడియన్ యోగిబాబు వీరాభిమాని అని తెలిసిన విషయం తెలిసిందే. వీళ్లిద్దరి మధ్య ఆ ఈవెంట్‌లో జరిగిన సంభాషణ నెటిజన్లను ఆకట్టుకుంటోంది. లెట్స్ గెట్ మ్యారీడ్‌లో యోగిబాబు ఓ కీలక పాత్రలో నటించారు. ఆయన స్టేజ్‌పై మాట్లాడుతూ చెన్నై సూపర్ కింగ్స్ జట్టులోకి తనను తీసుకోవాలని ధోనిని కోరారు. దీనికి ధోని కూడా అంతే సరదాగా సమాధానం చెప్పారు. మా ఆటగాడు అంబటిరాయుడు ఇటీవలే ఐపిఎల్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. కాబట్టి ఆ స్థానం ఖాళీగానే ఉంది. నేను మేనేజ్‌మెంట్‌తో మాట్లాడతాను. అయితే మీరు నిలకడగా ఆడాల్సి ఉంటుంది. కానీ మీరేమో సినిమాలతో బిజీగా ఉంటారు కదా. నేను మీకు ముందే చెబుతున్నాను. వాళ్లు మిమ్మల్ని గాయపరచాలని మాత్రమే బౌలింగ్ వేస్తారు అని చెబుతూ నవ్వులు పూయించారు ధోని. ఇక ఈ సినిమా విషయానికొస్తే హరీష్ కల్యాణ్, ఇవానా ప్రధాన పాత్రల్లో నటించారు. తాజాగా విడుదలైన ఈ ట్రైలర్ ప్రేక్షకాదరణ పొందుతోంది. రమేష్ తమిళమణి దర్శకత్వం వహించిన ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకురానుంది. ధోనికి ఉన్న అభిమానుల్లో కమెడియన్ యోగిబాబు ఒకరు. ధోనీ గతంలో అతడి కోసం ఆటోగ్రాఫ్ చేసిన బ్యాట్‌ను గిఫ్ట్‌గా పంపిన విషయం తెలిసిందే. ఈ విషయాన్ని తెలుపుతూ యోగి




బాబు చేసిన ట్వీట్ అప్పట్లో వైరలైంది. ఎంతో ఆనందంగా ఉంది స్వయంగా ధోనినే తన బ్యాట్‌ను నా కోసం పంపాడు. ఎప్పటికీ దాచు కుంటాను. థ్యాంక్యూ సర్ అంటూ ఈ కమెడియన్ తన ఆనందాన్ని తెలియజేశాడు. ఇప్పుడు వీరిద్దరి సంభాషణ మరో సారి నెటిజన్లను ఆకర్షిస్తోంది.

## అకాడెమీలు పథకాలు పండించే ప్రాంగణాలు కావాలి: ఆంజనేయగౌడ్

**హైదరాబాద్,జూలై 11,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని స్పోర్ట్స్ స్కూళ్లు,అకాడమీలు పతకాలు పండించే ప్రాంగణాలుగా మారి ఆదర్శంగా నిలవాలని స్పోర్ట్స్‌అథారిటీ ఆఫ్ తెలంగాణ (శాట్స్) చైర్మన్ ఆంజనేయగౌడ్ ఆకాంక్షించారు. ఈమేరకు ఎల్బీస్టేడియంలోని తనకార్యాలయంలో స్పోర్ట్స్ స్కూళ్లు, అకాడమీలతో రెండోరోజు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్ మార్గనిర్దేశనం, మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సూచనలను అనుసరిస్తూ దేశానికి ఆదర్శప్రాయంగా నిలిచి క్రీడల్లోనే కాకుండా విద్యాపరంగా కూడా మంచి ఫలితాలు సాధించే సంస్థలుగా తీర్చిదిద్దాలన్నారు. ముఖ్యంగా క్రీడాకారుల ఎంపిక వివిధరంగాల్లో నిష్ణాతులైలు, అనుభవజ్ఞులచే సెలక్షన్ కమిటీలు ఉండాలని. స్పోర్ట్స్ స్కూళ్లలో విద్యార్థినీ విద్యార్థులకు రెగ్యూలర్ హెల్త్‌చెకప్ నిర్వహించాలన్నారు. అలాగే ప్రతి విద్యార్థి హెల్త్ ప్రొఫైల్ తయారు చేసి డైట్ విషయంలో పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.ఈసమావేశంలో స్పోర్ట్స్ అథారిటీ ఓఎస్‌డీ డా.కె.లక్ష్మీ, డైరెక్టర్ చంద్రారెడ్డి, స్పోర్ట్స్ సూల్ ప్రత్యేక అధికారి హరికృష్ణ, చైర్మన్ ఓఎస్‌డి నర్సయ్య, స్పోర్ట్స్ స్కూల్ ప్రిన్సిపల్ ఆర్‌కె బోస్‌లతోపాటు వివిధ జిల్లాల డివైఎస్ఓలు అధికారులు పాల్గొన్నారు.



# రూ.25 లక్షలు డ్వాక్రా డబ్బులు గోల్‌మాల్?

## అరకోటికి పైగా నిధులు గోల్‌మాల్ జరిగినట్లు బహిరంగ ఆరోపణలు

## అధికారులు, సంఘమిత్రల చేతివాటం, ఆందోళనలో బాధిత డ్వాక్రా మహిళలు

**గంగవరం (చిత్తూరు జిల్లా), జూలై 11, ప్రభాతవార్త** : గ్రామీణ నిరుపేద మహిళలను ఆర్థికంగా పరిపుష్టం చేసి వారి అభ్యున్నతికి, కుటుంబం ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేసింది.స్వయం ఉపాధి పొందడానికి నిరుపేద మహిళల పాలిట డ్వాక్రా సంఘాలు వరంగా మారాయి.అయితే కొందరు సంఘమిత్రలు,కొందరు అవినీతి అధికారులు మాత్రం గ్రామీణ ప్రాంతాల్లోని మహిళల అమాయకత్వాన్ని,నిరక్షరాస్యత అక్రమార్కులకు కాసుల పంట పండిస్తుంది.గ్రామీణ ప్రాంతాల్లోని మహిళ సంఘాలను కోఆర్డినేట్ చేయాల్సిన అధికారులు,సంఘమిత్రలు కొందరు కుమ్మక్కై అమాయక పేద మహిళలకు సంబంధించిన నిధులను దారి మళ్ళించి ఘరానా మోసానికి పాల్పడిన సంఘటన చిత్తూరు జిల్లా గంగవరం మండలంలో చోటు చేసుకుంది. బాధితుల కథనం మేరకు వివరాలిలా..మండలంలోని కొత్తపల్లె పంచాయతీలోని ఇద్దరు సంఘమిత్రల పరిధిలో 120 స్వయం సహాయక సంఘాలు,1200 మంది సభ్యులు ఉన్నారు.గ్రూపు మహిళలు ప్రతి నెల పొదుపు,శ్రీనిధి, విఓ పొదుపు,బ్యాంక్ లింకేజ్ రుణాలను చెల్లిస్తుంటారు.అయితే కొత్తపల్లె



పంచాయతీకి చెందిన సంఘమిత్రలు దేవరాజులు,సంధ్యారాణిలు మండల అధికారులతో కుమ్మక్కై సంఘం మహిళలు కూలీనాలీ చేసి,పస్తులుండి రూపాయి రూపాయి పోగుచేసి సంఘాలకు చెల్లించిన నగదను అప్పనంగా కాజేశారు.పేదల సొమ్మునే ఆదాయ వనరులుగా మార్చుకొని మహిళల సంతకాలు ఫోర్జరీ చేసి అందిన కాటికి దోచుకొని లక్షలు కొళ్లగొట్టారు.ఇందులో సంఘ మిత్రల ద్వారా మండల స్థాయి అధికారుల కూడా వాటాలు వేసుకున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు.ఈ విషయాలను బయటకు తెలిపితే సంఘాలను రద్దు చేస్తామని సభ్యులను కొందరు అధికారులు బెదిరించడంతో సభ్యులు తమకు జరిగిన అన్యాయాన్ని బయటకు చెప్పుకోలేకపోతున్నారు. ఫోర్జరీ సంతకాలతో, బినామీల పేరుతో ఒక్కొక్క సంఘం నుండి లక్ష నుండి రెండు లక్షలు వరకు నగదును స్వాహా చేసినట్లు ఆరోపిస్తున్నారు.స్థానికులు దాదాపు అరకోటికి పైగా నిధులు స్వాహా చేసినట్లు బహిరంగగానే విమర్శిస్తున్నారు. సంఘమిత్రలు, అధికారుల చేతివాటం ఆనోటా ఈనోటా పడి గుట్టు రుట్టు కావడంతో తమ అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి ప్రతి సంఘ మిత్ర నుండి రూ.10 వేలు,కొందరు సంఘం సభ్యుల నుండి రూ.100 వసూళ్ళు చేసి తిరిగి స్వాహా చేసిన ఖాతాల్లోకి జమ చేస్తున్నట్లు తెలిసింది.ప్రతి సంఘమిత్ర వద్ద రూ.10 వసూళ్ళకు పాల్పడిన విషయాన్ని 'ప్రభాతవార్త' వెలుగు సిసి కొండారెడ్డిని ప్రశ్నించగా సిసి కొండారెడ్డి సంఘమిత్రల వద్ద రూ.10వేలు అప్పుగా తీసుకున్నట్లు చెప్పడం గమనార్హం.ఇటీవల జరిగిన సామాజిక తనిఖీలు కూడా ఆడిటర్ల ద్వారా కాకుండా సంఘమిత్రల ద్వారానే తనిఖీలు చేయించడం కొసమెరుపు.సంఘ సభ్యులకు బ్యాంక్ లింకేజ్ చేయాలంటే ప్రతి సభ్యురాలి వద్ద కొందరు సంఘమిత్రలకు రూ.1000 చెల్లించాల్సిందేనని, జగనన్న ఆసరా ద్వారా వచ్చిన నగదులో కూడా ప్రతి గ్రూపుకు రూ.1000లను ముక్కు పిండి వసూలు చేసుకున్నట్లు తనిఖీల్లో బయట పడినట్లు తెలిసింది.ఒక పంచాయతీ పరిధిలోనే అరకోటికి పైగా నిధులు స్వాహా అయితే ఇక మండల, ఎమ్మెస్,జిల్లా పరిధిలో ఏమాత్రం అవినీతి జరిగి ఉంటుందోనని, వీటిని పర్యావేక్షించాల్సిన అధికారుల పనితీరుపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఏరియా కోఆర్డినేటర్ హరినాథ్‌ను 'ప్రభాతవార్త' వివరణ కోరగా అవినీతి జరిగిన విషయం వాస్తవమేనని నివేదికలను ఉన్నతాధికారులకు పంపి వారి సూ చనల మేరకు అవినీతికి పాల్పడిన సంఘమిత్రలు, అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.



మంగళవారం మీడియాతో మాట్లాడుతున్న ఎస్పీ శ్రీధర్

# కోనసీమ జిల్లాలో 22 కిలోల గంజాయి పట్టివేత

## ఐదుగురు అరెస్ట్: ఎస్పీ ఎస్.శ్రీధర్

**కోనసీమ బ్యూరో, జూలై 11 ప్రభాతవార్త:** డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని వివిధ ప్రాంతాలకు గంజాయి చేరవేస్తున్నారనే సమాచారంతో ప్రత్యేక నిఘా ఉంచి అయిదుగురిని అరెస్ట్ చేసి 22 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పి శ్రీధర్ తెలిపారు. తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూలాలు ఎక్కడ ఉన్నా ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి జల్లిడ పడుతున్నామన్నారు. ఇప్పటి వరకు 133 మంది గంజాయి సరఫరా, త్రాగే వ్యక్తులను అరెస్ట్ చేశామన్నారు. ప్రధాన నిందితులపై గంజాయి షీట్స్ ఓపెన్ చేస్తామన్నారు. ఎవరు అయినా ఈ సంఘటనలపై సమాచారం ఇస్తే వారికి రూ.50వేలు అవార్డు కూడా అందిసా_మన్నారు. అడిషనల్ ఎస్పి ఆధ్వర్యంలో సెబ్ ప్రత్యేకంగా పనిచేస్తున్నాయన్నారు. ఒరిస్సా ప్రాంతం నుంచి వివిధ మార్గాల ద్వారా పోలీస్ బృందాల సహాయంతో గంజాయిపై దాడులు నిర్వహించడం జరుగుతోందన్నారు. వివిధ పాఠశాలలు, కళాశాలలో ప్రత్యేక సదస్సులు, జిల్లాలోని వివిధ ప్రాంతాలలో ముఖ్యమైన కూడళ్లలో మాదక ద్రవ్యాల వినియోగ నియంత్రణకు సంబంధించిన హోర్డింగ్‌లను ఏర్పాటు చేసి యువతపై మాదక ద్రవ్యాల ప్రభావం పడకుండా వారి భవిష్యత్తు నాశనం కాకుండా ఉండటంకోసం గత కొన్ని రోజులుగా అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని ఎస్పి శ్రీధర్ అన్నారు. రామచంద్రపురం సర్కిల్ పరిధిలో నిఘా ద్వారా ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామన్నారు. పెదపూడిమండలం చింతల లాకులకు చెందిన వాశంశెట్టి బన్నీ, కాకినాడటౌన్, కొండయ్యపాలెంకు చెందిన మర్రెడ్డి దినేశ్వరరావు, రామచంద్రపురం మండలం పెదతాళ్ల పొలం గ్రామానికి చెందిన కొప్పిశెట్టి సత్యనారాయణ, ప్రత్తిపాడు మండలం బావురువాకకు చెందిన కించు అప్పారావు, పిఠాపురం టౌన్ అగ్రహానికి చెందిన సంఘటాల రాజేష్‌లు ఈ సంఘటనలో పాత్రదారులు అని ఎస్పి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ డిజిపి కె.రాజేంద్రనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు ఏలూరు రేంజ్ డిఐజి అశోక్‌కుమార్ పర్య వేక్షణలో సాగిన ఈ నిఘాలో అల్లరి చిల్లరగా తిరిగే వ్యక్తులు గంజాయిపట్ల ఆకర్షణ అవుతున్నారన్నారు.

# పవన్‌ది చేతగాని తనం: మంత్రి రోజా



**విజయవాడ,జూలై11, ప్రభాతవార్తప్రతినిధి:** టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌లు ఓటమి భయంతో వణుకుతున్నారని ఏపీ మంత్రి ఆర్కే రోజా వ్యాఖ్యానించారు.వలంటీర్లను ఉద్దేశించి జనసేన నాయకుడు పవన్ కల్యాణ్ చేసిన కామెంట్లు ఆయన చేతగాని తనానికి నిదర్శనం అన్నారు. మంగళవారం ఆమె వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ పవన్ కల్యాణ్ తన దత్తతండ్రి చెప్పినట్లు చేస్తున్నాడన్నారు.తన తల్లిని అత్యంత నీచంగా తిట్టించిన చంద్రబాబుతో ఆయన అంటకాగుతున్నారన్నారు. తన చేతగాని తనం చాటుకున్నారన్నారు.తనను అవమాన పరిచిన మాధ్యమాలతో ఆయన సత్సంబంధాలు పెట్టుకున్నాడంటే జాలేస్తుందన్నారు. 2018లో తన తల్లిని,భార్యను చంద్రబాబు, నారాలోకేష్ తిట్టిస్తున్నారని ట్వీటరు వేదికగా ప్రకటించిన నువ్వు ఇప్పుడు వాళ్ళ మహిళలను అవమాన పరుస్తున్నావన్నారు.పవన్‌కు వలంటీర్లను విమర్శించే దిగజారారంటే అతని మానసిక స్థితిని ఆలోచించాలన్నారు.మూడు రోజులుగా పవన్ వలంటీర్లను,మహిళలను సిగ్గులేకుండా మాట్లాడుతున్నాడన్నారు.అతని బతుకు ఎంటో తెలుసుకోవాలన్నారు.వలంటీర్లు అంటే ఎవ్వరు వారి సేవలు ఎంటో తన నియోజకవర్గం నగిరికిగాని.ఆయన ఓడిన భీమవరం, గాజువాక నియోజకవర్గాలకుగాని తెల్లవారు జామునే ఆలారం పెట్టుకుని వస్తే ప్రజలు చెబుతుతా రన్నారు.ఇంత కాలం నుంచి సీఎం జగన్ అంటేనే పవన్ భయం అనుకున్నారన్నారు.వలంటీర్లను చూసి కుడా వణికిపోతున్నాడన్నారు. ఎన్‌సీఆర్‌బీ గణాంకాల ప్రకారం మహిళల మిస్సింగ్ కేసుల్లో టాప్‌టెన్‌లో ఏపీ లేనే లేదన్నారు. ఎవరు సంతోషంగా ఉండకూడదనే పరమ దరిద్రపు ఆలోచనతో పవన్ ఉన్నాడన్నారు.అసలు ఆ లిస్టులో తెలంగాణా 6వ స్థానంలో ఉంది కదా అన్నారు. ఆ రాష్ట్రం గురించి మాట్లాడేవేమిటీ అని నిలదీసారు.కేసీఆర్‌కు భయపడే మాట్లాడలేకపోతున్నాడన్నారు.

# చంద్రబాబుకు రాజకీయ చరమగీతం పలికే దాకా భూమి మీదే ఉంటా: మాజీ మంత్రి కొడాలి నాని



**విజయవాడ,జూలై11, ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ అన్ని విభాగాల ద్వారా తన ఆరోగ్యం గురించి విష ప్రచారం చేస్తున్నారని మాజీ మంత్రి కొడాలి వెంకటేశ్వరరావు(నాని) ఆరోపించారు. మంగళవారం ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు,లోకేష్‌లపై తీవ్ర పదజాలంతో విరుచుకుని పడ్డారు.రాజకీయాల నుంచి చంద్రబాబు, లోకేష్‌లు కనుమరుగయ్యే దాకా తాను భూమి మీదనే ఉంటానన్నారు.సీఎం జగన్ పాలనకు ప్రజల్లో ఉన్న ఆదరణ, మద్దతు చూసి తట్టుకోలేని పరిస్థితి తండ్రి కొడుకులదన్నారు.రాష్ట్రంలో రాజకీయంగా కొన్ని దుష్ప్రచారాలను చంద్ర బాబుకు చెందిన సామాజిక మాధ్యమాలు,కొన్ని ప్రచురణ, ప్రచార సంస్థలు పనిగట్టుకుని చేస్తున్నాయన్నారు. తనకుగాని, తమ పార్టీకిగాని,తమ నాయకునిగాని జరిగే నష్టం ఏమీ లేదన్నారు. చంద్రబాబు,ఆయన కుమారుడికి దమ్ము ధైర్యం ఉంటే,గుడివాడ వచ్చి తనపై పోటీ చేసి గెలవాలన్నారు.పనికి మాలినోళ్ళగా తాను అనారోగ్యానికి గురయ్యానని,లేదో ఇంకో రక ంగా టీడీపీ పార్టీకి చెందిన ఐటీడీపీ దిగజారుడు రాజకీయాలను చేస్తోందన్నారు.ఆయన టీడీపీ నేతలపై తీవ్ర విమర్శలను కొనసాగిస్తూ చంద్రబాబు,పవన కల్యాణ్ మానసిక వికలాంగులన్నారు.వాళ్ళని వచ్చే ఎన్నికలు తరువాత పిచ్చాస్పత్రిలో చేర్పిస్తామన్నారు. చంద్రబాబుకి రాజకీయాల నుంచి చరమగీతం పాడేంత వరకు ఉంటానంటూ ఆయన పలు పర్యాయాలు పునరుద్ఘాటించారు.

# గిరిజన సంక్షేమ విద్యార్థి మృతిపై హెచ్‌ఎం, వార్డెన్‌లు సస్పెన్షన్

**ప్రభాతవార్త-ఏలూరు:** ఏలూరు జిల్లాలోని పులిరామన్నగూడెం గిరిజన హాస్టల్‌లో జరిగిన విద్యార్థి మృతి పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడితో సహా వార్డెన్, నైట్ వాచ్‌మెన్‌లను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. ఏలూరు జిల్లాలోని బుట్టాయగూడెం మండలం పులిరామన్నగూడెం గ్రామంలో గల గిరిజన సంక్షేమ వసతి గృహంలో గోగుల అఖిల్ వర్ధన రెడ్డి అనుమానాస్పదంగా మృతి చెందడంతో ప్రజాసంఘాలు, బంధువులు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తూ రోడ్డెక్కి ఆందోళన చేపట్టారు. ఈ సమాచారం అందుకున్న ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరి ప్రశాంతి సైతం సంఘటనా స్థలానికి చేరుకుని విద్యార్థి మృతికి గల కారణాలపై ఆరా తీశారు. అయితే విద్యార్థి అఖిల్ మృతి సమాచారం అందుకున్న కలెక్టర్ వెంకటేష్ వెంటనే విచారణకు ఆదేశించారు. అంతేకుండా గిరిజన సంక్షేమ వసతి గృహంలో విధుల్లో నిర్లక్ష్యం వహించారనే కారణంతో గిరిజన సంక్షేమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.చిన గంగరాజు, డిప్యూటీ వార్డెన్ కె.శ్రీనివాస్, నైట్ వాచ్‌మెన్ ఎం.రాజేష్‌లను తక్షణమే సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. విద్యార్థి మృతి విషయంలో ఇప్పటికే పోలీసు అధికారులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారని, నిందితులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించడం జరుగుతుందని స్పష్టం చేశారు. కాగా విద్యార్థి అఖిల్ కుటుంబాన్ని పరామర్శించేందుకు రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖా మంత్రి పీడిక రాజన్న దొర 12వ తేదీ ఏలూరు జిల్లాకు వస్తున్నారు.

# చారుగుండ్ల కొండపై ఎస్‌సి ఎస్‌టి కుల దూషణ కేసు



**జగ్గయ్యపేట, జూలై 11, ప్రభాతవార్త** : ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణానికి చెందిన మాజీ మున్సిపల్ కౌన్సిలర్, వైఎస్ఆర్ కాంగ్రెస్ వాణిజ్య విభాగం నేత చారుగుండ్ల లక్ష్మీనారాయణ (కొండ)పై పట్టణ పోలీసులు ఎస్‌సి ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదుచేశారు. జగ్గయ్యపేట విద్యానగర్ ఆరోలైన్‌లో ఫిష్ ఆంధ్ర చేపల మార్కెట్ నిర్వాహకుడు కరిసే మధు ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదుచేసినట్లు పట్టణ ఎస్ఐ బివి రామారావు తెలిపారు. తన దుకాణం వద్ద సిమెంట్ రోడ్డు పక్కన చిన్న రేకు డబ్బా పెట్టినందుకు పక్కస్థలాన్ని కలిగివున్న చారుగుండ్ల కొండ వచ్చి తనతోపాటు తనవద్ద పనిచేస్తున్న నాగరాజులను కులం పేరుతో కించపరుస్తూ దూషించటంతోపాటు చంపుతానని బెదిరించాడని ఫిర్యాదుచేశారన్నారు. బాధితుడు మధు భయాందోళనకు గురై 1902 స్పందనకు కాల్ చేసి సమాచారం ఇవ్వటంతో సంబంధిత అధికారులు పోలీ స్స్టేషన్‌కు ఫిర్యాదు బదలాయించగా విచారణ జరిపి కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ రామారావు వివరించారు.

# సచివాలయ వలంటీర్ల వ్యవస్థను సమర్ధించిన నీతిఆయోగ్

## రాజకీయ విమర్శలను హుందాగా సంధించే సిఎం జగన్: ఏలూరులో పవన్ వ్యాఖ్యలపై మండిపడ్డ ఎంపి మిధున్ రెడ్డి

**ప్రభాతవార్త-ఏలూరు:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైఎస్సార్సీపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పధకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేర్చేందుకు సిఎం వైఎస్.జగన్మోహనరెడ్డి ఏర్పాటు చేసిన సచివాలయ వాలంటీర్ల వ్యవస్థను కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో వున్న నీతిఆయోగ్ సమర్ధించిందని రాజంపేట ఎంపి, ఉభయ గోదావరి జిల్లాల కో-ఆర్డినేటర్ మిధున్ రెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుం టున్నాయని, 2019వ సంవత్సరంతో పోల్చితే జిడిపి వృద్ధి రేటు కూడా ఎంతో పెరిగిందని చెప్పారు. మంగళవారం ఏలూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపి కోటగిరి శ్రీధర్, మాజీ ఉప ముఖ్య మంత్రి ఆళ్ళనానితో కలిసి మిధున్‌రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో 2024లో జరగబోయే ఎన్నికల్లో వైఎస్.జగన్మోహనరెడ్డిని గెలవనివ్వమని చెబుతున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ముందు తాను ప్రజలకు ఏమి చేయాలనుకుంటు న్నారనేది స్పష్టం చేయాలని చెప్పారు. పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర మొత్తం వైకాపా ప్రభుత్వాన్ని నిందించడానికి, అసత్యాలు ప్రచారం చేయడానికి చేస్తున్నట్లు వుందని, అసలు పవన్ కళ్యాణ్ ప్రజలకు రాబోయే రోజుల్లో ఏం చేస్తారనేది చెప్పకుండా వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారన్నారు. 9వ తేదీన ఏలూరులో జరిగిన బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ టిడిపి అధినేత చంద్రబాబు ఇచ్చిన స్క్రిప్ట్ సరిగా చూసుకుని చదివి వుంటే బాగుండేదని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం వైకాపా ప్రభుత్వ హయాంలో ఏర్పడిన సచివాలయ వ్యవస్థలో పనిచేస్తున్న వాలంటీర్లలో 50 శాతం మంది మహిళలే వున్నారన్న విషయం పవన్ కళ్యాణ్ గమనించాలన్నారు. వాలంటీర్ల వల్లే అసాంఘిక శక్తుల అరాచకాలు పెరుగుతున్నాయనే చౌకబారు మాటలతో వాలంటీర్ల ఆత్మస్థైర్యం దెబ్బతినే విధంగా విమర్శించడం పవన్ కళ్యాణ్‌కు తగదన్నారు. మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ళనాని మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వాలంటీర్లపై చేసిన వ్యాఖ్యలను సరిదిద్దుకోకుండా వాటిని సమర్ధించుకునే ప్రయత్నం చేయడం వాలంటీర్లను మరింత బాధకు గురిచేస్తుందన్నారు. ఈ వ్యవహారం ఎంత మాత్రం సమర్ధనీయం కాదని విమర్శించారు. దేశం మొత్తం ఆంధ్రప్రదేశ్‌లోని వాలంటీర్ల వ్యవస్థను ఆదర్శంగా తీసుకుంటుంటే పవన్ కళ్యాణ్ అవగాహన లోపంతో తూనలాడి మాట్లాడటం సరికాదన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల జడ్పీ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బాయి చౌదరి, ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు, కైకలూరు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు, చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా, వైకాపా నాయకులు పిల్లి సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.



ఏలూరులో మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఉభయగోదావరి జిల్లాల కో-ఆర్డినేటర్ మిధున్ రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ళనాని, చిత్రంలో ఏలూరు ఎంపి శ్రీధర్, ఎమ్మెల్యేలు

# అరాచక పాలనను అంతమొందించేందుకే యువగళం పాదయాత్ర'

## 2 వేల కిలోమీటర్ల మైలు రాయిని ఆవిష్కరించిన నారా లోకేష్

**కావలి(నెల్లూరు), జులై 11 ప్రభాతవార్త:** రాష్ట్రంలో అరాచక పాలనను అంతమొందించడమే లక్ష్యంగా యువగళం పాదయాత్రను చేపట్టడం జరిగిందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తెలిపారు. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి రూరల్ మండలంలోని కొత్తపల్లిలో మంగళవారం వెల్లువెత్తిన ఆనందోత్సాహాల మధ్య 2 వేల కిలోమీటర్ల మైలు రాయి శిలాఫలకం పైలాన్‌ను నారా లోకేష్ పూలవర్షం మధ్య ఆవిష్కరించారు.

ఈ సందర్బంగా ఆయన మాట్లా డుతూ కుప్పంలోని శ్రీ వరదరాజస్వామి పాదాల చెంత తొలి అడుగుతో ప్రారంభమైన యువగళం జనగళమై, మహాప్రభంజనమై అరాచక పాలకుల గుండెల్లో సింహస్వప్నమైందన్నారు.ప్రజల్ని చైతన్య పరుస్తూ తన యువగళం పాదయాత్ర లక్ష్యం దిశగా దూసుకుపోతుందన్నారు. ప్రజల కష్టాల వింటూ కన్నీళ్ల తుడుస్తూ సాగుతున్న నా పాదయాత్ర ఈ రోజు కావలి అసెంబ్లీ నియోజకవర్గం కొత్తపల్లి వద్ద చారిత్రాత్మక 2 వేల కిలోమీటర్ల మజిలీకి చేరుకోవడం జీవితంలో మరుపరాని ఘట్టమన్నారు. ఇందుకు గుర్తుగా కొత్తపల్లిలో ఆక్వా రైతులకు చేయూతనిచ్చే ఫిషరీస్ డెవలప్‌మెంట్ బోర్డును ఏర్పాటు చేస్తానని హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. చారిత్రాత్మక 2 వేల కిలోమీటర్ల మజిలీకి చేరుకోవడంతో మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, టిడిపి పార్టీ సీనియర్ నేతలు, కార్యకర్తల కరతాళధ్వనుల మధ్య నారా లోకేష్‌ని అభినందనలతో ముంచెత్తారు.యువగళంలో రెట్టింపు ఆనందోత్సాహాలు పొంగిపొర్లాయి. యువగళం పాదయాత్ర పూర్తయ్యేంత వరకు నారా లోకేష్ వెంట నిలుస్తామని యువగళం బృందాలు ప్రతిజ్ఞచేశాయి. ఈ శిలాఫలకం పైలాన్ వద్ద పెద్దఎత్తున బాణాసంచా పేల్చి బెలూన్లను ఎగురవేస్తూ కేరింతలు కొట్టారు. ఎన్ని అవరోధాలు ఎదురైనా మొక్కవోని ధైర్యంతో తనవెంట నడుస్తున్న యువగళం బృందాలకు అభినందనలు తెలిపారు. లక్ష్యాన్ని చేరుకునే వరకు ఇదే దూకుడు కొనసాగించాలని యువగళం బృందాలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎన్.అమర్‌నాథ్‌రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పీతల సుజాత, ఎమ్మెల్సీలు దువ్వాడపు రామారావు, భూమిరెడ్డి రాంభూపాల్‌రెడ్డి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శులు బీద రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యేలు బి.సి.జనార్దన్‌రెడ్డి, మీనాక్షి నాయుడు, కావలి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, యువపారిశ్రామికవేత్త, కావ్య కృష్ణారెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, బీద రవిచంద్ర కుటుంబ సభ్యులు, టిడిపి నేతలు, మహిళలు పాల్గొన్నారు.



పైలాన్‌ను ఆవిష్కరిస్తున్న లోకేష్

# జగన్‌ను క్షమాపణ కోరు.. నీ కొడుకును ఎమ్మెల్యేను చేస్తా..

## నేను పాతరోజుల్లోకి వెళ్తే నీవు ఎవరి కోసం కష్ట పడుతున్నావో.. అది ఉండదు : జెసి ప్రభాకర్‌కు హెచ్చరించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

**అనంతపురం, జులై 11 ప్రభాతవార్త బ్యూరో:** గతంలో జెసి ప్రభాకర్‌రెడ్డి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కుటుంబీకులపై చేసిన వ్యాఖ్యల పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి క్షమాపణ కోరితే, తాడిపత్రి ఎమ్మెల్యేగా తాను తప్పుకుని జెసి ప్రభాకర్‌రెడ్డి కొడుకును ఎమ్మెల్యేగా చేస్తానని, తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సూచించారు. అనంతపురం నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో మంగళవారం తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 30 ఏళ్లపాటు జిల్లాలో రాజకీయాలు చేశామని చెప్పుకుంటున్న జెసి ప్రభాకర్‌రెడ్డి, జెసి దివాకర్‌రెడ్డిలు నేడు తమ వయస్సును కూడా మరిచి రానున్న ఎన్నికల్లో తాడిపత్రి టికెట్టు బిసిలకు ఇస్తారన్న భావనతో ఎంతో చిన్న వయస్సు ఉన్న నారా లోకేష్ కాళ్ళ పట్టుకుంటున్నారంటే వారు ఎంతగా దిగజారి పోయారో తెలుస్తోందన్నారు. రాజకీయంగా నీకు, మీ కుటుంబానికి భవిష్యత్తు లేదని భావించే తలుపులు మూసి టీడీపీ నాయకుల కాళ్ల పట్టుకుంటున్నావని ప్రభాకర్‌రెడ్డి వైఖరిపట్ల ఎద్దేవా చేశారు. గతంలోవైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని నీవు ఎలా దూషించావో అప్పట్లో నీ గురించి సోషల్ మీడియాలో ప్రజలు ఏ విధంగా తిట్టారో గుర్తుకు చేసుకోవాలని సూచించారు. నీ కొడుకు రాజకీయ భవిష్యత్తు కోసం నీవు ఇంతలా దిగజారాల్సిన అవసరం లేదని, ముఖ్యమంత్రిని కలిసి క్షమాపణ కోరితే ఆయన కూడా పెద్ద మనస్సుతో నిన్ను క్షమిస్తారని, తాను ఎమ్మెల్యేగా తప్పుకుని నీ కొడుకును తాడిపత్రి ఎమ్మెల్యేగా చేస్తానని సూచించారు. వ్యవసాయ ఆధారిత భీమా తన చీనీ చెట్లకు వచ్చిందని జెసి ప్రభాకర్‌రెడ్డి ఎంతో బాధపడుతున్నాడని వాటికి భీమా మంజూరుకు ఇన్నేళ్ల వయస్సు ఉన్న చీనీ చెట్లకు ఇవ్వాలన్న నిబంధన ఎక్కడా లేదని పేర్కొన్నారు. అసలు వ్యవసాయం గురించి మీకేమి తెలుసని, ఏరోజైనా వ్యవసాయంచేశావా అని జెసి ప్రభాకర్‌రెడ్డిని ఆయన ప్రశ్నించారు. గతంలో లిక్కర్ కేసులు, అక్రమంగా బనాయించింది జెసి కుటుంబీకులేనని, గ్రామాలలో బెల్టు షాపులు నిర్వహించిన చరిత్ర తనదని తనపై బనాయించిన లిక్కర్ కేసులు కూడా కొట్టి వేశారని గుర్తు చేశారు. గతంలో మా అన్న హత్య గురించి మాట్లాడుతున్నావని రానున్న ఎన్నికల్లో ఓడిపోతే నన్ను కూడా ఏదో చేస్తానంటున్నావని, నేనుపాత రోజుల్లోకి వెళ్తే నువ్వు ఎవరికోసం కష్టపడుతున్నావో అది ఉండదని హెచ్చరించారు. నేను రాజకీయాలు పక్కన పెడితే ఎంత వరకైనా వెళ్తానని, టీడీపీలో నిన్ను సపోర్ట్ చేసే నేత ఒక్కరు కూడా ఉండరని, జెసి ప్రభాకర్‌రెడ్డిని హెచ్చరించారు. 2024 ఎన్నికల్లో నీకు ఓటమి అంటే ఏంటో చూపిస్తానని ఘాటుగా హెచ్చరించారు.



# వైద్య ఆరోగ్య శాఖలో ఏసిబి అధికారుల దాడులు:పట్టుబడిన అవినీతి అధికారి

**మంగళగిరి, జూలై 11, ప్రభాతవార్త :** మంగళగిరి ఆటోనగర్‌లోని ఆరోగ్య,కుటుంబ సంక్షేమ కమీషన్ కార్యాలయంలో ఏసిబి అధికారులు దాడులు నిర్వహించారు.ఆటోనగర్ ప్రాంతంలోని ఏపిఐఐసీ భవన్‌లో గల హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆఫీసుపై మంగళవారం గుంటూరు రేంజ్ ఏసిబి అధికారులు దాడులు నిర్వహించారు.ఈ కార్యాలయంలోని ఎస్టాబ్లిష్‌మెంట్ విభాగం సూపరింటెండెంట్ సయ్యద్ లయీక్ అహ్మద్ ఫిర్యాదిదారుడి వద్ద నుండి రూ.16వేలు లంచంగా తీసుకుంటుండగా గుంటూరు రేంజ్ అవినీతి నిరోధక శాఖ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.దీనికి సంబంధించిన వివరాలను గుంటూరు రేంజ్ అవినీతి నిరోధక శాఖ డిఎస్పీలు సత్యానందం,ప్రతాప్‌కుమార్‌లు మీడియ సమావేశంలో వివరాలు వెల్లడించారు. గుం టూరు లోని అరుంధతి నగర్‌కి చెందిన పి.నరేంద్రబాబు, భార్య,మరియు ఏడుగురు ఇతర గ్రేడ్-3 ఏఎన్ఎంల అంతర్ జిల్లాల పరస్పర బదిలీల దరఖాస్తులను ప్రాసెస్ చేయడానికి రూ.40వేలు లంచంగా హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కార్యాలయంలో ఎస్టాబ్లిష్‌మెంట్ విభాగం సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న సయ్యద్ లయీక్ అహ్మద్ డిమాండ్ చేశారు.దీంతో ఫిర్యాదిదారుడు పి.నరేంద్రబాబు ఏసిబి అధికారులను ఆశ్రయించాడు.దీనిపైన కేసు నమోదుచేసుకున్న ఏసిబి అధికారులు పక్కా ప్లాన్ వేసునొకి మంగళవారం ఆకస్మికంగా కార్యాలయానికి వెళ్ళి ఫిర్యాదిదారుడు నరేంద్రబాబు రూ.16 వేలు లంచం ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.

ఈమేరకు నిందిత అధికారిని అవినీతి నిరోధక శాఖ ప్రత్యేక న్యాయస్థానంలో హాజరు పరచనున్నట్లు ఏసిబి డిఎస్పీలు తెలిపారు.



మీడియాకు ముఖం చాటేస్తున్న ఎస్టాబ్లిష్‌మెంట్ విభాగం సూపరింటెండెంట్ సయ్యద్ లయీక్ అహ్మద్

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త



# ఉపాధి జాబ్ కార్డులను అందించండి - జిల్లా కలెక్టర్ ప్రశాంతి



ప్రభాతవార్త గణపవరం: ప్రజలు కోరిన సర్వీసును సకాలంలో ఇవ్వాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి ఆదేశించారు మంగళవారం గణపవరం మండలం గణపవరం నాల్గవ సచివాలయంలో నిర్వహిస్తున్న జగనన్న సురక్ష ప్రత్యేక క్యాంపు ను జిల్లా కలెక్టరు ఆకస్మిక తనిఖీ చేశారు. ఇప్పటి వరకు ఎన్ని ధృవ పత్రాలు జారీ చేశారు, ప్రభుత్వ పథకాలు కోసం ఏమైనా దరఖాస్తులు వచ్చాయా అని జిల్లా కలెక్టరు ఆరా తీశారు. ఈ రోజు 2,057 ధృవ పత్రాలు జారీచేసామని తహశీల్దారు వివరించగా జిల్లా కలెక్టరు సంతృప్తిని వ్యక్తం చేశారు. అవసరమైన చిన్నారులకు ఆధార్ నమోదు చేయాలన్నారు. జగనన్న సురక్ష డెస్క్, సర్వీస్ రిజిస్ట్రేషన్ డెస్క్, వెరిఫికేషన్ డేస్క్, జగనన్నకు చెబుదాం డెస్క్, మెడికల్ క్యాంపు, హెల్ప్ డెస్క్, టోకెన్ రిజిస్ట్రేషన్ డెస్క్ తదితర వాటిని జిల్లా కలెక్టరు పరిశీలించారు. కొన్ని ధృవపత్రాలను ప్రజలకు అందజేసి వారి యోగ క్షేమాలను జిల్లా కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ మనం జారీ చేస్తున్న అన్ని సర్టిఫికెట్ల పై ప్రజలకు అవగాహన కల్పించి మిగతా వాటిపై దృష్టి పెట్టాలన్నారు. శాఖల మధ్య సమన్వయం సాధించడం ద్వారా జగనన్న సురక్ష కింద వచ్చే అర్జీలను పరిష్కారం మరింత సులువు అవుతుందన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో నిబంధనలు ప్రకారం పనిదినాలు పెంచాలన్నారు. అడిగిన ప్రతి ఒక్కరికీ జాబు కార్డులు ఇవ్వాలని, జాబు కార్డులు కలిగి ఉండి పనికి రానివారి కార్డులు



తొలగించాలన్నారు. గ్రామ సభ కు వచ్చే ప్రజలు పట్ల స్నేహపూరిత వాతావరణంలో వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలని జిల్లా కలెక్టరు శ్రీమతి పి.ప్రశాంతి అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు శ్రీమతి పి.లక్ష్మి, యంపిడివో జ్యోతిర్మయి, ప్రజా ప్రతినిధులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు , తదితరులు పాల్గొన్నారు

## కలెక్టరేట్ ను ముట్టడించిన అంగన్వాడీలు

### -36 గంటల మహా ధర్నాలో భాగంగా రాత్రంతా కలెక్టరేట్ వద్ద నిద్రించినాస్పందించని ప్రభుత్వం, అధికారులు.



**ప్రభాతవార్త-ఏలూరు :** అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన 36 గంటల ధర్నా ఏలూరు కలెక్టరేట్ వద్ద తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన జరిగిన మహా ధర్నాకు ఏలూరు జిల్లా నలుమూలల నుండి వేలాది మంది అంగన్వాడీలు తరలి వచ్చారు. గత 36 గంటలుగా కలెక్టరేట్ వద్ద బైఠాయించి అంగన్వాడీలు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. సోమవారం రాత్రి కలెక్టరేట్ వద్ద నిద్రించి వర్షంలో తడుస్తూ తమ నిరసన కొనసాగించారు. అయినప్పటికీ అధికారులు ప్రభుత్వం స్పందించకపోవడంతో అంగన్వాడీలు కలెక్టరేట్ ను ముట్టడించారు. కలెక్టరేట్ రోడ్డు వద్ద పోలీసు వలయాన్ని ఛేదించుకుని కలెక్టర్ కార్యాలయం ప్రధాన గేటు వద్ద బైఠాయించారు జిల్లా అధికారులు వచ్చి తమ సమస్యలపై స్పందించే వరకు కదిలేయలేదని కూర్చున్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు తమ న్యాయమైన డిమాండ్ పరిష్కరించాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని, రాజకీయ వేధింపులు అరికట్టాలని, సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి గ్రాట్యూటీ ఇవ్వాలని, అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని పెద్దపెట్టున నినదించారు. అంగన్వాడీల ఆందోళనకు స్పందించిన జిల్లా రెవెన్యూ అధికారి అంగన్వాడీల వద్దకు వచ్చి వినతిపత్రం తీసుకున్నారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని హామీ ఇచ్చారు. మహాధర్నాలో భాగంగా రెండో రోజు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఇళ్ళ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. అంగన్వాడీలు రాష్ట్రంలోనీ 26 జిల్లాల కలెక్టరేట్లను ముట్టడించి ఆందోళన చేస్తున్నా జగన్ ప్రభుత్వం స్పందించకపోవడం అమానుషమన్నారు. ప్రభుత్వంతోపాటు జిల్లా అధికారులు కూడా కనీసం అంగన్వాడీలను పలకరించి వాళ్ల సమస్యలు తెలుసుకునే ప్రయత్నం చేయకపోవడం బాధాకరమన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలకు భిన్నంగా నాలుగేళ్ల కాలంలో అంగన్వాడీల సమస్యలు పట్టించుకోలేదని విమర్శించారు. నాలుగేళ్లలో నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నా వేతనాలు మాత్రం పెంచలేదన్నారు. శాసనమండలంలో పిడిఎఫ్ పక్షాన అనేకసార్లు అంగన్వాడీల సమస్యలు ప్రస్తావించామని,అయినా ప్రభుత్వం వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని బట్టే చిరుద్యోగులపై జగన్ ప్రభుత్వానికి ఉన్న ప్రేమ తెలుస్తోందని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా జగన్ స్పందించి అంగన్వాడీల వేతనాలు వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ.రవి మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేసే కుట్రలో భాగంగా ఐసిడిఎస్ ను కూడా నిర్వీర్యం చేస్తుందన్నారు. ఐసిడిఎస్ కు బడ్జెట్ కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేశారు. ధర్నాలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ లింగరాజు, ప్రధాన కార్యదర్శి డివిప్వీడి ప్రసాద్, అంగన్వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి పి.భారతిలు మాట్లాడుతూ తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో ఎంతటి పోరాటానికైనా సిద్ధమని ప్రకటించారు. అంగన్వాడీలంతా నిరవధిక సమ్మెకు కూడా సిద్ధమై ఉండాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పివి రామకృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కే.లెనిన్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జి.సూర్యకిరణ్, ఐద్వా జిల్లా కార్యదర్శి పి. హైమావతి, మెడికల్%డ%హెల్త్ యూనియన్ గోవింద్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎన్.నరసింహ లు మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన సమస్యల పరిష్కారానికి తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు కే.విజయలక్ష్మి, టి.మాణిక్యం, పిఎల్ ఎస్.కుమారి, విమల, మీనా, రాజకుమారి, తులసి సరోజిని, బీజేఎన్ కుమారి, రాజమణి, పుష్ప, లత సిఐటియు జిల్లా నాయకులు బి.సోమయ్య, జి.రాజు, కెవికెఎస్ ప్రసాద్, నారపల్లి రమణారావు ,ఎస్ రాంబాబు ,ఎం నాగమణి, వి సాయిబాబు, జై గోపి, బి.జగన్నాథం తదితరులు నాయకత్వం వహించారు.



## కష్టపడండి..... మీరే మా సారధులు

### గృహ సారధుల సమావేశంలో ముదు నూరి



ప్రభాతవార్త నరసాపురం : గృహసారథులు కష్టపడి పనిచేసి పార్టీని ప్రజల్లో మరింతగా పటిష్ట పరిచే చర్యలకు నడుం బిగించాలని ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు అన్నారు మంగళవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు పార్టీ కన్వీనర్లకు గృహ సారధులకు పార్టీ భీమావస్తు కల్పిస్తుంది అన్నారు ప్రతి 50 కుటుంబాలకు ఇద్దరు చెప్పిన వెళ్లి వారి పాలనాపరమైనటువంటి సమస్యలను అడిగి తెలుసుకునే వాటిని వారించాలన్నారు ప్రతి ఇంటికి వెళ్లి లబ్ధిదారుల యొక్క అభిప్రాయాలను వారి ఇబ్బందులను తెలుసుకునే నమోదు చేయాలన్నారు.



## కాళీపట్నం భూముల సమస్యను పరిష్కరిస్తాం

మొగల్తూరు: ప్రభాతవార్త : కాళీపట్నం జమీందారీ భూములను రైతులు, ప్రజలు మనోభావాలకు అనుగుణంగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టరు శ్రీమతి పి.ప్రశాంతి అన్నారు ... మంగళ వారం మొగల్తూరు మండలం మొగల్తూరు తహశీల్దారు కార్యాలయంలో కాళీపట్నం జమీందారీ భూములు పై అధికారులు, కాళీపట్నం రైతులతో జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి తో కలసి జిల్లా కలెక్టరు సమావేశం నిర్వహించారు. జమీందారీ భూములు మొత్తం ఎన్ని ఎకరాలు, రైతులు స్వాధీనంలో వున్నవి ఎన్ని ఎకరాలు తదితర వివరాల దస్త్రాలను జిల్లా కలెక్టరు పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టరు రైతులతో మాట్లాడుతూ కాళీపట్నం జమిందారు భూముల సమస్యను రైతులు మనోభావాలకు అనుగుణంగా శాంతియుత వాతావరణంలో పరిష్కరించుటకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. హాజరు అయిన ప్రతి రైతు



అభిప్రాయాలను జిల్లా కలెక్టరు శ్రీమతి పి.ప్రశాంతి తెలుసుకున్నారు. ఈ సందర్భంలో సబ్ కలెక్టరు యం. సూర్య తేజ, మండల ప్రత్యేక అధికారి, ఏపిడి విజయలక్ష్మి, తహశీల్దారు శ్రీమతి జి.అనితా కుమారి, సంబంధిత అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## చినుకు పడితే చిత్తడి చిత్తడే

చాట్రాయి, జులై 11, ప్రభాతవార్త : చాట్రాయి మండలంలో రోడ్లు అద్వానంగా తయారయ్యాయి. కొద్దిపాటి చినుకులకే రోడ్లన్నీ చిత్తడి చిత్తడిగా తయారవుతున్నాయి. చాట్రాయి నుండి జనార్ధనవరం వెళ్లే రోడ్లో గొల్లగూడెం వద్ద గోతులుమయంగా రోడ్డు అని ప్రభాతవార్త ప్రచురించగా తారు రోడ్డుపై ఉన్న గోతులలో మట్టి పోయించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిగురు మట్టి కావడంతో కొద్దిపాటి వర్షానికి వాహనాలు జారిపోతున్నాయని ద్విచక్ర వాహనాల రాకపోకల సైతం ఇబ్బందికరంగా మారడంతో ప్రజలు బోరుమంటున్నారు. ద్విచక్ర వాహనంపై స్పీడుగా తెలియకుండా వస్తే ఆ వాహనం మెలికలు తిరిగి పడిపోతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భారీ వాహనాలు కూడా పక్కకు జరిగిపోతున్నాయని ప్రజలు తెలియజేస్తున్నారు. గోతులు పూడ్చమని వేడుకుంటే ప్రమాదాలు జరిగే విధంగా మట్టి పోశారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ విధంగా తారు రోడ్డుపై మట్టి పోసిన



సందర్భం ఎక్కడ లేదని ఇది కొత్తగా చూస్తున్నామని పలువురు తెలియజేస్తున్నారు. చినుకు పడినప్పుడల్లా నిత్యం వాహనాలు కిందపడి ప్రమాదాలకు గురవుతున్నారనితెలియజేస్తున్నారు. అదేవిధంగా మండలంలో పలు గ్రామాల్లో అంతర్గత రహదారులు అద్వానంగా తయారయ్యాయని పంచాయతీ అధికారులు పట్టించుకునే పరిస్థితిలో లేరని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కావున ఉన్నతాధికారులు దీనిపై స్పందించాలని పలువురు కోరుతున్నారు.

# దారుణ హత్యకు గురైన గిరిజన విద్యార్థి




బుట్టాయగూడెం, జులై 11, ప్రభాతవార్త : బుట్టాయగూడెం మండలం పులిరామన్నగూడెంలోని గిరిజన సంక్షేమ వసతి గృహంలో ఉంటూ నాల్గవ తరగతి చదువుకుంటున్నఉ విద్యార్థి గోగుల అఖిల్ (11)ను గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారని బుట్టాయగూడెం పోలీసులకు ఫిర్యాదు అందింది. సోమవారం అర్ధరాత్రి 12 గంటల తర్వాత విద్యార్థి హత్యకు గురైనట్లు తెలుస్తోంది. ఎవరు ఎందుకు హత్య చేశారో కారణాలు తెలియవలసి ఉంది. మంగళవారం ఈ విద్యార్థి హత్య ఉ దంతాన్ని ఛస్త్రదించడానికి డాగ్ స్క్వాడ్‌ను రప్పించారు. ఘంటనా స్థలానికి పోలీసు, రెవెన్యూ అధికారులు చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. ఇదిలా ఉండగా, పులిరామన్నగూడెం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల ఎదుట ప్రజాసంఘాలు ఆందోళన చేపట్టారు. విద్యార్థి మృతికి కారుకులైన డీడీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వార్డెన్, వాచ్‌మెన్‌లను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టారు. పోలవరం మాజీ ఎమ్మెల్యే మొడియం శ్రీనివాస్ వసతి గృహానికి వచ్చి, విద్యార్థి చనిపోయిన ప్రాంతాన్ని పరిశీలించారు. మృతునికి తల్లిదండ్రులను ఆయన పరామర్శించారు. రాష్ట్రంలోని అన్ని హాస్టల్స్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థి మృతిపై అధికారులు సత్వరమే దర్యాప్తు జరిపి నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. ఐటీడీఏ పీవో సత్యనారాయణ, ఎంపీడీవో వేణుగోపాలరెడ్డి, తహసీల్దార్ పోలీస్ ఎస్పై, సీఐలు వచ్చి మృతుడు ఏ విధంగా చనిపోయింది పరిశీలించారు. పౌర హక్కుల జిల్లా సంఘం ఉపాధ్యక్షుడు శ్యాంబాబు విద్యార్థి మృతికి కారుకులైన వారిని వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. కాగా, సంఘటనా స్థలాన్ని ఏలూరు జిల్లా ఎస్పీ మేరీ కిరణ్ పరిశీలించారు. నాలుగు ప్రత్యేక బృందాలతో దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్పీ మేరీ కిరణ్ తెలిపారు.

**ఎమ్మెల్యే బాలరాజు దిగ్భ్రాంతి :**

పులిరామన్నగూడెం గిరిజన హాస్టల్ విద్యార్థి అఖిల్ మృతి పట్ల పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో, పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడి ఇటువంటి దారుణ హత్యకు పాల్పడిన నిందితులను వెంటనే కఠినంగా శిక్షించాలని కోరారు. విద్యార్థుల భద్రత పట్ల నిర్లక్ష్యం వహించిన హాస్టల్ వార్డెన్, హెడ్మాస్టర్‌లపై చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థి తల్లిదండ్రులకు సానుభూతిని తెలిపారు. ప్రభుత్వం తరపున అన్ని విధాల ఆదుకుంటామని, నిందితులకు తీవ్రంగా శిక్షిస్తామని హామీనిచ్చారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి మృతుని కుటుంబాన్ని ఆదుకుంటామన్నారు. విద్యార్థి అఖిల్ మృతదేహాన్ని సందర్శించి, వివరాలు తెలుసుకోవాలని ఎమ్మెల్యే బాలరాజు వైసీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు ఆదేశించారు.

**హెడ్మాస్టర్...వార్డెన్‌లపై సస్పెన్షన్**

పులిరామన్నగూడెం గిరిజన హాస్టల్ విద్యార్థి గోగుల అఖిల్‌రెడ్డి హత్యోందతంపై విచారణకు, దోషులను పట్టుకోవడానికి, కేసును ఛేదించడానికి నాలుగు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేశామని ఏలూరు జిల్లా ఎస్పీ మేరీ కిరణ్ తెలిపారు. ఆమె పులి రామన్నగూడెం మంగళవారం విచ్చేసి మృతదేహం ఉన్న ప్రాంతాన్ని పరిశీలించారు. ఆ విద్యార్థి ఏ విధంగా మృతి చెందాడనే ప్రాథమికంగా అడిగి తెలుసుకున్నారు. ఈ విద్యార్థి



మృతితో ఆధారాలు కోసం డాగ్ స్క్వాడ్ వచ్చినా, వర్షం కురవడంతో సమాచారాన్ని సేకరించలేకపోయిందని తెలుస్తోంది.

**హెచ్‌ఎంతో సహా వార్డెన్ సస్పెన్షన్ :**

విద్యార్థి మృతి సంఘటనతో గిరిజన ఆశ్రమ పాఠశాల హెడ్మాస్టర్ మూలెం గంగరాజును, హాస్టల్ వార్డెన్ శ్రీనివాసరెడ్డి, వాచ్‌మెన్ ముగ్గుర్ని గిరిజన సంక్షేమ శాఖ డీడీ శ్రీనివాసనాయుడు సస్పెన్షన్ చేసినట్లు తెలిసింది. ఈ విద్యార్థి మృతితో బుట్టాయగూడెం మండల శాఖాధికారులు, పోలీసు అధికారులు, రెవెన్యూ అధికారులు వచ్చి విచారణలో పాల్గొన్నారు. జంగారెడ్డిగూడెం ఆర్డీవో ఝాన్సీరాణి ఉదయమే వచ్చి విచారించారు. ఇదిలా ఉండగా, బుధవారం జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ పులిరామన్నగూడెం రానున్నట్టు తెలిసింది.

**గిరిజన సంక్షేమ విద్యార్థి మృతిపై హెచ్‌ఎం, వార్డెన్లు సస్పెండ్**

ఏలూరు జిల్లాలోని పులిరామన్నగూడెం గిరిజన హాస్టల్లో జరిగిన విద్యార్థి మృతి పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడితో సహా వార్డెన్, నైట్ వాచ్మెన్లను సస్పెండ్ చేస్తూ ఏ జిల్లా కలెక్టర్ కె.ప్రసన్న వెంకటేష్ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. ఏలూరు జిల్లాలోని బుట్టాయగూడెం మండలం పులిరామన్నగూడెం గ్రామంలో గల గిరిజన సంక్షేమ వసతి గృహంలో గోగుల అఖిల్ వర్ధన రెడ్డి అనుమానాస్పదంగా మృతి చెందడంతో ప్రజాసంఘాలు, బంధువులు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తూ రోడ్డెక్కి ఆందోళన చేపట్టారు. ఈ సమాచారం అందుకున్న ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరి ప్రశాంతి సైతం సంఘటనా స్థలానికి చేరుకుని విద్యార్థి మృతికి గల కారణాలపై ఆరా తీశారు. అయితే విద్యార్థి అఖిల్ మృతి సమాచారం అందుకున్న కలెక్టర్ వెంకటేష్ వెంటనే విచారణకు ఆదేశించారు. అంతేకుండా గిరిజన సంక్షేమ వసతి గృహంలో విధుల్లో నిర్లక్ష్యం వహించారనే కారణంతో గిరిజన సంక్షేమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.చిన గంగరాజు, డిప్యూటీ వార్డెన్ కె.శ్రీనివాస్, నైట్ వాచ్మెన్ ఎం.రాజేష్ లను తక్షణమే సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. విద్యార్థి మృతి విషయంలో ఇప్పటికే పోలీసు అధికారులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారని, నిందితులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించడం జరుగుతుందని స్పష్టం చేశారు. కాగా విద్యార్థి అఖిల్ కుటుంబాన్ని పరామర్శించేందుకు రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖా మంత్రి పీడిక రాజన్న దొర 12వ తేదీ ఏలూరు జిల్లాకు వస్తున్నారు.

## వాలంటీర్ల వ్యవస్థను సమర్ధించిన నీతిఆయోగ్

- -పథకాల అమలులో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్న ఏపి
- -పవన్ ముందు నువ్వెక్కడనుండి పోటీ చేస్తావో స్పష్టంచేయ్
- -రాజకీయ విమర్శలను హుందాగా సంధించే సిఎం జగన్
- -ఏలూరులో పవన్ వ్యాఖ్యలపై మండిపడ్డ ఎంపి మిధున్ రెడ్డి



**ప్రభాతవార్త-ఏలూరు :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైఎస్సార్సీపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేర్చేందుకు సిఎం వైఎస్.జగన్మోహనరెడ్డి ఏర్పాటు చేసిన సచివాలయ వాలంటీర్ల వ్యవస్థను కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో వున్న నీతిఆయోగ్ సమర్ధించిందని రాజంపేట ఎంపి, ఉభయ గోదావరి జిల్లాల కో-ఆర్డినేటర్ మిధున్ రెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ ను ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని, 2019వ సంవత్సరంతో పోల్చితే జిడిపి వృద్ధి రేటు కూడా ఎంతో పెరిగిందని చెప్పారు. మంగళవారం ఏలూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపి కోటగిరి శ్రీధర్, మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ళనానితో కలిసి మిధున్రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో 2024లో జరగబోయే ఎన్నికల్లో వైఎస్. జగన్మోహనరెడ్డిని గెలవనివ్వమని చెబుతున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ముందు తాను ప్రజలకు ఏమి చేయాలనుకుంటున్నారనేది స్పష్టం చేయాలని చెప్పారు. పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర మొత్తం వైకాపా ప్రభుత్వాన్ని నిందించడానికి, అసత్యాలు ప్రచారం చేయడానికి చేస్తున్నట్లు వుందని, అసలు పవన్ కళ్యాణ్ ప్రజలకు రాబోయే రోజుల్లో ఏం చేస్తారనేది చెప్పకుండా వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారన్నారు. 9వ తేదీన ఏలూరులో జరిగిన బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ టిడిపి అధినేత చంద్రబాబు ఇచ్చిన స్క్రిప్ట్ సరిగా చూసుకుని చదివి వుంటే బాగుండేదని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం వైకాపా ప్రభుత్వ హయాంలో ఏర్పడిన సచివాలయ వ్యవస్థలో పనిచేస్తున్న వాలంటీర్లలో 50 శాతం మంది మహిళలే వున్నారన్న విషయం పవన్ కళ్యాణ్ గమనించాలన్నారు. వాలంటీర్ల వల్లే అసాంఘిక శక్తుల అరాచకాలు పెరుగుతున్నాయనే చౌకబారు మాటలతో వాలంటీర్ల ఆత్మస్థైర్యం దెబ్బతినే విధంగా విమర్శించడం పవన్ కళ్యాణ్ కు తగదన్నారు. రాజకీయాల్లో ప్రతిపక్షం అనేది తప్పకుండా వుండాలని, అయితే ఆ ప్రతిపక్షం చేసే విమర్శలు ఎంతో హుందాగా వుండాలే తప్ప దిగజారుడు మాటలు కాకూడదన్నారు. సిఎం వైఎస్.జగన్మోహనరెడ్డి ఎంతో హుందాతనమైన రాజకీయ విమర్శలు చేస్తారే తప్ప పవన్ కళ్యాణ్ దిగజారుడు అస్త్రాలు సంధించరన్నారు. రాబోయే ఎన్నికల్లో వైకాపాను గెలవనివ్వమని చెబుతున్న పవన్ కళ్యాణ్ అసలు రాష్ట్రంలో ఎక్కడ నుండి పోటీ చేస్తారనేది ముందు ప్రజలకు చెప్పడంతో పాటు 35 నియోజకవర్గాల్లో అభ్యర్థులను ప్రటించాలని చెప్పారు. ఏలూరు సభ నుండి సిఎం జగనన్ను ఏకవచనంతో పిలుస్తానని చెప్పడం వల్ల సిఎం స్థానంలో వున్న జగన్మోహనరెడ్డి గౌరవమేమి తగ్గిపోదని, ఆ పదాలు ఉచ్చరించే వ్యక్తులు గౌరవాలే తగ్గుతాయనే విషయాన్ని పవన్ కళ్యాణ్ గుర్తెరగాలని చెప్పారు. పవన్ కళ్యాణ్ అవగాహన లేకుండా చేసే విమర్శలపై త్వరలో ప్రజలే బుద్ధి చెబుతారని విమర్శించారు. దేశ చరిత్రలోనే ఏపి ప్రభుత్వం ఎంతో పారదర్శకంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. 2019వ సంవత్సరం నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వ్యవసాయం వెనుకబడి వుండగా ప్రస్తుతం వైకాపా ప్రభుత్వ హయాంలో దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని చెప్పారు. పారిశ్రామిక రంగం అభివృద్ధికి, వ్యాపారాల కోసం ఎంఎస్ఎంఇ పార్కులు సిఎం జగన్ కృషి వల్లే నిర్మాణమవుతున్నాయన్నారు. జగనన్న సురక్ష పేరుతో ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సేవలు మరింత చేరువ చేశారన్నారు. అయితే రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని పక్కన పెట్టి ప్రతిపక్షాలు రకరకాల దూషణలతో ముందుకు వె ళుతున్నాయని విమర్శించారు. మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ళనాని మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వాలంటీర్లపై చేసిన వ్యాఖ్యలను సరిదిద్దుకోకుండా వాటిని సమర్ధించుకునే ప్రయత్నం చేయడం వాలంటీర్లను మరింత బాధకు గురిచేస్తుందన్నారు. ఈ వ్యవహారం ఎంత మాత్రం సమర్ధనీయం కాదని విమర్శించారు. దేశం మొత్తం ఆంధ్రప్రదేశ్లోని వాలంటీర్ల వ్యవస్థను ఆదర్శంగా తీసుకుంటుంటే పవన్ కళ్యాణ్ అవగాహన లోపంతో తూనలాడి మాట్లాడటం సరికాదన్నారు. రాష్ట్రంలో ప్రజలు బాగుంటే ఏ సీఎం జగన్మోహనరెడ్డి ఆధ్వర్యంలోని వైకాపా ప్రభుత్వం పటిష్టం అవుతుందని భావించిన పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడులు లేనిపోని అవాస్తవ ప్రచారాలు చేసి బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఏపిలోని వాలంటీర్ల వ్యవస్థను నీతిఆయోగ్ సమర్ధించడం వల్ల సిఎం జగన్ ను ప్రజలు ఆశీర్వదిస్తారన భయంతోనే కా కావాలని పవన్ కళ్యాణ్ అవగాహన లోపంతో అధ్యయనం చేయకుండా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. వాలంటీర్లు అందించే సేవలను చూసి ప్రతీ ఒక్కరూ వారిని కుటుంబ సభ్యులుగా స్వీకరిస్తున్నారని చెప్పారు. క్షేత్రస్థాయిలో ఎంతో గొప్ప సేవలు అందిస్తున్న వాలంటీర్లను అసాంఘిక శక్తులతో పోల్చడాన్ని బట్టి చూస్తుంటే పవన్ కళ్యాణ్ తన వ్యక్తిత్వాన్ని ప్రదర్శిస్తున్నట్లు వుందని విమర్శించారు. ఇప్పటికైనా పవన్ కళ్యాణ్ తన వైఖరిని మార్చుకుని మాట్లాడాలని, పవన్ కు మానవత్వం వుంటే వాలంటీర్ల పై చేసిన వ్యాఖ్యలను ఏ విధంగా సరిదిద్దుకుంటారనేది పవన్ విజ్ఞతకే విడిచిపెడుతున్నామని ఆళ్ళనాని చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల జడ్పీ చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ, దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బాయి చౌదరి, ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు, కైకలూరు ఎ. ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు, చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా, వైకాపా నాయకులు పిల్లి సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ సమస్యలపై మంత్రివర్గ సమావేశంలో నిరుద్యోగ సమస్యలపై చర్చించాలి

లింగపాలెం మండలం తర్వాత జులై 11.. జరిగే మంత్రివర్గ సమావేశంలో ఈ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ సమస్యలపై చర్చించాలని అఖిలభారత యువజన సమైక్య జిల్లా కోకన్వీనర్ తో ర్లపాటి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈరోజు చింతలపూడి సిపిఐ కార్యాలయంలో రాజు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరిలో జాబ్ కాలెండర్ విడుదల చేస్తామని చెప్పిన ప్రభుత్వం నాలుగు సంవత్సరాలు గడిచిన ఇప్పటికీ విడుదల చేయలేదని రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల 32 వేల ఉద్యోగాలు సచివాలయంలో ఖాళీగా ఉన్న పశుసంవర్ధక శాఖలోని 20వేల ఉద్యోగాలు అదేవిధంగా వివిధ శాఖలో ఖాళీగా ఉన్న 10000 ఉద్యోగాలు గ్రూప్ వన్ గ్రూప్ టు ఉద్యోగాలను పెంచి వాటిని భర్తీ చేయాలని లేని పక్షంలో నిరుద్యోగ భృతి నెలకు పదివేల రూపాయలు ఇవ్వాలని ఈ నిరుద్యోగ సమస్యలపై రేపు జరిగే క్యాబినెట్లో వీటిపై చర్చించాలని అఖిల భారత యువజన



సమైక్య ఏఐవైఎఫ్ డిమాండ్ చేస్తుందని తెలిపారు ఈ విలేకరుల సమావేశంలో ఏఐవైఎఫ్ నాయకులు బొల్లవరపు విజయ్ శేఖర్ నక్క వంశీ తదితరులు ఉన్నారు

# నారా లోకేష్ 2000 కిలో మీటర్లు పూర్తి చేసిన సందర్భంగా పాదయాత్ర పొత్తూరి

మొగల్తూరు జూలై 11 ప్రభాతవార్త : తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనయుడు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఇటీవల ప్రవేశపెట్టిన యువ గళం పాదయాత్ర నేటికీ 2000, కిలోమీటర్ల పూర్తి చేసుకున్న సందర్భంగా సంఘీభావం గా మొగల్తూరు మండలం మొగల్తూరు గుబ్బల నాగరాజు కాంప్లెక్స్ నుండి నెంబర్ వన్ పాఠశాల వరకూ మంగళవారం నరసాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో నరసాపురం మండలం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, మొగల్తూరు మండల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులతో కలిసి సుమారు మూడు కిలోమీటర్లు వరకు



పాదయాత్ర నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి అయిన నరసాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అబ్జర్వ్ గుత్తుల సాయి , నరసాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికలెప్పుడొచ్చినా వైసీపీని ఓడిస్తాం...!



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : ఎన్నికలు ఎప్పుడు పెట్టినా వైసీపీని ఓడించడానికి టీడీపీ సిద్ధంగా ఉందని మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీరామకృష్ణ అన్నారు. జంగారెడ్డిగూడెంలో మంగళవారం టీడీజీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ రెండు వేల కిలో మీటర్ల పాదయాత్ర పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానిక నిర్మల ఆసుపత్రి నుంచి అశ్వారావుపేట రోడ్డులో ఉన్నఉ ఎన్టీఆర్ విగ్రహం వరకు వందలాది మంది పార్టీ నాయకులు, కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. పట్టణ టీడీపీ అధ్యక్షుడు రావూరి కృష్ణ అధ్యక్షతన సభ జరిగింది. సభలో మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీరామకృష్ణ మాట్లాడుతూ లోకేష్ పాదయాత్ర ఘన విజయం సాధించడంతో సీఎం జగన్ రెండుసార్లు ఢిల్లీ వెళ్ళి ప్రధాని మోడీని కలిసి ఆయనకు మద్దతు ఇస్తానని చెప్పివచ్చారన్నారు. చంద్రబాబు పాదయాత్రలో రాబోయే ఎన్నికలకు ఆరు పాయింట్లతో మేనిఫెస్టోను ప్రకటించేటప్పటికి వైసీపీ కుదేలైందన్నారు. దసరా నాటికి పూర్తి స్థాయిలో టీడీపీ ఎన్నికల ప్రణాళిక రానుందన్నారు. దీంతో జగన్ పార్టీలో ఎమ్మెల్యేలు ఎన్నికల్లో నిలబడటానికి ఎవరూ ముందుకు రారన్నారు. లోకేష్‌బాబు అనర్గళంగా మాట్లాడగలిగితే సీఎం జగన్ చూసి చదువుతారని ఎద్దేవా చేశారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీకి ఘన విజయం చేకూరుతుందన్నారు. సభలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్‌చంద్రశేషు, మండల పార్టీ అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ, పట్టణాధ్యక్షుడు రావూరి కృష్ణ, పగడం సౌభాగ్యవతి తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు మండవ లక్ష్మణరావు, పరిమి సత్తిపండు, జగ్గవరపు ముత్తారెడ్డి చిట్టిబోయిన రామలింగేశ్వరరావు, ఆకుమర్తి రామారావు,తూటికుంట రాము, పాతూరి అంబేడ్కర్, బొబ్బర రాజ్‌పాల్ కుమార్, ఆశావహులు సొంగా రోషన్‌కుమార్, బొమ్మాజీ అనిల్, అల్లూరి రామకృష్ణ, పలువురు సర్పంచ్‌లు, ఎమ్పీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కాగా, ఒక పక్క వర్షం కురుస్తున్నా సొంగా రోషన్‌కుమార్ యువసేన కార్యకర్తలతో పాల్గొనడం విశేషం.

# జంగారెడ్డిగూడెంలో వలంటీర్ల ధర్నా

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలో మంగళవారం పవన్ కళ్యాణ్ వలంటీర్ల పై చేసిన ఆరోపణలకు క్షమాపణ చెప్పాలంటూ స్థానిక పాత బస్టాండ్ వద్ద వలంటీర్లు ధర్నా నిర్వహించారు. పవన్ కళ్యాణ్ చిత్ర పటాలను దగ్ధం చేశారు. పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై క్షమాపణ చెప్పకపోతే రాస్తారోకో, ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వలంటీరుష్ట్ర గంజి వసుంధర, చంద్రకళ, షేక్ యాస్మిన్, కొడెల్లి వెంకటలక్ష్మి, కోడెల శ్రీనివాసరావు, దోసూరు శ్రీను, రాంబాబు, వీరాంజనేయులు, సోమరాజు, పట్టణ వైసీపీ అధ్యక్షుడు



పిపిఎన్.చంద్రరావు, మున్సిపల్ వైస్‌చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, కౌన్సిలర్లు నేకూరు కిషోర్, దిర్శిపాము ధనలక్ష్మి, సంకు సురేష్, చిప్పాడ వెంకన్న, పంది రాజా తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న సురక్షతో ప్రజలకు మేలు : కర్రి భాస్కరరావు

తాడేపల్లిగూడెం,జూలై11,ప్రభాతవార్త : జగనన్న సురక్షతో ప్రజలకు మేలు జరుగుతుందని మునిసిపల్ మాజీ వైస్ ఛైర్మన్, టు టౌన్ వార్డు సచివాలయాల కన్వీనర్ కర్రి భాస్కరరావు అన్నారు. స్థానిక కాపు కళ్యాణ మండపంలో పట్టణంలోని 13,14,15 వార్డులకు సంబంధించిన జగనన్న సురక్ష శిబిరం మంగళవారం నిర్వహించారు. మునిసిపల్ కమిషనర్ డాక్టర్ అనపర్తి శామ్యూల్ ఆధ్వర్యం వహించారు. ఈ సందర్భంగా కర్రి భాస్కరరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఎంతో దూరదృష్టితో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని రూపొందించారన్నారు. అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని, ప్రతీ కుటుంబానికి అవసరమైన ధృవపత్రాలు ఉచితంగా అందజేయాలని ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. జగనన్న సురక్ష వలన ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. శిబిరాలకు వస్తున్న జనం వారి అవసరాలు తీరుతుండడంతో ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. అధికారులు ప్రజల మధ్యకు వచ్చి ప్రభుత్వ సేవలు అందించడంతో ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువ అవుతుందన్నారు. వన్‌టౌన్ వార్డు సచివాలయాల కన్వీనర్ కొలుకులూరి ధర్మరాజు



మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవదాయ,ధర్మాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ ఆదేశాల మేరకు పట్టణంలో జగనన్న సురక్ష కార్యక్రమం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే పలు వార్డుల్లో జగనన్న సురక్ష శిబిరాలు జరిగాయని, వేలాది మందికి అవసరమైన వివిధ రకాల ధృవ పత్రాలను ఉచితంగా అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ స్పెషల్ ఆఫీసర్ దాసరి సావిత్రి, వార్డు ఇన్‌ఛార్జులు తెన్నేటి జగ్జీవన్, నీరుకొండ పండు, మిద్దె ఆదినారాయణ, మార్నీడి వెంకన్న, దూద్ బాషా, పత్యాల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గన్నారు.

# ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం

పెనుమంట్ర, జులై-11, ప్రభాతవార్త: మండలం లోని ఆలమూరులో ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డా. వుందిర్తి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబ నియంత్రణ పద్ధతులు గురించి ప్రజలకు అవగాహన తెలియజేస్తూ చిన్న కుటుంబం చింతలేని కుటుంబం అని తెలియజేశారు. జనాభా పెరుగుదల ఆర్థిక సంక్షోభానికి దారితీస్తుందని ఒకరు ముద్దు లేదా అసలే వద్దు అనే నినాదం ప్రజలు ఎప్పుడైతే అందుకుంటారో అప్పుడు ప్రతి కుటుంబం సంతోషంగా ఆరోగ్యంగా ఆర్థిక సంక్షోభం లేకుండా సంతోషంగా జీవితాన్ని గడపవచ్చు అని వైద్యులు తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో భాగంగా కుటుంబ నియంత్రణ పద్ధతులను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డా. కొడాలి ప్రదీప్ కుమార్, ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్లు పెద్దిరావు, నాని బాబు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట శిబిరంపై పోలీసులు మెరుపు దాడి


కలిదిండి జులై 11 (ప్రభాతవార్త) : కలిదిండి మండలం సున్నంపూడిలో మంగళవారం పోలీసులు పేకాట శిబిరంపై దాడి చేశారు. పేకాట ఆడుతున్న ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ. 2100 నగదు స్వాధీనం చేసుకుందామని ఎస్ఐ ప్రియ కుమార్ తెలిపారు. మండలంలో ఎక్కడైనా పేకాట నిర్వహిస్తున్నట్లు సమాచారం తెలిస్తే ప్రజలు తెలపాలని, వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు.

# జంగారెడ్డిగూడెంలో పైపు లైన్‌కు శంకుస్థాపన



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పట్టణంలో గత 30 ఏళ్ళుగా ఎన్నో ప్రభుత్వాలు, ఎన్నో పాలకవర్గాలు మారినా అభివృద్ధికి నోచుకోలేదని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో గత నాలుగేళ్ల కాలంలో పట్టణంఎంతో అభివృద్ధి చెందిందని మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి అన్నారు. మంగళవారం స్థానిక 14వ వార్డులో రూ. 6లక్షలతో డ్రింకింగ్ వాటర్ పైపు లైన్, రూ. 2లక్షలతో డ్రెయిన్ నిర్మాణానికి ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ నాగలక్ష్మి మాట్లాడుతూ జంగారెడ్డిగూడెంలో దీర్ఘకాలంగా ఉన్న రోడ్లు, డ్రెయిన్లసౌకర్యానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ తాతకుంట్ల నాగలక్ష్మి, వైసీపీ నాయకులు బత్తిన చిన్న, కేఎస్ఆర్.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమం ప్రధాన ఉద్దేశం జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి



మొగల్తూరు జూలై 11 ప్రభాతవార్త : అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు దూరం అవ్వకుండా చూడాలని జగనన్న కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ రామ్ సుందర్ రెడ్డి అన్నారు మంగళవారం మొగల్తూరు మండలం ముత్యాలపల్లి మోడీ గ్రామంలో మూడు నాలుగు సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని జిల్లా జాయింట్ ఎస్ రామ్ సుందర్ రెడ్డి ఆకస్మిక తనిఖీలు చేసారు. ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు మాట్లాడుతూ చిన్నచిన్న సాంకేతిక కారణాలతో సంక్షేమ పథకాలు అందని అర్హులందరికీ సమగ్రంగా, సంపూర్ణంగా సంక్షేమ పథకాలను సంతృప్తికర స్థాయిలో అందించ డమే జగనన్న సురక్ష కార్యక్రమ ప్రధాన ఉద్దేశం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా వాలంటీర్లు గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ఆ కుటుంబానికి ఏమైనా సర్టిఫికెట్లు కావాలా, ఏమైనా సాంకేతిక సమస్యలు ఉన్నాయా తెలుసుకొని, సచివాలయాల్లో తెలిపి పరిష్కరించి జగనన్న సురక్ష శిబిరాల్లో అందిస్తారని చెప్పారు. ఏ ఒక్క కారణంతో కూడా అర్హులు ప్రభుత్వ పథకాలకు దూరం కాకూడదని వారి గడప వద్దకే ప్రభుత్వ సేవలు అందిస్తున్నట్లు అన్నారు అలాగే మొగల్తూరు సచివాలయం పరిధిలో 350 పైగా సర్వీసులను అందిస్తున్నట్లు తెలిపారు జగనన్న సురక్షకు అను సంధానంగా జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సురక్ష శిబిరాల్లో ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్లతో పాటు వారి సమస్యలను జగనన్నకు చెబుదాం పోర్టల్ లో నమోదు చేస్తూ పరిష్కరించేందుకు చర్యలు చేపట్టమన్నారు. జగనన్నకు చెబుదాం లో నమోదైన సమస్య స్థితిగతులను ప్రజల ఇంటి వద్దకే వెళ్లి వారికి వివరించి పరిష్కార మార్గం చూపుతున్నట్లు తెలిపారు అనంతరం ప్రజలకు వివిధ రకాల సర్టిఫికెట్లను అందించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఏ పీ డి విజయలక్ష్మి, మండల తహాశీల్దార్ జి అనిత కుమారి, మండల స్థాయి అధికారులు సచివాలయం సిబ్బంది, వాలంట్రీలు స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## వలవల బాబ్జి ఆధ్వర్యంలో యువగళం సంఘీభావ యాత్ర



తాడేపల్లిగూడెం,జూలై11,ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేరుతో చేపట్టిన పాదయాత్ర 2 వేలు కిలో మీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం తాడేపల్లిగూడెంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి వలవల మల్లిఖార్జునరావు (బాబ్జి) ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు సంఘీభావ యాత్ర చేసాయి. స్థానిక గొర్రెల సూరన్న కళ్యాణ మండపం నుంచి బయలుదేరిన యాత్ర మెయిన్ రోడ్, ఓవర్ బ్రిడ్జి మీదుగా తాలూకా ఆఫీస్ సెంటర్ వరకు సాగింది. ఈ సందర్భంగా వలవల బాబ్జి మాట్లాడుతూ లోకేష్ పాదయాత్ర ప్రారంభించినపుడు చాలామంది ఎంతవరకు సాగుతుందనుకున్నారు కాని నేడు రెండు వేల కిలో మీటర్లు దాటిందన్నారు. యువగళం పాదయాత్రకు రోజురోజుకు ప్రజాదరణ పెరుగుతుండడంతో అధికార వైకాపా కంగారుపడుతుందన్నారు. 2024 ఎన్నికల్లో తెలుగుదేశం అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గొర్రెల శ్రీధర్, పెదతాడేపల్లి సర్పంచ్ పోతుల అన్నవరం, తెలుగు యువత నాయకులు గంధం సతీష్, పట్టణ టిడిపి అధ్యక్షులు పట్నాల రాంపండు, రూరల్ మండలం టిడిపి అధ్యక్షులు పరిమి రవికుమార్, తెలుగు రైతు జిల్లా అధ్యక్షులు పాతూరి రామ్‌ప్రసాద్ చౌదరి, సబ్బినీసు కృష్ణమోహన్, పసుమర్తి రామ్, లక్ష్మణ్, పసల కొండ ఇంకా పలువురుపార్టీ, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన మద్ది దేవాలయం

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : మండలంలోని గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయ స్వామి వారి ఆలయం మంగళవారం భక్తులతో కిటకిటలాడింది. స్వామివారికి అత్యంత ప్రీతికరమైన రోజు కావడంతో తమలపాకు పూజ, గంగ సింధూర పూజలను ఆలయ అర్చకులు జరిపించారు. దేవస్థానానికి మధ్యాహ్నం 1 గంట వరకు ఒక లక్షా 32వేల 47 రూపాయలు ఆదాయం సమకూరింది. సుమారు 900మంది భక్తులకు నిత్యాన్నదాన సత్రంలో అన్నప్రసాద వినియోగం చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ధర్మకర్తలు మల్నీడి బాబి, చిలుకూరి సత్యనారాయణరెడ్డి, కర్పూరం రవి, పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, కురగంటి రంగారావు పర్యవేక్షణలో తగిన ఏర్పాట్లు చేశామని ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షురాలు కీసరి



సరిత విజయభాస్కర్‌రెడ్డి, కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు.

## లోకేష్‌కు శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి సుజాత

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాఉ యువగళం పాదయాత్ర రెండు వేల కిలో మీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం మాజీ మంత్రి పీతల సుజాత నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గంలో ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. త్వరలోనే మరో రెండు వేల కిలో మీటర్ల పాదయాత్ర చేసి, రాష్ట్ర చరిత్రలో సుస్థిరమైన స్థానాన్ని పొందుతారని సుజాత ఆకాంక్షించారు.



# విజయదుర్గమ్మ ఆలయానికి విరాళం

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం శ్రీవిజయదుర్గమ్మ వారి ఆలయానికి మంగళవారం కొండూరి కాశీ పళనికుమార్ రూ. 10,116లు విరాళంగా అందజేశారని ఆలయ కమిటి అధ్యక్షుడు మారిశెట్టి రాధాకృష్ణ తెలిపారు. అలాగే, రూ. 20,116లు విలువైన ఇన్వర్టర్‌ను ఆలయానికి బహూకరించారు. బచ్చు వెంకటేశ్వరరావు దంపతులు రూ. 15,116లు విలువైన వెండి గిన్నెను ఆలయ అర్చకులు సుదర్శనం వేణుగోపాలాచార్యులకు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో సహాయ కార్యదర్శి రామిశెట్టిశ్రీనివాసరావు, కమిటి సభ్యులు గుడిమెట్ల యుగంధర్, యర్రం ఉ



దయ్‌కుమార్, బిక్కిన మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మ దగ్ధం

ఉండి .జులై 11.ప్రభాతవార్త : వాలంటీర్లపై జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని ఉండి మండల వాలంటీర్లుడిమాండ్ చేశారు. అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ర్యాలీ నిర్వహించి ఉండి పెద్ద వంతెన సెంటర్లో మానవహారం నిర్వహించి పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మనుమంగళవారం దగ్ధం చేశారు . ఈ సందర్భంగా పలువురు వాలంటీర్లు మాట్లాడుతూ వాలంటీర్ల విధులు పట్ల చిన్నచూపు చూడడమే కాకుండా వాలంటీర్లు వల్ల ఏదో అపార్థాలు జరుగుతున్నట్లు మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. కరోనా కష్టకాలంలో కూడా వాలంటీర్లు మెరుగైన సేవలుప్రజలకు అందించారనవిషయం పవన్ కళ్యాణ్ గుర్తు పెట్టుకోవాలన్నారు . పవన్ కళ్యాణ్ నోటికి ఏది వస్తే అది మాట్లాడటం తగదని హితవు పలికారు. వాలంటీర్లు చేస్తున్న సేవలు గురించి పవన్ కళ్యాణ్ కి ఏం తెలుసు అని ప్రశ్నించారు . మాట్లాడే ముందు ఆచి తూచి మాట్లాడితే మంచిదని విజ్ఞప్తి చేశారు. ఎవరినైనా తక్కువ చేసి మాట్లాడటం మంచి పద్ధతి కాదని రాజకీయాలలో ఉండే వ్యక్తి అందర్నీ గౌరవించే విధంగా ఉండాలని తెలిపారు. . ఈ కార్యక్రమంలోమండల వాలంటీర్లంతా పాల్గొన్నారు.

# జలాశయంలో మట్టి తవ్వకం ఆపకపోతే జలసమాధే...!

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** మండలంలోని చక్రదేవరపల్లిలోని ఎర్ర కాలువ జలాశయం నుంచి మట్టి అక్రమ తవ్వకాలను ఆపకపోతే భవిష్యత్‌లో పెనుప్రమాదాలు జరిగే అవకాశం ఉందని చింతలపూడి మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీరామకృష్ణ తెలిపారు. జంగారెడ్డిగూడెంలో మంగళవారం ఆయన విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ అక్రమార్జనలో వైసీపీ ప్రభుత్వం దూసుకుపోతుందని, మట్టి దందాలో సైతం సీఎంకు వాటాలు వెళ్తున్నాయని ఆరోపించారు. కడప నుంచి సొంత నెట్‌వర్క్‌లో క్యూబిక్ మీటర్ల ప్రకారం వసూలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రతీన ఇత్యం రాత్రి, పగలు తేడా లేకుండా వందలాది లారీల్లో మట్టిని తరతలిస్తూ కోట్లకు పడగలెత్తుతున్నారని విమర్శించారు. ప్రాజెక్టు గర్భంలో 20 నుంచి 30 మీటర్లు లోతుగా యంత్రాలతో గోతులు పెట్టి మట్టిన తవ్వుతున్నారని ఆరోపించారు. ఈ గోతుల వల్ల పశువుల, మానవుల ప్రాణాలకు ప్రమాదాలు జరిగే అవకాశాలు అధికంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో జలాశయం నుంచి గేట్లు ఎత్తితే నీరు పారదని, మోటార్లు ద్వారా నీటిని రైతులు పొందవలసి ఉంటుందన్నారు. ఇటు రెవెన్యూ, ఇరిగేషన్, పోలీసు శాఖ పట్టించుకోవడం లేదని, ప్రజాప్రతినిధులు సైతం బాధ్యతారాహిత్యంగా ఉన్నారని తీవ్రంగా విమర్శించారు. ఇప్పటికైనా ఈ అక్రమ మట్టి రవాణా ఆపకపోతే తీవ్ర పరిణామాలు జరుగుతాయని హెచ్చరించారు.

## వ్యవసాయ మంత్రిని కలిసిన హార్టికల్చర్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్

తాడేపల్లిగూడెం,జూలై11,ప్రభాతవార్త : డాక్టర్ వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ టి.జానకిరామ్ మంగళవారం రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ని కలిసారు. వెలగపూడి రాష్ట్ర సచివాలయంలోని మంత్రి ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఉద్యాన విశ్వ విద్యాలయంలో జరుగుతున్న వివిధ కార్యక్రమాలను వ్యవసాయ మంత్రి కాకాని సమీక్షించారు. అనంతరం వైస్ ఛాన్సలర్ ఈ నెలలో కొవ్వూరు అరటి పరిశోధన స్థానంలో జరగబోయే ఇయర్ ఆఫ్ బనానా ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావాలని వ్యవసాయ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిని ఆహ్వానించారు.



ఈ పర్యటనలో వైస్ ఛాన్సలర్ వెంట యూనివర్శిటీ పిఆర్ఓ రత్నకిషోర్ ఉన్నారు.

## 47వ వారం కొనసాగిన టిడిపి అన్నదానం

తాడేపల్లిగూడెం,జూలై11,ప్రభాతవార్త : వైకాపా ప్రభుత్వం అన్న క్యాంటీన్లను మూసివేయడంతో తాడేపల్లిగూడెం నియోజకర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి వలవల బాబ్జి ఆధ్వర్యంలో స్థానిక తాలూకా ఆఫీస్ సెంటర్ లోని అన్న క్యాంటీన్ వద్ద ప్రతీ మంగళవారం నిర్వహిస్తున్న అన్నదానం 47వ వారం కూడా కొనసాగింది. అత్తంటి ఆదిసత్యనారాయణ మనవడు ఎన్ఆర్ఐ నిడదవోలు రవికుమార్,నిడదవోలురాని కుమార్తె నిడదవోలు రామిత్య పుట్టిన రోజు సందర్భంగా వారి సహకారంతో ఈ మంగళవారం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి వలవల బాబ్జి, పెదతాడేపల్లి సర్పంచ్ పోతుల అన్నవరం, తెలుగు యువత నాయకులు గంధం సతీష్, మండల పార్టీ



అధ్యక్షుడు పరిమి రవికుమార్, పట్టణ పార్టీ అధ్యక్షుడు పట్నాల రాంపండు, వాడపల్లి సుబ్బరాజు, శనగన రాంబాబు తదితరులు పాల్గన్నారు.

# తాడేపల్లిగూడెం చేరుకున్న జనసేనాని - నేడు బహిరంగ సభ

తాడేపల్లిగూడెం,జూలై11,ప్రభాతవార్త : రెండో విడత వారాహి విజయ యాత్ర లో భాగంగా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మంగళవారం రాత్రి పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం చేరుకున్నారు. ఏలూరు నుంచి రోడ్డు మార్గాన 16వ నంబరు జాతీయ రహదారి మీదుగా అలంపురం జయ గార్డెన్స్‌కు చేరుకున్నారు. అక్కడ బస చేసి ఈ నెల 12వ తేదీ వివిధ వర్గాలతో సమావేశమవుతారు. సాయంత్రం 5 గంటలకు స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీ ఎస్.వి.ఆర్. సర్కిల్‌లో బహిరంగ సభలో వారాహి వాహనం పై నుంచి పవన్ కళ్యాణ్ ప్రసంగిస్తారు. 13వ తేదీ గురువారం పార్టీ నాయకులు,వీర మహిళలతో సమావేశమవుతారు. సాయంత్రం తణుకు బయలుదేరి వెళతారు. జనసేన పార్టీ తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇన్‌ఛార్జి బలిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. పవన్‌కళ్యాణ్ కు బలిశెట్టి ఘన స్వాగతం పలికారు. వారాహి విజయ యాత్ర సందర్భంగా పట్టణమంతా జనసేన నాయకులు పవన్ కళ్యాణ్ ఫ్లెక్సీలతో నింపేసారు.



## రాబోయే రోజుల్లో యువజనులు, విద్యార్థి లోకం ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి




పెనుమంట్ర, జులై-11, ప్రభాతవార్త: విద్యార్థుల సంక్షేమాన్ని గాలికి వదిలేస్తోన్న రాష్ట్ర ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో విద్యార్థిలోకం, యువజనులు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉండాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు యస్.వి.యన్ శర్మ పిలుపునిచ్చారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరుగుతోన్న విద్యార్థి సంగ్రామ సైకిల్ యాత్ర మంగళవారం 02వ మంగళవారం మార్టేరు సెంటర్ కు చేరుకుంది. అనంతరం మార్టేరు జంక్షన్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి విద్యార్థి - యువజన సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన బహిరంగ సభకు యస్వీయన్ శర్మ అధ్యక్షత వహించారు. సభలో ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి పెద్దిరాజు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థుల సమస్యలు కుప్పలు తెప్పలుగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రయివేటు కళాశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయకుండా రాష్ట్రప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో జూనియర్ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. హాస్టల్ విద్యార్థులకు మెస్ కాస్మొటిక్ ఛార్జీలు పెంచాలన్నారు, నాడు-నేడు అమలు చేసి స్వంతభవనాలు నిర్మించాలని అన్నారు. జీవో నెంబర్ 77 రద్దుచేసి పీజీ విద్యార్థులకు విద్యాదీవెన, వసతి దీవెన అమలుచెయ్యాలని అన్నారు. డిగ్రీ విద్యార్థులకు ఇంటర్న్ షిప్ ఎంచుకొనే స్వతంత్రత ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమాలకు విద్యార్థిలోకం సిద్ధంకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షులు వాసు, డి.వై.ఎఫ్.ఐ జిల్లా కమిటీ నాయకులు, చంటిబాబు, కేతా ప్రమోద్, కె.వి.పి.యస్ జిల్లా అధ్యక్షులు బత్తుల విజయ్ కుమార్, దుర్గా ప్రసాద్, డి.వై.ఐ జిల్లా నాయకులు కుసుమే జయరాజు, కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు కూసంపూడి సుబ్బరాజు, వి.రాము, సైకిల్ యాత్ర బృందం నాయకులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షను వినియోగించుకోవాలి



నిడమర్రు, జులై 11, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలని జెడ్పీటీసీ కోడె కాశి అన్నారు. మంగళవారం నిడమర్రు వెలుగు కార్యాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు మండల ప్రత్యేకాధికారి రామకృష్ణ అధ్యక్షత వహించారు. జెడ్పీటీసీ కాశి మాట్లాడుతూ అర్హత ఉండి ప్రభుత్వ పథకాలు అందని వారికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గుర్తించిన ప్రజల అవసరాలను క్యాంపుల్లో పరిష్కరించడం జరుగుతుందన్నారు. అనంతరం వెలుగు కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్పీటీసీ డి.సత్యనారాయణ, తహసీల్దార్ బి.సాయిరాజ్, ఎంపీడీవో విజయకుమారి, గ్రామ కార్యదర్శి నరసింహస్వామి, ఆర్డబ్ల్యుఎస్ అధికారి సుబ్రహ్మణ్యం, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఆశా వర్కర్‌కు సన్మానం



నిడమర్రు, జులై 11, ప్రభాతవార్త : నిడమర్రులో 19 ప్రసవాలు చేయించిన ఆశా వర్కర్ దుర్గాదేవి సేవలను గుర్తించి పెదనింద్రకొలను పీహెచ్‌సీ వైద్యాధికారిణి భాగ్యశ్రీ ఉన్నతాధికారులకు రిఫర్ చేశారు. ఈ సందర్భంగా ఆమెను ఉన్నతాధికారులు ఉత్తమ ఆశా వర్కర్‌గా ప్రకటించారు. మంగళవారం ఏలూరులో ఆమెకు రూ.2500లు నగదు ప్రోత్సాహకం, ప్రశంసా పత్రాన్ని అందజేసి, సన్మానించారు. పెదనింద్రకొలను పీహెచ్‌సీ మరో వైద్యాధికారి తేజశ్రీ, నోడల్ ఆఫీసర్ మరియమ్మ, ఎంఎల్‌హెచ్‌వో చిన్నమ్మ, నిడమర్రు ఏఎన్ఎం సుశీల, ఆశా వర్కర్లు కంచం సుబ్బలక్ష్మి, తీర్థాల కుమారి, శ్రీలక్ష్మి తదితరులు ఆమెను అభినందించారు.

## కాళీపట్నం జమీందారు భూములు త్వరలో పరిష్కారం జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి



మొగల్తూరు జూలై 11 ప్రభాతవార్త : కాళీపట్నం జమీందారు భూములు త్వరలో పరిష్కారం ఉంటుందని రైతులు ప్రజలు మనోభావాలకు అనుగుణంగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మంగళవారం మొగల్తూరు మండలం తహశీల్దార్ కార్యాలయంలో కాళీపట్నం జమీందారు భూములపై అధికారులు కాళీపట్నం రైతులతో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ రామ్ సుందర్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు జమీందారు భూముల మొత్తం ఎన్ని ఎకరాలు రైతులు స్వాధీనం లో వున్నవి ఎన్ని ఎకరాలు తదితర వివరాల దస్త్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ కాళీపట్నం జమీందారు భూముల సమస్యను రైతులు మనోభావాలకు అనుగుణంగా శాంతియుత వాతావరణంలో పరిష్కరించుటకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. హాజరు అయిన ప్రతి రైతు అభిప్రాయాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ యం. సూర్య తేజ, మండల ప్రత్యేక అధికారి, ఏపిడి విజయలక్ష్మి, తహశీల్దార్ శ్రీమతి జి.అనిత కుమారి, సంబంధిత అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ విద్యార్థులకు అసౌకర్యం లేకుండా తరగతులు నిర్వహించండి : కలెక్టర్ వెంకటేష్ వెల్లడి



ప్రభాతవార్త-ఏలూరు : ఏలూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు అసౌకర్యం లేకుండా తరగతులు నిర్వహించడానికి జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుందని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు. ఏలూరులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల 2008న ఏర్పాటు చేయడం జరిగింది. అప్పటి నుండి డిగ్రీ కళాశాల తరగతులు స్థానిక కోటదిబ్బలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనంలోని గదులలో నిర్వహించబడుతున్నాయి. 2020 ఆర్థిక సంవత్సరంలో 1.50 కోట్ల రూపాయలు డిగ్రీ కళాశాల భవనాల నిర్మాణానికి బడ్జెట్ ను ప్రభుత్వం కేటాయించింది. ఆ ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి అనువైన స్థలం లభించని కారణంగా నిధులు వినియోగించలేదు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనం నిర్మాణానికి స్థలాన్ని 2021 అక్టోబర్ లో జిల్లా కలెక్టర్ కేటాయించారు. డిగ్రీ కళాశాల విద్యార్థులు తరగతి గదుల విషయమై కలెక్టర్ కు స్పందన కార్యక్రమంలో అర్జీ సమర్పించారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందించి జూన్, 2వ తేదీ కోటదిబ్బలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహిస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల తరగతులను స్వయంగా సందర్శించి విద్యార్థులకు అసౌకర్యం లేకుండా ఒకే భవనంలో తరగతి గదులను కేటాయించాలని కళాశాల ప్రిన్సిపల్ ను ఆదేశించడం జరిగింది. జిల్లా కలెక్టర్ వారి ఆదేశాలను అనుసరించి ఒకే భవనంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు గదులు కేటాయించడం వలన విద్యార్థులకు జూన్ 7వ తేదీ నుండి ఇబ్బంది లేకుండా తరగతులు నిర్వహించబడుతున్నాయని ప్రస్తుతం విద్యార్థులకు ఆరుబయట తరగతులు నిర్వహించడం లేదని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి సవరించిన ప్రతిపాదనలు పరిపాలన ఆమోదమునకు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని కళాశాల ప్రిన్సిపల్ డా. జి.గిరిబాబు తెలియజేసారు.

## సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత సిఎం జగన్ కే దక్కుతుంది



పెనుమంట్ర, జులై-11, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు రెడ్డి కళ్యాణ మండపంలో మంగళవారం ఉదయం స్థానిక పంచాయతీ సర్పంచ్, మట్టా కుమారి ఆధ్వర్యంలో మార్టేరు-01, మార్టేరు-02 పంచాయతీల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, ఆచంట నియోజకవర్గ శాసనసభ్యులు, వైఎస్ ఆర్ సీపీ జిల్లా అధ్యక్షులు చెరుకువాడ శ్రీ రంగనాథరాజు, రుడా చైర్మన్, నియోజకవర్గ పరిశీలకులు మెడపాటి షర్మిల రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా చెరుకువాడ శ్రీ రంగనాథరాజు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నడూ లేనంతగా ప్రభుత్వ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి దక్కుతుందని అన్నారు.రానున్న ఎలక్షన్లో సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని స్థానిక శాసనసభ్యులను ను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఉచితంగా ఆయా సర్టిఫికెట్స్, ఆధార్ కార్డులో ఫోన్ నెంబర్ మార్చుకొనటం, కేవలం మార్పులు చేర్పులు, 11 రకాల సేవలు వియోగించుకోవచ్చని ఆయన అన్నారు. రూడా చైర్మన్ మెడపాటి షర్మిల రెడ్డి మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో స్థిర స్థాయిగా గుర్తుండిపోయే వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే మన జగనన్నే అని, ఆయన పెట్టిన పథకాలే భారీ మెజార్టీతో అధికారంలోకి తీసుకు వస్తాయని ఆమె అన్నారు. మనం చేసిన అభివృద్దే వాలంటరీ తో ప్రతి కుటుంబంలో ఎంతెంత లబ్ది పొందారో వివరించి చెప్పాలని, మరలా మన జగనన్న భారీ మెజార్టీతో గెలుపొందుతారని అన్నారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్ని విమర్శలు చేసిన మన ప్రవేశపెట్టిన పథకాల వల్ల లబ్ధి పొందిన ప్రజలే మనల్ని గెలిపిస్తారని ఆమె అన్నారు. ఈ అభివృద్ధి ముందు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు ఏమి పని చేయవని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కరి గౌరి సుభాషినీ, ఎంపీపీ కర్రీ వాసు రెడ్డి ,ఉప సర్పంచ్ కర్రి వేణు బాబు, పెనుగొండ ఏఎంసి చైర్మన్ వెలగల వెంకటరమణ, కొవ్వూరి వేణుమాధవ్ రెడ్డి, అల్లం భాస్కర్ రెడ్డి, మట్ట రాము, ఎంపీటీసీ-01 కర్రి అనురాధ, ఎంపిటిసి-02 గుడిమెట్ల లక్ష్మణ్ రెడ్డి, కర్రి జోగిరెడ్డి, వైఎస్ఆర్సిపి గ్రామ అధ్యక్షుడు చిర్ల సత్యనారాయణ రెడ్డి, అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## అధిక జనాభా వల్ల అనర్ధాలు ప్రజలకు అవగాహన కల్పించాలి పీహెచ్సీ డాక్టర్ ఆర్ కృష్ణ కిషోర్ పేర్కొన్నారు

లింగపాలెం ప్రభాత వార్త జులై 11 : అధిక జనాభా వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు తెలియజెప్పాలని గోకవరం పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ ఆర్.కృష్ణ కిషోర్ పేర్కొన్నారు మంగళవారం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా పిహెచ్సి వద్ద అవగాహన ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో అందుబాటులో ఉన్న తాత్కాలిక శాస్త్ర కుటుంబనేంద్రనా పద్ధతుల గురించి వివరించాలని అధిక జనాభా వల్ల తలెత్తే ఆహార వనరుల కొరత నిరుద్యోగ సమస్య వంటి పరిస్థితులపై ప్రజల అవగాహన పెంపొందించాలన్నారు లింగపరమైన సమానత్వ శక్తిని చాటడం ప్రపంచంలో అందుబాటులో ఉన్న వనరులు మహిళలు అందిపుచ్చుకునేలా చూడడం అవసరమన్నారు కార్యక్రమంలో వైద్యాధికారిని డాక్టర్ ఆబిదా హెల్త్ సూపర్వైజర్లు సిబ్బంది పాల్గొన్నారు

## తణుకు లో నారా లోకేష్ యువగళం పాదయాత్ర వేడుకలు

తణుకు, అత్తిలి -ప్రభాత వార్త: యువనాయకులు నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 2000 వేల కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా యువగళం పాదయాత్రకు సంఘీభావంగా తణుకు నియోజకవర్గంలోని మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ నాయకత్వంలో వెంకటేశ్వర సెంటర్ వద్ద గల నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు . తణుకు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ తణుకు నియోజకవర్గ అబ్జర్వర్ డా దాసరి శ్యామ్ చంద్రశేషు మాట్లాడుతూ యువనాయకులు నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర నేటికి 2000 వేల కిలోమీటర్లు పూర్తయిందని అన్నారు. 153 రోజుల క్రితం కుప్పంలో మొదలైన పాదయాత్ర 2000 వేల కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నియోజకవర్గంలో సంఘీభావ పాదయాత్ర చేస్తున్నామని అన్నారు. పాదయాత్రను అడ్డుకోవడానికి మొదటి రోజు నుంచి ప్రభుత్వం ఎన్నో దుర్మార్గపు చర్యలు చేస్తుందని అన్నారు. వైసీపీ ప్రభుత్వం వైసీపీ నాయకులు ఎన్ని విధాలుగా పాదయాత్రను అడ్డుకోవాలని చూసినా పాదయాత్ర సంపూర్ణం చేసి తీరుతారని అన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ డాక్టర్ దొమ్మేటి వెంకట సుధాకర్, తణుకు పట్టణ పార్టీ అధ్యక్షులు కలగర వెంకటకృష్ణ, తణుకు మండల పార్టీ అధ్యక్షులు పితాని మోహన్, ఇరగవరం మండల పార్టీ అధ్యక్షులు గోపిశెట్టి రామకృష్ణ, అత్తిలి మండల పార్టీ అధ్యక్షులు అనాల ఆదినారాయణ, తణుకు పట్టణ ప్రధాన కార్యదర్శి ఓమ్మి రాంబాబు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ సురాసాహెబ్, నియోజకవర్గంతెలుగు రైతు అధ్యక్షులు నల్ల భాస్కరరావు, తణుకు మండల తెలుగు యూవత అధ్యక్షులు దేవుళ్ళ మోహన్, ఇరగవరం మండల తెలుగు యువత అధ్యక్షులు గుడూరి నాగరాజు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి తామరపు రమణమ్మ, చదలవాడ నాని,నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు గుబ్బల శ్రీనివాస్, నియోజవర్గ %ంష% అధ్యక్షులు కొండేటి శివ, మట్టా వెంకట్, కుప్పాల ఇందిరా దేవి, తేతల సాయి, ఆళ్తి సత్యనారాయణ యువకులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షతో పడిగాపులకు స్వస్తి ఎమ్మెల్యే



పోడూరు, జూలై 11, ప్రభాత వార్త : జగనన్న సురక్ష కార్యక్రమంతో ధ్రువపత్రాల కోసం ప్రభుత్వ కార్యాలయాల వద్ద పడిగాపులకు స్వస్తి పలినట్టేనని ఎమ్మెల్యే వెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. జగన్నాథపురంలో మంగళవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన హాజరై మాట్లాడారు. దైనందిక జీవితంలో సంక్షేమ పథకాలకు ధ్రువపత్రాలు అవసరమన్నారు. పత్రాలను పొందాలంటే కార్యాలయాల చుట్టూ కాళ్లు అరిగేలా తిరగాల్సిన పనిలేకుండా కాలయాపన సమస్య ఎదురవకుండా ప్రభుత్వం సేవల్లో సౌలభ్యాన్ని కలిగించిందన్నారు. ప్రజల సమస్యలను ముందుగా గుర్తించి పరిష్కరించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. సంక్షేమ పాలన అందిస్తున్న ప్రభుత్వంపై పవన్ కళ్యాణ్ విమర్శించడమే పనిగా పెట్టుకున్నారన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు, సర్పంచి గుడాల శిరీషా చంటి, జడ్పీటీసి గుంటూరి పెద్దిరాజు, ఎంపీపీ ఎస్. సుమంగళి సాగర్, పోతుమూడి రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## తణుకు లో జగనన్న సురక్ష సర్వే

తణుకు , అత్తిలి - ప్రభాత వార్త:తణుకు మండలం లో జగనన్న సురక్ష సర్వే నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ శ్రీనివాసరావు తెలిపారు. వేల్పూరు-3 లో 1808 గృహములకు 1574 పూర్తయినట్లు 3172 టోకెన్లు ఇచ్చామనీ 2816 సర్వీసెస్ అప్లోడ్ చేశామని తెలిపారు. దువ్వ-2 లో 1585 గృహములకు 1372 పూర్తయినట్లు 1663 టోకెన్లు ఇచ్చామనీ 1550 సర్వీసెస్ అప్లోడ్ చేశామని తెలిపారు. వేల్పూరు-4 లో 1638 గృహములకు 1023 పూర్తయినట్లు 1625 టోకెన్లు ఇచ్చామనీ 1496 సర్వీసెస్ అప్లోడ్ చేశామని తెలిపారు. దువ్వ-3 లో 1627 గృహములకు 1147 పూర్తయినట్లు 2020 టోకెన్లు ఇచ్చామనీ 1654 సర్వీసెస్ అప్లోడ్ చేశామని తెలిపారు. మండపాక-1లో .1629 గృహములకు 956 పూర్తయినట్లు 587 టోకెన్లు ఇచ్చామనీ 533 సర్వీసెస్ అప్లోడ్ చేశామని తెలిపారు. తేతలి-1 లో.1397 గృహములకు 892 పూర్తయినట్లు 1204 టోకెన్లు ఇచ్చామనీ 1024 సర్వీసెస్ అప్లోడ్ చేశామని తెలిపారు.

## అన్న కాంటీన్ వద్ద పుట్టినరోజు వేడుకలు



అత్తిలి - ప్రభాత వార్త :తణుకు మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో నడుస్తున్న అన్న కాంటీన్ నందు 301 వ రోజు అత్తిలి బొంతువారిపాలెంకు చెందిన పెచ్చెట్టి కిషోర్ కుమార్తె జాహ్నవి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేయించిన అనంతరం పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అత్తిలి మండల టిడిపి అధ్యక్షుడు ఆనాల ఆదినారాయణ రావు,కార్యదర్శి ఆళ్తి సత్యనారాయణ, మాజీఎఎంసి చైర్మన్ పోలిశెట్టి చంటి,మాజీ ఎంపిపి కేతా సత్యనారాయణ ,పట్టణ పార్టీ అధ్యక్షుడు పూతినిడి శ్రీనివాసు,కొరిపల్లి హరి,వర్రీ శ్రీను,పూతినిడి శ్రీనివాస్,పోలిశెట్టి రంగారావు,కొరిపల్లి ప్రసాద్,బోడపాటి సూర్యచంద్రరావు,కౌరు ఉమాశంకర్, మన్యం దానయ్య,అప్పన్న,బోడపాటి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్ల ద్వారా కౌలురైతులను గుర్తించాలి





పెనుమంట్ర, జూలై-11, ప్రభాతవార్త: కౌలురైతుల చట్ట ప్రకారం వాలంటీర్లు, వీఆర్వో లు భూయజమానితో మాట్లాడి కౌలు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, భూయజమానులు ఒప్పుకోకపోతే ప్రభుత్వమే కౌలు రైతులను గుర్తించాలని రాష్ట్ర కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం హరిబాబు డిమాండ్ చేశారు. కౌలు రైతుల సంఘం జిల్లా విస్తృత సమావేశం మార్టేరు వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో మంగళవారం జిల్లా అధ్యక్షులు కె.సుబ్బరాజు అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా హరిబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కౌలు రై తుల చట్టానికి భూయజమాని సంతకంతో సంబంధం లేకుండా సవరణ చేయాలని డిమాండ్ చేశారు. ఎలాంటి షరతులు లేకుండా కౌలు రైతుల పేరునే పంట నమోదు చేసి రైతుభరోసా, పంట రుణాలు, పంట నష్టం, పంటల భీమా కౌలు రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తక్షణం సాగునీరు పూర్తి స్థాయిలో విడుదలచేయాలని డిమాండ్ చేశారు. కాలువలను ఆదునీకరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి ఎం.రామాంజనేయులు, నాయకులు కె గోపాలన్, పి.నరసింహమూర్తి , కె.శ్రీనివాస్, బి.శ్రీనివాసరావు, కె.పూర్ణారావు, ఎ.సన్యాసిరావు, కె సత్యనారాయణ, కె.జగన్నాథం, ఫిలీఫ్, ఎ గంగాచలం తదితరులు పాల్గొన్నారు.

## శ్యామలాంబపురంలో మెడికేర్ హాస్పిటల్ ఉచిత మెగా వైద్య శిబిరం




కైకలూరు జులై 11 (ప్రభాతవార్త) గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు వైద్యం అందించేందుకు కైకలూరు పట్టణంలోని మెడికేర్ హాస్పిటల్ మండలంలోని శ్యామలాంబపురం గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో మెడికేర్ వైద్య బృందం ఎండి జనరల్ మెడిసిన్ డాక్టర్ హరీష్ కుమార్ రెడ్డి, షుగర్ బిపి థైరాయిడ్,ఎముకలు మరియు నరాల వైద్య నిపుణులు హేమంత్ కుమార్ లు 100 మంది పేషెంట్లకు ఉచిత వైద్యపరీక్షలు చేసి ఈ సి జి ,బిపి పరీక్షలు, షుగరు పరీక్షలు చేసి ఉచితముగా మందులు పంపిణీ చేసారు. ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసిన మెడికేర్ హాస్పటల్ అధినేత బండారు నాగరాజుని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, గ్రామా సర్పంచ్ , తదితరులు పాల్గొన్నారు.

## జనాభా నియంత్రణలో వైద్యులు విశేష కృషి చేయాలి : కలెక్టర్ వెంకటేష్ వెల్లడి



ప్రభాతవార్త-ఏలూరు : సమానత్వం, ప్రాథమిక హక్కులు, పేదరికం, పర్యావరణం, జనాభా సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ చెప్పారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఉత్తమ పనితీరును కనపరచిన డాక్టర్లకు, ఎఎన్ఎం, ఆశా వర్కర్లకు, లక్కీడిప్ ద్వారా కుటుంబ నియంత్రణ పాటించిన వారికి జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ప్రశంసా పత్రాలు, చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూలై 11న ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని జనాభా పెరుగుదలను అరికట్టడంలో ప్రతిఒక్కరూ తమ వంతు బాధ్యతను సక్రమంగా నిర్వహించాలని, మరి ముఖ్యంగా వైద్యులు శాశ్వత, తాత్కాలిక పద్ధతులు (కుటుంబ నియంత్రణ) ప్రజలు అవలంబించేలా ప్రోత్సహించాలని ఇందుకు ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు తమ వంతు కృషి చేయాలని కలెక్టర్ హితువు పలికారు.

## పార్టీయే నా ప్రాణం - నూజివీడు టిడిపి నాయకులు



నూజివీడు జులై 11 ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ తనకు ప్రాణం అని నూజివీడు ఏఎంసీ మాజీ చైర్మన్ కాపా శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ తమకు ఓటు హక్కు వచ్చినప్పటినుంచి టిడిపికి తప్ప మరి ఏ పార్టీకి ఓటు వేయలేదు అన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పరిశీలకులు బొడ్డు వేణుగోపాలరావు వాట్సాప్ గ్రూపులో సోషల్ మీడియాలో నియోజకవర్గ ఇన్చార్జితో తప్ప ఎవరితోనైనా ర్యాలీలో గాని పాదయాత్రలో గాని పాల్గొంటే చర్యలు తప్పవని హెచ్చరించిన నేపథ్యంలో తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు మాజీ మార్కెట్ చైర్మన్ కాపా శ్రీనివాసరావు. దశాబ్ద కాలంగా పదవుల కోసం ఆశపడకుండా పార్టీ అభ్యున్నతి కోసం పనిచేస్తున్న తమపై ఏవిధంగా చర్యలు తీసుకుంటారని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు ,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రావిచర్ల గ్రామ సర్పంచ్ కాపా. శ్రీనివాసరావు ప్రశ్నించారు.పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర రెండు వేల కిలోమీటర్లు చేరుకున్న సందర్భంగా దానికి మద్దతుగా నియోజకవర్గ ఇన్చార్జ్ లేకుండా విడిగా కార్యక్రమాలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామంటూ నియోజకవర్గ పరిశీలకుడు బొడ్డు.వేణుగోపాలరావు పేరుతో పార్టీ సోషల్ మీడియాలో ఓ వార్త రావడం వాట్సాప్ ద్వారా పదిమందికి పంపడంపై కాపా మండిపడ్డారు.దీని పై విలేకరుల సమావేశం నిర్వహించిన కాపా మాట్లాడుతూ 1982 పార్టీ పెట్టిన దగ్గర నుండి పార్టీ కోసం పనిచేశానని పార్టీ అధికారంలో లేని కాలంలో సైతం పార్టీ విజయాలలో కీలకపాత్ర పోషించానని అన్నారు.నూజివీడు మండల పరిషత్ పీఠాన్ని,రెండుసార్లు జడ్పిటిసిలను కైవసం చేసుకున్న చరిత్ర తనకు ఉందన్నారు. మాజీ ఎమ్మెల్యేలు కోటగిరి. హనుమంతరావు,చిన్నం.

## మధ్యాహ్న భోజన పథకం మెనూను ప్రతిరోజు పాఠశాల హెచ్ఎంలు పరిశీలించాలి -జగనన్న సురక్ష కార్యక్రమ నిర్వహణను పరిశీలించిన కలెక్టర్ వెంకటేష్

ప్రభాతవార్త-ఏలూరు : మధ్యాహ్నం భోజన పథకం మెనూను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతిరోజు పరిశీలించాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఆదేశించారు. మంగళవారం స్థానిక 7వ డివిజన్ తూర్పు నగరపాలక హిందూ బాలిక ప్రాథమిక ఉన్నతపాఠశాలలో మధ్యాహ్నం భోజన పథకాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికతనిఖీ చేశారు. ఈ సందర్భంగా వండిన భోజన పదార్థాలను వాటి నాణ్యతను కలెక్టర్ స్వయంగా భుజించి పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న ఫిల్టర్ వాటర్ ను కలెక్టర్ త్రాగి సంతృప్తిని వెలబుచ్చారు. తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులకు అందిస్తున్న స్కూల్ బ్యాగ్స్ పంపిణీ గురించి ఉపాధ్యాయరాలును అడిగి తెలుసుకున్నారు. నాడు-నేడు పథకం ద్వారా నిర్మిస్తున్న నూతన తరగతి గదిని కలెక్టర్ పరిశీలించి త్వరితగతిన పనులను పూర్తిచేయాలని ప్రధానోపాధ్యాయుడును, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పాఠశాల ఆవరణ పచ్చని చెట్లతో ఆహ్లాదకరంగా ఉంచటానికి అవసరమైన మొక్కలను స్కూలు ఆవరణలో నాటాలని కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగా డివిజన్ కార్పోరేటర్ల సమక్షంలో పాఠశాలలో కలెక్టర్ మొక్కలను నాటారు. ఈ కార్యక్రమానికి ముందు స్థానిక 7వ డివిజన్ తూర్పు నగరపాలక హిందూ బాలిక ప్రాథమిక ఉన్నతపాఠశాల వద్ద 6,9,13 వార్డు సచివాలయాలకు సంబంధించిన జగనన్న సురక్ష నిర్వహణ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని, అర్జీల పరిశీలన కౌంటరు, ఆధార్ నమోదు కౌంటరు, సేవల అభ్యర్థన కౌంటరు, అర్జీల నమోదు కౌంటర్లను కలెక్టర్ పరిశీలించి అర్జీల నమోదు, ఆధార్ నమోదుకు సంబంధించిన వివరాలను, సాంకేతిక పరమైన సమస్యలను సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జగనన్న సురక్షతతో సులువుగా ధృవపత్రాలను పొందవచ్చని అర్హులందరూ ప్రభుత్వ పథకాలు పొందేందుకు అవసరమైన ధృవపత్రాలు అందించేందుకే రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నెలరోజులు పాటు నిర్వహిస్తుందని వార్డు ప్రజలందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు డ్రైనేజి సమస్య ను పరిష్కరించమని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా కలెక్టర్ డ్రైనేజి పూడిక పనులు చేపట్టడానికి చర్యలు తీసుకోమని ఏలూరు నగరపాలక కమీషనర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు నగరపాలక సంస్థ కమీషనరు ఎస్. వెంకటకృష్ణ, అధనపు కమీషనరు బాలరాజు, నగరపాలక సంస్థ శానిటేషన్ అధికారిణి మాలతీ, కార్పోరేటర్లు





శ్రీనివాస్, నరేంధ్ర, చంద్రశేఖర్, వివిధ శాఖల అధికారులు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫ్యామిలీ ప్లానింగ్ అవార్డు పొందిన దుర్గా మహేశ్వరరావు

తణుకు , అత్తిలి - ప్రభాత వార్త :ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా తణుకు పి.పి.యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి.దుర్గా మహేశ్వరరావు జిల్లా బెస్ట్ ఫ్యామిలీ ప్లానింగ్ సర్జన్ అవార్డ్ ను జిల్లా కలెక్టర్ వారి చేతులు మీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర పౌర సరఫరాలు వినియోగదారుల మంత్రి కారుమురి వెంకట నాగేశ్వరావు డాక్టర్ దుర్గామహేశ్వరరావు కి అభినందనలు తెలిపారు.నూతన పశ్చిమ గోదావరి జిల్లా ఏర్పాటైన తర్వాత డాక్టర్ దుర్గా మహేశ్వరరావు అవార్డ్ పొందడం ఇది రెండో సారి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.